రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. పాలకులు చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. అందుకే ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యా సాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలించి చట్టం చేయాలి. పొగా కు ఉత్పత్తులను నియంత్రించే దిశగా కేంద్రం చేపడుతున్న చర్యలు, చేస్తున్న చట్టాలు ఏమేరకు అమలవుతాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్యపానం, ధూమ పానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ యేడాది యేడాదికి పెంచుతూ ఆదాయ వనరుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొన్ని చర్యలు చేపట్టేందుకు నడుం కట్టడం ఆహ్వానించ దగ్గ పరిణామమే. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీలకు సంబంధించిన ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు నూట నలభైకోట్ల మంది ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైఐదు కోట్లకు పైగా రకరకాల పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై, ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఇందువల్ల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఈ పొగాకును పారద్రోలేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా కేంద్ర పెద్దలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులుజారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ నేటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మళ్లీ 2003లో ఒకసారి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టానికి రూపకల్పన చేశారు. హోటళ్లు, ఆఫీసులు, ఇంకా ఎన్నో ఈ బహిరంగ ప్రదేశాల్లో చేర్చారు కానీ రోడ్ల విషయం విస్మరించారు. అంతేకాదు ఈ చట్టాన్ని ఎవరు అమలు చేయాలో? తదితర అంశాలు స్పష్టత లేకపోవడంతో కాగితాల్లోకే పరిమితమైపోయింది. ఇక ఇటీవల కాలంలో వీటన్నింటి కంటే అత్యంత ప్రమాదకరమైన హుక్కా కేంద్రాలు పెరిగి పోతున్నాయి. పొగాకుతోపాటు వీటిలో మత్తు మందులు కూడా కలుపుతున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. సిగరెట్, బీడీ తది తర వినియోగంవల్ల ఎన్ని అనారోగ్య సమస్యలు వస్తాయో హుక్కాతో అంతకు మించిన భారీ నష్టం తప్పదని ప్రపంచ ఆరోగ్యసంస్థ పదేపదే హెచ్చరిస్తున్నది. నలభై ఐదు నిమిషాల పాటు హుక్కా పీలిస్తే వంద సిగరెట్లకు సమానమని అమెరికాకు చెందిన వ్యాధి నియంత్రణ కేంద్రం చేసిన పరిశోధనలో వెల్లడయింది. సిగరెట్ తాగిన వ్యక్తి కంటే హుక్కా పీల్చిన వ్యక్తి తొమ్మిది రెట్లు ఎక్కువగా కార్బన్ మోక్సైడ్ 1.7 రెట్లు నికోటిన్ ప్రభావానికి గురవుతున్నట్లు ఆ పరిశోధనల్లో బయటపడింది. హుక్కా పీల్చడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, మూత్రాశయ కేన్సర్లు, గుండెసంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. హుక్కా కేంద్రాలు ప్రస్తుతం నగరాలు, పట్టణాలను దాటి మండలాలను చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం. ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయి విద్యార్థులు కూడా ఈ హుక్కా కేంద్రాలకు ఆకర్షితులవుతున్నారు. భారత్‌లో హుక్కా వినియోగం గత పదేళ్లలో విపరీతంగా పెరిగినట్లు అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. హుక్కాపై నిషేధం ఉన్నా అమలు చేయడంలో త్రికరణ శుద్ధి లేకపోవడంతో విస్తరిస్తుంది. చివరకు కొంతమంది శుభకార్యాల్లో జరిపేవిందుల్లో కూడా హుక్కాను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేకానీ అమలు చేయలేని ఆచరణ సాధ్యంకాని చట్టాలుచేస్తే పెద్ద ప్రయోజనం ఉండదు. ధూమపానం విషయంలో కూడా అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్ళువర్

మీలో మార్పురావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.



జాకబ్ బ్రౌనీ

## ప్రజావాక్కు



### ఎస్జీటీ ఉపాధ్యాయులకు పరీక్ష విధులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలో అధిక భాగంస్కూళ్లలో ఒకరులేదా ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్‌నెలల్లో ఇంటర్మీడియేట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు,పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్,స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నది. ఇదిగమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్షల విధుల నుంచి ఉపాధ్యాయులను తొలగించి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకాలులేకుండా చేశారు. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అతని కంటే ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు.ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్‌పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజి అయిపోయారు. చిరంజీవి తమ్ముడు తాను పోటీచేసిన రెండు చోట్లా దారుణంగా ఓడిపోయారు.అయితే ఏంటి?2024 ఎన్నికలలో తన తఢాకా చూపిస్తానంటున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నాడు. జగన్‌మోహన్ రెడ్డిని ఓడించడం, జనసేనను గెలిపించటమే పవన్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకుసాగిపోతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జోలికి పోకూడదు

మత్తుపదార్థాలవాడకంతో మెదడునియంత్రణ కోల్పోతుంది. నేరాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకసారి వినియోగించినా ప్రమాదమే. దాన్నుంచి బయటపడటం ఎవరికి సాధ్యంకాదు. మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదు. బానిసలుగా మారితే జీవితాలే దుర్భరమవుతాయి. ఎవరూ వాటి జోలికి పోకూడదు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అధికార యావ

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంకోసం ఢిల్లీనుంచిబిజెపి అగ్రనేతలు,ఆ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రానికి క్యూకట్టారు.తమ పార్టీని గెలిపించుకోవటం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. టక్కుటమార గజకర్ణ,గోకర్ణ విద్యలెన్నిటినో ప్రదర్శించారు. అప్పటి బిఆర్ఎస్ సర్కార్‌ని తీవ్ర పదజాలంతో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తోందన్న ప్రసంగాలు చేశారు. అదంతా అయిపోయింది. ఇక ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలయింది. ఢిల్లీ నుంచి బిజెపి అగ్రనేతలు, ఆపార్టీ ముఖ్యమంత్రులు మరొకసారి రాష్ట్రానికి రావటానికి రెడీ అవుతున్నారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు చాలా రోజుల క్రితమే విజయం పేరుతో గ్రామాల్లో, నగరాల్లో పట్టణాల్లో తిరుగుతూ ప్రచారం చేసుకోవడం మొదలు పెట్టారు. ఇదే పాదయాత్రలు, బస్సుయాత్రలు, రథయాత్రలుచేస్తూ పార్టీగెలుపు కోసంతీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాలకు కావలసిన విద్యార్థులకు సంబంధించి తెలంగాణ విద్యాశాఖ జీవో ఎంఎస్‌ను విడుదల చేసింది. ఇందులో హిందీ ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యార్హతలలో హిందీకోర్సులను పేర్కొనకపోవడం వల్ల వేలాది హిందీ పండిత అభ్యర్థులు డిఎస్సీ రాయడానికి అవకాశం కోల్పోతున్నారు.వాస్తవానికి ప్రభుత్వమేహిందీ పండిత శిక్షణకు హిందీకోర్సులు అయినటువంటి విద్వాన్, ప్రవీణ,ఇతర కోర్సులను అర్హతగా పేర్కొని ఇప్పుడు వారిని అనర్హతగా పేర్కొనడం వల్ల వేలాది హిందీ అభ్యర్థులకు జీవో ఎంఎస్ శాపంగా మారింది.అందరిని డిఎస్సీ రాయడానికి అర్హులుగా పేర్కొని వారికి న్యాయం చేయాలి.

-జాకీర్ పాషా, మహబూబ్‌నగర్‌జిల్లా

### బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీబస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. ప్రయాణికులకు ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరుపక్కల ఉన్నప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తేచేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమే కాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-దండంరాజు రాంచందర్ రావు, పాతబోయినపల్లి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పౌర సమాజమే భ్రూణహత్యలపై పోరాడాలి!

**ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుసనేమిరా జరగకుండా అవస రమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమ వుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరు తున్న అమానవీయ హింస, లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**



డాక్టర్ నీలం సంపత్

స్త్రీ లేని మానవ జాతి జననమే లేదు. స్త్రీ లేకుండా ఈ జగానికి గమనమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టికి జీవమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టే లేదు. ప్రపంచంలో మానవ జాతి సృష్టికి మూలంగా భావించే స్త్రీ పురుషుల్లో ఒకరైన స్త్రీ సృష్టి కార్యంలో సగభాగం కాదు అంతకన్నా ఎక్కువగా మారి నవమాసాలు మోసి నూతన ప్రపంచ సృష్టిలో ప్రధాన భూమికను పోషిస్తున్న వైనం లోకవిదితమే. ఇటీవలే ప్రచురితమైన యూనిసెఫ్ నివేదిక ప్రకారం దేశంలో రోజుకు రెండువేలకుపైగా ఇల్లీగల్‌గా జరుగుతున్న గర్భస్థశిశు లింగనిర్ధారణ పరీక్షల ఫలితంగా కొనసాగుతున్న భ్రూణహత్యల నేపథ్యంలో 50 మిలియన్ల బాలికలు పిండస్థ దశలోనే ప్రాణాలు కోల్పోయి దేశ జనాభాలో చేరలేకపోతున్నారు. ఫలితంగా దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది స్త్రీలతో, స్త్రీ,పురుషుల నిష్పత్తిలో పెరుగుతున్న అంతర్యం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. అదే మిగతా ప్రపంచ దేశాలలో వెయ్యి మంది పురుషులకు 1050మంది స్త్రీలతో అభిలషణీయమైన స్త్రీ పురుష నిష్పత్తి కొనసాగుతుండడం గమనార్హం. దీనికి కారణం పురుషాధిక్య పునాదులపై నిర్మించబడ్డ భారతీయ సమాజమే.ఆ ఆధిపత్య భావజాలమే ప్రధాన అవరోధంగా మారి బాలికల జననాన్ని అడ్డుకుంటుందనేది నిర్వివాదాంశమే. మనుధర్మస్మృతి ఆలంబనగా పుత్రులే వంశోద్ధారకులంటూ,మరణానంతరం వారు చితికి నిప్పంటిస్తేనే పుణ్యలోకాలు లభిస్తాయనీ లేనిపక్షంలో పున్నామ నరకం తప్పదనే భావజాలమొకవైపు, పెరిగి పెద్దదైంతర్వాత పరాయి ఇంటికి వెళ్లి అక్కడే జీవితాంతం గడుపుతూ అత్తారింటి సేవకే అంకితమయ్యే స్త్రీలు, పుట్టింటికి వరకట్నం రూపంలో అప్పులకు కారణమవుతారే తప్ప కుటుంబ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడరనీ, ఫలితంగా వారు కుటుంబానికి ఆస్తిగా ఏనాడూ మారరనే భావన మరోవైపు, కుటుంబాలలో బాలికల పుట్టుకతోపాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషణకు అడ్డొస్తున్నాయి.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానం పిండస్థ దశలోనే గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం చేసే స్కానింగ్ పరీక్ష అయిన ప్రి కన్సీవ్ అండ్ ప్రి నాటల్ డయాగ్నోసిస్ టెస్ట్ గర్భస్థ శిశువులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే అపూర్వమైన వరంగా భావించక తప్పదు. కాని ఆచరణలో వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తూ వైద్య రంగంలో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం దొడ్డిదారిన గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్న నేపథ్యంలో పరీక్షలో పిండంగా ఉన్నది బాలికేనని నిర్ధారించిన మరుక్షణమే గర్భస్రావంతో అత్యంత కిరాతకంగా భ్రూణహత్యకు గురవుతూ బాలికలపట్ల శాపంగా మారుతుందని చెప్పక తప్పదు.ఈ అత్యంత హేయమైన హత్య నిస్సహాయురాలైన స్త్రీ గర్భంలోనే జరుగుతోంది. దానికి అత్తరూపంలో ఉన్న మరో స్త్రీ ఒత్తిడే ప్రధాన కారణంగా మారుతోంది. సదరు అమానవీయ చర్యపై కనీసం ఫిర్యాదు కూడా చేసే సాహసం చేయడానికి భయపడే మరో స్త్రీ అసహాయత కూడా దీనికి తోడవుతున్న నేపథ్యంలో ముగ్గురు స్త్రీలపై ఒత్తిడితో తల్లిగర్భంలోనే గర్భస్థ శిశువులపై పురుష ప్రపంచం కొనసాగిస్తున్న పాశవికహత్యాకాండ మానవతా వాదుల గుండెల్ని చిదిమేస్తోంది.నిజానికి గర్భస్థశిశువు ఏదైనా రోగంబారినపడి దాని ఎదుగుదల ఆగినప్పుడుసదరు రుగ్మతను శోధించడం కోసం మాత్రమే స్కానింగ్ చేయాల్సి ఉంటుందని వైద్యశాస్త్ర విలువలు తెలియచేస్తున్నాయి. ఈ క్రమంలో సదరు స్కానింగ్‌లో గర్భస్థశిశు లింగనిర్ధారణచేయడానికి ససేమిరా వీల్లేదు. మెడికల్ ఎథిక్స్ ప్రకారం కూడా ఏ గైనకాలజిస్ట్‌గాని, రేడియాలజిస్ట్ కానీ స్కానింగ్ సెంటర్



గాని గర్భస్థ శిశులింగ నిర్ధారణ చేసి బాలికో లేదా బాలుడోనని తల్లిదండ్రులకు చెప్పడానికి వీల్లేదు.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానంలో భాగంగా గర్భస్థశిశు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం మానవ మేధస్సు కనుగొన్న వైద్యపరికరాలలో ఓ వినూత్న పరికరమే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్.తల్లిగర్భంలో పిండంగా ఉన్న గర్భస్థ శిశువులు మానవ శరీర నిర్మాణ శాస్త్రంప్రకారం ఎదుగుతున్నాయో లేదో తెలుసుకోవడంకోసం స్కానింగ్ తప్పని సరైనప్పుడు స్త్రీ వైద్యనిపుణుల రిఫరెన్స్ ప్రకారమే స్కానింగ్ సెంటర్లలో గర్భిణీస్త్రీలకు స్కానింగ్ చేయడం పరిపాటి.రోగాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కనుక్కోవడంద్వారా సదరు రోగంపై మెరుగైన చికిత్సతతో పోరాడే అద్భుతమైన అవకాశాన్నిస్తున్న ఈ స్కానింగ్ మిషన్లను ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు అనివార్యంగా తమ స్కానింగ్ సెంటర్లలో నెలకొల్పక తప్పడం లేదు. కాని ఆచరణలో మాత్రం మెజారిటీ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశువు ఆరోగ్య స్థితిని తెలుసుకోవడం కోసంకాకుండా తమ డబ్బుల సంపాదన కోసమే గర్భస్థ శిశువుల లింగనిర్ధారణ చేసి తల్లిదండ్రులకు తెలియచేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని చోట్ల గర్భస్థ శిశులింగనిర్ధారణ కోసం తల్లిదండ్రులు హాస్పిటల్స్‌పై స్కానింగ్ సెంటర్లపై భౌతిక దాడులకు పాల్పడుతుండడం బాధాకరం. ఫలితంగా గర్భస్థ శిశువులు బాలికలేనని నిర్ధారణ జరిగినతక్షణమే అబార్షన్ల రూపంలో భ్రూణహత్యలకు పూనుకుంటున్నారు. మానవజాతి మనుగడ పట్ల మహోపద్రవంగా మారిన ఈ గర్భస్థ శిశు హత్యాకాండను ఆపాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం 1994లోనే ఓ సమగ్ర చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్నిఉటంకిస్తూ అన్ని హాస్పిటల్స్, స్కానింగ్ కేంద్రాల్లో ఈ చట్ట ఉల్లంఘనపై పెద్దమొత్తంలో విధించబోయే జరిమానాలు, కఠిన శిక్షలు తెలియచేస్తూ హెచ్చరికల బోర్డులు పెట్టాలని ఆదేశాల నివ్వడం గమనార్హం. కానీ స్కానింగ్‌సెంటర్ల యజమానులు చట్టాన్నియధేచ్ఛగా ఉల్లంఘించడంతోపాటు మెడికల్ ఎథిక్స్‌ను తుంగలో తొక్కుతున్నారు.గర్భస్థ శిశుదశ నుండే జెండర్ వివక్షతో పోరాడుతున్న మహిళలు తమ పెంపకంలోనూ, పోషణలోనూ కుటుంబంలో అత్యంత దురదృష్టకరమైన వివక్షకు గురైనా తిరుగులేని పోరాటపటిమతో వాటన్నింటిని తోసిరాజంటూ ఓవైపు తల్లిగా,అత్తగా కూతురుగా, కోడలుగా కుటుంబపరమైన తమ సామాజిక బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూనే మరోవైపు అత్యున్నత విద్యను ఆర్జిస్తూ బ్యాంకింగ్, బీమా లాంటి సేవా రంగాలతోపాటు కార్పొరేట్ రంగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో, రోదసీలో, క్రీడల్లో, రాజకీయ రంగంలో, పాలనా రంగంలో చివరకు సైన్యంలో సైతం అత్యున్నతస్థాయి ఉద్యోగాలు చేస్తూ పురుషులకు తామేమాత్రం తీసిపోమనే సత్యాన్ని రుజువు చేసుకుంటూ విజేతలుగా తమను తాము ఆవిష్కరించుకోవడం అభినందనీయమే. ఓవైపు సాంప్రదాయ ఉక్కు కౌగిలిలో చిక్కి విలవిల్లాడుతూ, మరోవైపు మనీఆకర్షణతో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ఈ భ్రూణహత్యల తంతు ఆధునిక సమాజంలో పెట్రేగిపోవడానికి ప్రధానమైన కారణం నేటికీ మహిళలు అత్యంత హేయమైన జెండర్ వివక్షతో ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగుతుండడమేనని చెప్పక తప్పదు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్తున్న మహిళలను గౌరవిస్తూ స్త్రీ పురుషుల నిష్పత్తిని అభిలషణీయమైన స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో మహిళల కొరతతో ఒక స్త్రీతో ఒకరికంటే ఎక్కువ మంది పురుషులు వైవాహిక బంధాన్ని పంచుకునే విపత్కర పరిస్థితులు సృష్టించబడి, సంఘజీవనం విధ్వంసానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. భ్రూణహత్యలను నిరోధించే బాధ్యత ప్రభుత్వానిదేనని భావించకుండా కుటుంబమేకేంద్ర బిందువుగా పౌర సమాజం కూడా ఈ సామాజిక రుగ్మతపై ఓ నిర్మాణాత్మకమైన పోరాటానికి పూనుకోవాల్సిందే. ఇది జరిగినప్పుడే స్త్రీపురుషుల సమానవత్వంతో ఓఆదర్శ సమాజ నిర్మాణం జరుగుతుందని ప్రజలూ,ప్రజాస్వామికవాదులూ కలగంటున్నారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుససేమిరా జరగకుండా అవసరమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమవుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస,లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ●

# ఉద్యోగుల భద్రత యజమానుల బాధ్యత

డి.జె.మోహన్‌రావు

మన దేశంలో ప్రతి సంవత్సరం మార్చి నాలుగు నుండి పది వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ యన్.యస్.సి) ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. కార్యాలయ భద్రత, మానవ ఆరోగ్య భద్రత, పర్యావరణ భద్రతతో సహా అన్ని రంగాల్లో భద్రతా ప్రమాణాలు గురించి అవగాహన కల్పిస్తారు. సామాజిక, పాలన ఎక్సలెన్స్‌కోసం సేఫ్టీ లీడర్‌షిప్‌పై దృష్టి పెట్టండి అనే థీమ్ ఈ సంవత్సరం తీసుకోబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానుల సంస్థలు, కార్మిక సంఘాలు, సంబంధిత సంస్థల సహకారంతో భారత ప్రభుత్వ కార్మిక,ఉపాధిమంత్రిత్వ శాఖ 1965 డిసెంబరు 11 నుండి 13 వరకు ఢిల్లీలో నిర్వహించిన పారిశ్రామిక భద్రతపై మొదటి సదస్సు ధృవీకరించింది. జాతీయ రాష్ట్ర భద్రతా మండలి ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయిలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై స్వచ్ఛంద ఉద్యమాన్ని రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, కొనసాగించడానికి 1966 మార్చి 4న భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ జాతీయభద్రతా మండలిని ఏర్పాటు చేసింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన పరిశ్రమ,ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు అనే లక్ష్యాన్ని సాధించడానికి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రాణ నష్టం, మానవ బాధలను నివారించడానికి, తగ్గించడానికి ఇది ప్రధానంగా అగ్నిభద్రత, విద్యుత్ భద్రత, నిర్మాణ భద్రతతో సహా భద్రతా ఆడిట్, ప్రమాద అంచనా డిజైన్, ఇంజినీరింగ్ సమస్యల అధ్యయనం అత్యవసర నిర్వహణ ప్రణాళిక, సేఫ్టీ రేటింగ్ సిస్టమ్ రంగాలలో కన్సల్టెన్సీ సేవలను అందిస్తుంది. ఒకదేశం ఆర్థికాభివృద్ధికి అక్కడ పరిశ్రమలు ఊతం ఇస్తాయి. ఒక పరిశ్రమల లేదా సంస్థలో పనిచేస్తున్న కార్మికులు లేదా ఉద్యోగులు అన్నివిధాలుగా భద్రంగా ఉంటే నాణ్యమైన ఉత్పత్తి లేదా సేవలు అందుబాటులోకి వస్తాయి.గాయాలు, ప్రమాదాలు లేని పనివాతావరణం ఉద్యోగులను ఆకర్షిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరచడానికి సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం యాజమాన్యాలబాధ్యత.ఎక్కడైనా భద్రత,ముందు జాగ్రత్త చర్యలు అత్యంత ప్రాధాన్యతనిస్తాయి.ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రతముఖ్యం.ఇది కంపెనీ వృద్ధికి, లాభదాయకతకు దోహదంచేస్తుంది. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు,కంపెనీ వృద్ధిలో బూస్ట్‌ను చూస్తాం.ఉద్యోగుల భద్రత అనేది కార్మికుల భద్రతను నిర్ధారించడానికి కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం ద్వారా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది.ఉద్యోగులకు భద్రతా విధానాలులేకపోవడం చట్టపరమైన,ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ సురక్షితమైన పని వాతావరణం అవసరం. కార్యాలయాల్లో భద్రతను కలిగి ఉండటం ఉద్యోగులందరి హక్కు. ●

# శాస్త్ర జ్ఞానాభివృద్ధే దేశానికి ఊపిరి



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో శాస్త్రజ్ఞాన ఉద్యమం ఊపందుకుంది. దానికి కారణం దేశంలో పెరుగుతున్న విద్యాస్ఫూర్తి. శాస్త్రజ్ఞానాభివృద్ధి మనదేశఆర్థిక సంపదకు జీవనాడి అవుతుంది.నేడువిద్యార్థులలో శాస్త్రజ్ఞానం పట్ల ఎంతోఆసక్తి పెరుగుతుంది. భారతదేశంలో అనాధిగా భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అభివృద్ధి చెందుతున్నాయి. భారత దేశంలో జ్ఞానం అంటే ఆధ్యాత్మికం అనుకుంటున్నారు.అది సరైన ఆలోచనకాదు. మనంమనల్ని సరిగా నిర్మించుకోవాలంటే భౌతికవాద అవగాహనే ముఖ్యమైంది. జ్ఞానేంద్రియాలకు పదును పెట్టడం అంటే మనలో ఉన్న ఒక జిజ్ఞాసను మేల్కొల్పవలసి ఉంది. ప్రతి మనిషిలో ఒక వివేచనాపరుడు ఉంటాడు.ఒక జిజ్ఞాసువు, ఒక తాత్వికుడు ఉంటాడు. ఓ కళాకారుడు, ఓ కవి, ఓ విధ్వాంసుడు ఉంటారు. వాళ్లను నిద్రలేపాలి. వారికి కావాల్సిన ఉపపత్తులు ఇవ్వగలగాల్సి ఉంది. ప్రతి తల్లితండ్రి నా కొడుకు గొప్ప ఇంజినీర్, డాక్టర్, ఐఎఎస్, ఐపిఎస్ కావాలి అనుకోవడం సహజ విషయమైతే ప్రతి మనిషిలోనూ ఉండే సహజ గుణాల గురించిఅవగాహన కలగాలంటే భారతీయ తత్వశాస్త్రంలోని చార్వాక, సాంఖ్య, జైన, బౌద్ధదర్శనాలు చదవ వలసి ఉంది.మనిషిలో ఎక్కువప్రతిభలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని బయటకు తీయకుండా క్రోధము,మాత్సర్యం, బీభత్సం, ద్విగుణాలను ఉద్దీపన చేయడంవలన వారు నేరస్తులవుతున్నారు. మరొక మనిషిని పీడించే గుణాలు వస్తున్నాయి. భారతదేశంలో శాస్త్రజ్ఞానాభివృద్ధికి విద్యార్థుల్లో ఉన్న ఆసక్తికి తగిన నిధులు కేటాయించడంలేదు. ఈ నిధులు కేటాయించడమే కాక అన్ని జిల్లా,మండల, గ్రామ,కేంద్రాలలో విజ్ఞాన మందిరాలు నిర్మించవలసిన అవసరం ఉంది. మరోపక్క కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానానికి భిన్నంగా పాఠ్యాంశాలలో డార్విన్, పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయంగా శాస్త్రజ్ఞానాన్ని బోధించే ఉపాధ్యాయులు,అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఈ లక్ష్యంతోనే జాతీయ విద్యావిధానం 2020 సైతం పాఠశాల విద్యలోపాఠ్యాంశాల సవరణలు చేయవచ్చునని సూచించింది.పాఠశాల విద్యను నవీకరించడానికి జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తుంది. కొవిడ్ అనంతరం విద్యార్థులపై భారాన్ని తగ్గించడానికి పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ కసరత్తు జరిగింది. ఈక్రమంలో పదోతరగతి విజ్ఞానశాస్త్ర పాఠ్య పుస్తకం నుంచి చార్లెస్, డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని ఎన్‌సిఇఆర్‌టి తొలగించింది. దేశవ్యాప్తంగా ప్రముఖ వైజ్ఞానిక సంస్థలు,ఆచార్యులు,శాస్త్రవేత్తలు, అధ్యాపకులు దానిపై తమ నిరసన తెలిపారు.ఏ దేశంలో అయితే లైబ్రరీలు పరి



శోధనా కేంద్రాలు, సైన్స్‌ల్యాబ్‌లు విజ్ఞానమందిరాలు ఉంటాయో ఆ దేశంలో ఎక్కువ మంది శాస్త్రవేత్తలు తత్వవేత్తలు పరిశోధకులు ఆవిర్భవిస్తారు. ప్రపంచాన్ని మార్చే శాస్త్ర జ్ఞానాన్ని అందిస్తారు.అందుకే లండన్ మ్యూజియమ్ లైబ్రరీలోనే మార్క్స్ ప్రపంచాన్ని మార్చే సూత్రాలు అందించారు. ఇకపోతే భౌతికవాద, పరిణామవాద సిద్ధాంతాల వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది. ఒక్క సౌరఇంధన శాఖలోనే ఎంతో అభివృద్ధి మనకు కనిపిస్తుంది. ఈ విషయాన్ని శాస్త్ర జ్ఞాన విశ్లేషకులు ఇలా వివరించారు.2010 జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ 'సోలార్ మిషన్' ఆ తరువాత 'సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్'ను స్థాపించింది. ఫలితంగా ప్రస్తుతం 61.97 వేల మెగావాట్ల సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. ఆ రంగంలోనే భారత్‌ప్రపంచంలోనే 4వ స్థానాన్ని ఆక్రమించింది. 2030నాటికి ఈ సామర్థ్యాన్ని 2.8లక్షల మెగావాట్లకు పెంచుకోవాలని సంకల్పించింది. సూర్యకాంతిని పగటిపూట ఒడిసిపట్టి, నిల్వ చేసుకొని రాత్రివేళ్లలో వాడుకోవాలి. సౌర విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వచేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉన్నా అందుకు భారీగా ఖర్చవుతోంది.ఈ సమస్యకు ప్రధాని మోడీ 2018 లో అంతర్జాతీయ సౌర కూటమి సమావేశ సందర్భంగా మేలిమి పురస్కారం సూచించారు. 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్' భావనతో దేశాలన్నీ ముందడుగు వేయాలని ఆయన ఉద్బోధించారు. ప్రపంచ దేశాలు ఎప్పుడైనా ఎక్కడైనా వాడుకునే విధంగా సౌర విద్యుత్ కేంద్రాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ విద్యుత్‌సరఫరా లైన్‌ను నిర్మించాలని ప్రధాని సూచించారు. ఇప్పటికీ ఈ విధానాన్ని 37 దేశాలు అనుసరిస్తున్నాయి. భారత్‌కు, నేపాల్, శ్రీలంక, భూటాన్,బంగ్లాదేశ్, మయన్మార్లతో కూడిన విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2019లో ఏర్పాటైన ప్రత్యేక కమిటీ నివేదికను అనుసరించి 140దేశాల మధ్య సౌర విద్యుత్ పరస్పర సరఫరానిమిత్తం అంతర్జాతీయ లైన్ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.2021 గ్లాస్కోలో జరిగిన కాప్ 26 వాతావరణ సదస్సు సందర్భంగా ఐరోపా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, అమెరికాలతో కలిసి అంతర్జాతీయ సౌర కూటమిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రపంచ బ్యాంక్ సహకారంతో 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్'కోసం కార్యాచరణప్రణాళికలను ప్రకటించింది. ఆ మేరకు 2022లో జరిగిన ప్రపంచ సౌర సాంకేతిక సమ్మేళనంలో భారత్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సైన్స్ మరొక పక్క అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భారత దేశంలో పర్యావరణ విప్లవానికి కూడా ఈ శాస్త్రీయ అభివృద్ధి దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 2017–22 మధ్య సగటు అంతర్జాతీయ పరిశోధనాభివృద్ధి 22 శాతం నుంచి అది 54 శాతం భారత్‌లో చేరింది. అల్పర్ డాడ్జర్ శాస్త్రీయ సూచీ 2023లో అగ్రశ్రేణిలో ఉన్న రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో అమెరికన్లు 4,935 మంది 2023 భారత్‌లో ప్రతి లక్షజనాభాకు 255మంది శాస్త్ర పరిశోధకులున్నారు. అమెరికాలో ఈ సంఖ్య 4,300. భారత్‌లో పరిశోధనా పత్రాల ప్రచురణ సంఖ్యపెరుగుతున్నా వాటిలో నాణ్యత మరెంతో మెరుగుపడాల్సి ఉంది. ●

6-3pg7exHMNWJQE.qxd:6-3pg7exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



# పార్టీలో కార్యకర్తల పాత్ర ఎనలేనిది

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



ప్రజాపోరు బహిరంగ సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త :** బిజేపి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జ్ ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ "మకుటం శివ" అధ్యక్షతన "ప్రజాపోరు"బహిరంగ సభ మంగళవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలోని బళ్ళారి రాఘవ ఓపెన్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యఅతిధులుగా బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ విచే ్చశారు.ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ ్వరీ మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదన్నారు.కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో ప్రారంభమైన బిజేపి ప్రసా ్థనం ప్రస్తుతం 303కుచేరిందని,రానున్న ఎన్నికల్లో 350కి చేరటం ఖాయమన్నారు.ధృఢమైన నాయకత్వ ంలేని సమయంలో 2014లో ప్రజలు మార్పును కోరుకొని 282మంది ఎంపీలతో బిజేపి కి అధికారం అందించారని అప్పటినుండి కూడా సబ్‌కేసాథ్ సబ్‌కా వికాస్ నినాధంతో బిజేపి ముందుకు వెళు ్తందని వెల్లడించారు.ఐదేళ్ళ అవినీతి రహిత పాలననుచూసి 2019లో 303 పార్లమెంట్ స్థానాల్లో ప్రజలు బిజేపిని గెలిపించారని,ఈ పదేళ్ళలో బిజేపి తన మూల సిద్దాంతం అంత్యోదయను పాటిస్తూ ముందుకు వెళ్తోందని తెలిపారు.ఉగ్రవాదులు మనదేశం వైపు చూడటానికి కూడా భయపడటానికి సర్జికల్ స్ట్రైక్ కారణం,ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు,రెండు జాతీయ చిహ్నాలు,రెండు రాజ్యాంగాలు ఉండడానికి వీల్లేదని 370 అధికరణను బిజేపి ధైర్యంగా తొలగించిందని, త్రిపుల్ తలాక్ కేవలం మహిళల జీవితాలకు ముడిపడిన అంశం కాదని,తల్లిదండ్రుల కడుపు కోతకు, కుటుంబాల సంక్షేమాలకు సంబంధించిన విషయమనే ఆలోచనతో మోదీ దాన్ని ధైర ్యంగా రూపుమాపారని పేర్కొన్నారు.జగన్మోహనరెడ్డి భస్మాసురుడి లాగా రూ.12లక్షల కోట్ల అప్పుతో ప్రజలను భస్మం చేశాడని ఆరోపించారు.సేవకి బిజేపి సిద్ధం...అభివృద్ధికే బిజేపి అంకిత...ఇదే మా నినాదం అని పురంధేశ్వరీ పేర్కొన్నారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 175అసెంబ్లీ, 25పార్లమెంట్ సీట్లు గెలుస్తామని జగన్ చెబుతున్నారని అవి అన్నీ ఒట్టి మాటలని కొట్టిపారేశారు.రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ మరలా ప్రమాణస్వీకారం చేస్తారని స్పష్టంచేశారు.ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ మకుటం శివ మాట్లాడుతూ ప్రజల్లోకి కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజాపోరు... తీసుకెళ్ళింది అన్నారు.రాష్ట్రంలో భవన నిర్మాణ కారి ్మకుల పొట్ట కొట్టి ఇసుక మాఫియాతో కోట్లు దోచుకున్నారని గోరు ముద్దలో గోరా మాత్రమే జగన్ ది,ముద్ద కేంద్రానిదని వెల్లడించారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్,బిజేపి రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జ్ మకుటం శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర,రామకృష్ణారెడ్డి,చందు సాంబ శివరావు, జూపూడి రంగరాజు,యడ్లపాటి రఘు నాధ బాబు, వల్లూరు జయప్రకాష్ నారాయణ, శనక్కాయల ఉమాశంకర్,పాతూరి నాగభూషణం, తులసీ రామచంద్రప్రభు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో 'సిద్ధం' సభ విజయవంతం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో నిర్వహించిన సిద్ధం సభకు విశేషమైన జన స్పందన వచ్చింది. నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న వైకాపా అభిమానులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. చలమలశెట్టి సునీల్, అనంతబాబు, వరుపుల సుబ్బారావు ప్రసంగిస్తూ ఐదేళ్ల జగనన్న పరిపాలనలో సంక్షేమాన్ని చూసి మీరు ఓటు వేయండి అని అభ్యర్థించారు. మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి చేస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ, ప్రతీ ఇంటికి అందుతాయన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పొరుగు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో అధికారంలోకి వస్తే వారి నెరవేర్చుబోయే హామీలను, విధి విధానాలను గూరి ్చ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్త ంగా నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 20 వేలమందితో సభ ఏర్పాటు చేసి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా చంద్రబాబూ!

### - సీట్లు కేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన టిడిపి అధినేత - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో** పెనుకొండలో రా కదలిరా పేరుతో 20వేల మందితో సభను నిర్వహించి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా అవుతుంది. ఎన్నికల్లో టిడిపి టికెట్లను ఇవ్వడంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఓపెన్ యాక్షన్ పెట్టాడని వైసీపీ నేత, రాప్తాడు శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేలపై అవాస్తవాలతో పదేపదే ఆరోపణలు చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోను ఏ మేరకు అమలు చేశారో ప్రజలకు వివరించి ఓ ట్లు అడగాలని ఆయన టిడిపి అధినేతను డిమాండ్ చేశారు. స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాఆరు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల నుంచి బుధవారం తాను ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఎనిమిదవ తేదిన రాష్ట్ర మ ంత్రులు రోజా, ఉషాశ్రీ చరణ్‌లు హాజరవుతారన్నారు. తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ఫెడరేషన్‌కు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన డెయిరికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లను మహిళా పాడి రైతులకు అందజేస్తామని, డెయిరీ నిర్వహణ బాధ్యతలుకూడా పాడి రైతులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. తెలుగుదేశం ప్రకటించిన అభ్యర్థులకు పార్టీ శ్రేణులు సహకరించడం లేదు. పెనుకొండలో నిర్వహించిన రా కదలిరా సభకు వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలను చూసి అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేలను తిట్టేందుకే చంద్రబాబు వచ్చినట్లు అర్థమైంది. చంద్రబాబుకు వయసు పెరిగింది కానీ బుద్ది పెరగలేదనేది ఆయన మాటలను చూస్తే అర్థమవుతోందన్నారు. పార్టీ అధినేత వస్తుంటే కార్యకర్తలను తీసుకొద్దామనే ఆలోచనలు కూడా వారి అభ్యర్థులు చేయలేని గందరగోళంలో ఉన్నారని వెల్లడించారు. రాప్తాడులో సిద్ధం సభకు ధీటుగా సభ పెడతామని చెప్పి సాధ్యం కాదని భావించి పెనుకొండకు మార్చుకున్నారన్నారు. 20వేల మందితో సభ ఏర్పాటుచేసి సిద్ధం సభకు పోటీ అనుకుంటే పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంటుందన్నారు. సభలకు మీకు జనం లేరు. పార్టీ బలమూ లేదు. మరి ఏ మొహం పెట్టుకని మాట్లాడుతున్నావు చంద్రబాబు సీట్లుకేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన చంద్రబాబు, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సర్చ్ కమిటీని పెట్టుకున్నారన్నారు. జాకీ సంస్థ పారిపోయిందంటూ 2018లోనే ఒక దినపత్రికలో కథనం రాసింది. అప్పుడు మీరెందుకు ఖండించలేదు అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అధికారంలోకి రాగానే అమలు చేయకుండా తుంగలో తొక్కినందుకు ముందుగా నువ్వు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆ తర్వాతే ఓట్లు అడగాలి.

అపద్దాలన్నీ నువ్వు మరిచిపోయినట్లే ప్రజలు కదా మరిచిపోయి ఉంటారని అనుకుంటున్నావు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మీరేంచేశారో. మళ్లీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పి ఓట్లు అడగండన్నారు.

## టిడిపి కార్యాలయంముందు తెలుగు తమ్ముళ్ల నిరసన



**గుంతకల్లు, మార్చి 5 ప్రభాతవార్త** పట్టణంలోని టిడిపి కార్యాలయం ముందు తెలుగుతమ్ముళ్ల మంగళవారం ఆందోళన చేపట్టారు. వైసిపి కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో అధినాయకత్వం గుంతకల్లు టికెట్‌ను ఆయనకు కేటాయిస్తు ్నారన్న ప్రచారం ఊపందుకోవడంతో టిడిపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు మారి డబ్బు బలంతో గెలుస్తాననుకోవడం మూర్ఖత్వమన్నారు. పార్టీ కార్యక్రమాలను ఇక్కడ ఇన్‌చార్జ్‌గా వున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ విజయవంతం చేస్తూ రాష్ట్రంలోనే గుంతకల్లును 20వ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. అయితే ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించాలని కోరారు. గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయిస్తే బిసి వాల్మీకులు సహకరించబోమన్నారు. పక్క జిల్లా పేకాట మంత్రిగా పేరొందిన గుమ్మనూరు జయరాం తమకు ఏమాత్రం వద్దని అధీష్టానం జితేంద్రగౌడ్‌కే టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమ్లేట్ మస్తాన్, న్యాయవాది హేమాద్రి, కేశప్ప, హనుమంతు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత కట్టడం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని రెండు కాళ్లమండపం

**శ్రీకాళహస్తి, మార్చి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం కోశోపనిషత్తు మూలాధారంగా నిర్మించిందని పురాణాలు చెబుతున్నాయి. మానవుడు ఆచరించాల్సిన నాలుగుధర్మాలకు అనుగుణంగా నిర్మించిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపిన మోక్షం,ముక్తి వస్తుందని గ్రంధాలు చాటిచెబుతున్నాయి. నేడు మానవుడు బాధపడుతున్న సమస్యల్లో రాహుకేతు దోషం ఒకటి.దీని నివారణకు దక్షిణ కైలాసం దర్శనం ఒక్కటే మార్గమనేది ఎన్నో సందర్భాల్లో నిరూపితమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ఎవరి కాలంలో నిర్మితమైనదో స్పష్టంగా తెలియదు కాని ఈ ఆలయంలో ఒక్కొక్క విగ్రహం, ఆలయం ఒక్కొక్క విశేషాన్ని భావి తరాలకు సూచిస్తూ నిర్మించారు. చోళ,పల్లవ రాజుల కాలంలో నిర్మించినట్లు చెప్పబడుతున్న ఈ ఆలయంలో ఎప్పటికి చెరగని జ్ఞాపకం రెండు కాళ్ళమండపం.నేడు దక్షిణ మార్గం ప్రశస్తి పొందింది. కానీ సుమారు పదేళ్ళ క్రితం వరకు కూడా బిక్షాల గాలి గోపురం నుంచి భక్తులు ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి ప్రవేశిస్తారు. ఇక్కడ మొదట పాతాళ వినాయకుని ఆలయం ఉంటుంది. అక్కడ నుంచి కొద్దిగా ముందుకు వెళితే దక్షిణాన మలుపు తిరుగునపుడు ఎదురుగా రెండు కాళ్ళ మండపం కనబడుతుంది.ఈ ఆలయ నిర్మాణాన్ని నిశితంగా పరిశీలిస్తే సంఖ్యాశాస్త్రంలో ఉన్న ధార్మిక తత్వాన్ని కనబరుస్తున్నట్లు గోచరిస్తుంది.అందుకునిదర్శనమే రెండు సంఖ్యకు ఉన్న ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజెప్పేదే 'రెండు కాళ్ళమండపం'అని చెప్పవచ్చు.

**మరెక్కడా ఉండదీలాంటి రెండుకాళ్ళ మండపం:** దక్షిణ భారత దేశంలో మరెక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక్కొక్క కట్టడాన్ని చేపట్టారు.భారతదేశంలోనే ఓ ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన విదేశీయుల్ని కూడా ఇక్కడి పూజలకు ఆకర్షిస్తున్న తరుణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాశస్త్యం చోటు చేసుకుంది.ఎక్కడైనా నాలుగుకాళ్ళ మండపాలుంటాయి కాని శ్రీకాళహస్తీశ్వరాలయంలోని రెండు కాళ్ళమండపం ఆంతర్యం ఏమిటనే చర్చ వచ్చినపుడు ఒకటి జీవాత్మ రెండవది పరమాత్మకు ప్రతిరూపాలుగా చెబుతున్నారు.ఇదే విషయాన్ని పురాణాల్లో కూడా పేర్కొన్నట్లు చెబుతున్నారు.అత్యుత్తమమైన మానవజన్మ ప్రధాన్యతను గుర్తిస్తే జీవుడు తన ఆత్మను సనాతన ధర్మం వైపు నడిపించటం ద్వారా పరమాత్మను చేరుకోవచ్చుననేది ఈ రెండుకాళ్ళమండపంలోని అంతరార్థం అని చెబుతారు. తూర్పు అభిముఖంగా ఉన్న రెండు కాళ్ళమండపంలో వెలసిన వినాయకుడుఎంతో మహిమాన్వితుడని చెబుతారు. ఈ ఆలయాన్ని చెన్నై, కర్నాటకల నుంచి బస్సుల్లో వచ్చే భక్తులు దర్శించుకుంటారు కానీ వాహనాల్లో వచ్చే భక్తులకు ఈ అరుదైన ఆలయం దర్శన భాగ్యం కల్గటం లేదు. ఇలాంటి మహిమాన్విత ఆలయాల గురించి నిత్యం శివయ్యను నమ్ముకున్నామని ప్రకటించుకునే గైడ్లు ప్రచారం చేయాల్సి ఉంది. దీని గురించి గైడ్లకు తెలుసా లేదా? అన్నది మరో ప్రశ్న.ఇప్పటికైనా ఆలయ అధికారులు ఇలాంటి మహిమాన్విత ఆలయాల గురించి భక్తులకు తెలియజేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పెరుగుతున్న భక్తుల దృష్ట్యా ఎన్నో చారిత్రాత్మక,పురాణ ప్రసిద్ధి చెందిన అంశాల్ని భక్తులు తిలకించలేకపోతున్నారు.కనీసం ఆ కళాఖండాల ఎదురుగా ప్రాశస్త్యాన్ని పొందుపరిస్తే బాగుంటుంది.నేడు క్యూలైన్ల ఏర్పాటుతో పాతాళవినాయకుడు, రెండు కాళ్ళమండపాలు, నందులు మూసుకుపోయాయి.

## జగన్ ప్రభుత్వంలో బిసిలకు సింహభాగం

### - రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కేబినేట్ నుంచి స్థానిక సంస్థల వరకు బీసీలకే సింహభాగం పదవులు ఇచ్చారని, అలాగే బీసీ డిక్లరేషన్ కంటే మిన్నగా బీసీలకు మేలు చేస్తున్నట్టు రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో ఆయన పలు విషయాలను ప్రస్తావించారు.. వివిధ సంక్షేమ పథకాల కింద డిబిటి నాన్ డిబిటి ద్వారా రూ.1.73 లక్షల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించారని తెలిపారు.. సామాజిక న్యాయంతో పాటు చదువుల్లోనూ బీసీలకు విశేష ప్రోత్సాహం అందించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి..

## ముంబాయి హైకోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మావోయిస్టులతో సంబంధాలున్నాయని జైలు శిక్ష పడ్డ ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభిం చింది. ఈ మేరకు సాయిబాబాతో పాటు మరో ఐదుగురిపై పోలీసులు మోపిన అభియోగాలను కొట్టి వేయడంతో పాటు వారిని నిర్దోషులుగా పేర్కొంటూ బాం బే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. తమకు ఈ కేసులో జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలి సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సాయిబాబాతో పాటు మిగతా వాళ్లు హైకోర్టులో సవాల్ చేయగా ఈ కేసును వి చారించిన నాగ్‌పూర్ బెంచ్ ఈ మేరకు తీర్పు వెలువరించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై మహారాష్ట్ర పోలీసులు 2014లో సాయిబాబా ను అరెస్టు చేయడం తెలిసిందే. ఐపిసితో పాటు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన గడ్చిరోలి సెషన్స్ కోర్టు సాయిబాబా సహా ఇతరులకు జీవిత ఖైదు శిక్ష విధిం చింది. దీనిపై 2022లో బాంబే హైకోర్టు సాయిబాబాపై నమోదైన కేసును కొట్టివేయగా దీనిపై పోలీసులు అప్పీల్‌కు వెళ్లి స్టే తెచ్చారు. దీనిపై తిరిగి విచారించిన బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాతో పాటు మరో ఐదు గురిని నిర్దోషులుగా తీర్పునిచ్చింది.

# ఓడిన మంగళగిరిలోనే 53వేల మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇస్తా : నారా లోకేష్



**మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో 5వేల 3వందల తేడాతో ఓటమిపాలయ్యానని,ఓటిమ చెందిన మంగళగిరి నుండే 2024ఎన్నికల్లో 53వేల మెజార్టీతో గెలుపొంది అధినేత చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇస్తానని పేర్కొన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా జరిగిన జయహో బిసి సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ ప్రసంగించారు.వైసీపీ ప్రభుత్వం బహుశా బిసీలను బలహీనులుగా అనుకుంటుందేమో కానీ తెలుగుదేశం పార్టీ బిసీలను బలమైన వర్గంగా అభివృద్ధి చేసి మీ మెడలు వంచుతామన్నారు. రాబోయే రోజుల్లో యువనాయకత్వాన్ని ముందుకు తెస్తామని చెప్పారు.స్థానిక సంస్థల్లో బిసీలకు రాజ్యాధికారం,అలాగే బీసీలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత తెలుగుదేశ ంపార్టీ కి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు.56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వైసీపీ ప్రభుత్వం కనీసం ఆ చైర్మన్లు ఆఫీసులో కూర్చునేందుకు కర్చీలను కూడా ఇవ్వకుండా మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.వైసీపీ ప్రభుత్వం ఆపో ్జను నిర్వీర్యం చేసిందని రాష్ట్రంలో సుమారు 300మందికి పైగా బిసీలను హత్యలు చేయడం కేసులు మోపడం వంటి చర్యలతో దారుణంగా హింసించిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.పదవ తరగతి చదువుతున ్న అమర్‌నాథ్ పై వైసీపీ గుండాలు అత్యంత దారుణంగా గాయపరిచి కాల్చి చంపిన ఘటనపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అమర్‌నాథ్ సోదరి సంర క్షణ భాద్యతలను తన తల్లి భువనేశ్వరీ స్వీకరించిందని చెప్పారు.టిడిపి బీసీలను ప్రోత్సహించిందనటంలో సందేహం లేదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు కేంద్రమంత్రిగా ఎర్రంనాయుడు, అయ్యన ్నపాత్రుడు వంటి వారి తేదేపా రాజకీయంగా ఎంతగానో ప్రోత్సహించిన సంగతి గుర్తించాలన్నారు.మంగళగిరిలో కొండ పోరంబోకు దేవాదాయ భూములు ఇరిగేషన్ భూముల్లో చాలామంది నిరుపేదలు దశాబ్ధాలుగా నివాసం ఉంటున్నారని వారిని రెగ్యులరైజ్ చేసే బాధ్యత తాను తీసుకున్నానని ఇందుకు సహకరించాలని నారా చంద్రబాబును,

పవన్ కళ్యాణ్ లను కోరారు.మంగళగిరి 20వేలకు పైగా ఇల్లు నిర్మించాలని,చేనేతలకు స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే మంగళగిరిలో టాటా గ్రూప్‌తో ఒప్పందం చేసుకొని మగ్గం వర్కర్ల ఆదాయం పెంచుకునే దిశగా చర్యలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయడం జరుగుతుందని స్పష్టంచేశారు.మంగళగిరి ప్రజలను అణగదొక్కారని మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యే ఆళ్ళరామకృష్ణారెడ్డి అమలు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బిసిల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదు : సజ్జల




వడ్డెర ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ,ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ఒక మాఫియాను తయారు చేసుకుని బీసీ డిక్లరేషన్ అంటూ చంద్రబాబు మాట్లాడం చోద్యంగా ఉందన్నారు.తాడేపల్లిలోని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు చేయని వాడికి ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు.గుమ్మనూరి జయరాం అవినీతి పరుడని,అక్రమాలకు పాల్పడ్డాడని చంద్రబాబు అనేక విమర్శలు నిన్నటి దాకా చేసారన్నారు.ఇప్పుడు ఆయన తమ పార్టీకి రాజీనామా చేస్తే చంద్రబాబు ఎదురెగి స్వాగతం పలికి తెలుగుదేశం పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. ఇదెక్కడి చోద్యమని ప్రశ్నించారు. చంద్రబాబు బలం ఉంటే పొత్తులు ఎందుకు ?, వలంటీర్ల గురించి తాము గర్వంగా ఫీలవుతున్నామన్నారు.చంద్రబాబు తన జన్మ భూమి కమిటీలను మళ్ళీ తెస్తామని చెప్పగలరా ? అని ప్రశ్నించారు.జగన్‌పై రాజకీయ విమర్శలు చేయలేక గొడ్డలి పోటు అంటూ మాట్లాడు తున్నారు. పురందేశ్వరి,షర్మిల, సీపీఐ.సీపీఎం. దత్తపుత్రుడుతో సాటు ఇప్పుడు మేథావులు అంటూ మరి కొందరితో వరుసగా విమర్శలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన పార్టీ తరహాలో చంద్ర బాబు బీసీలపై హామీలను ఇస్తున్నారు.జగన్ చేసినవన్ని తానే చేసినట్లు ప్రచారం చేస్తున్నారు. బరి తెగించేలా చంద్రబాబు ప్రవర్తన ఉందన్నారు. ఎస్సీ.బీసీ డిక్లరేషన్ పేరుతో మాటలు చెబుతున్న చంద్రబాబు 2014-19 మధ్య చంద్రబాబు ఏమీ చేసారని ప్రశ్నించారు.జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా గ్యాంగ్‌ని చంద్రబాబు తయారు చేసారు.చివరికి మరుగుదొడ్ల విషయంలో కుడా అక్రమాలు చేసారు.రాజధాని పేరుతో అతి పెద్ద స్కామ్ చేసారన్నారు.ఇంక చాలు అంటూ ప్రజలు 2019లో చంద్రబాబుని సాగనంపారు.23 మంది ఎమ్మెల్యేలను లాక్కొని తొక్కాలని చూసినా జగన్ నిలబడ్డారు.సీఎం జగన్ వెనుకబడిన వర్గాలకు 70శాతం పదువు ఇచ్చారు.అన్ని వర్గాలలో ఉన్న మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.ఆయా వర్గాల్లో నాయకత్వ పటిష్టత కోసం జగన్ కష్టపడ్డారు.అలాంటి ప్రయత్నాలు ఎప్పుడూ జరగలేదన్నారు.చట్టం చేసి మరి జగన్ చర్యలు చేపట్టారు. జగన్‌కి ఉన్న నిబద్ధత మరోకరికి లేదన్నారు.జగన్ ఒక సంస్కర్తతగ ఆలోచనలు చేసారని సజ్జల పేర్కొన్నారు. బీసీల్లో వడ్డెరలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు చంద్రబాబుకు అనుకూల సర్వేలు లేవు, అయినప్పటికి అనుకూల రీతిలో ఉన్నట్లు తనకు సానుకూలరీతిలో వ్యవహరించే మీడియాతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి,మున్సిపల్ కార్పోరేషన్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్,తురకా కిశోర్, ఒర్సు లక్ష్మి,ఒంటిపులి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

# మీరే తప్పులు చేసి.. మీరే ధర్నా చేస్తారా?

## నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో కవిత: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మహిళలను,నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ తప్పులుచేసి మీరే ధర్నా చేస్తా అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జివో 3పై కవిత తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. కవిత లేవనెత్తిన అంశాలపై నేను చర్చకు సిద్దం ఆయన మీరు సిద్దమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌హాయంలో హైకోర్టు ఆదేశాలు ఫాలోకాలేదని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టంలేని మీరు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వెబ్ నోట్ మెమోలు విడుదల చేసి మోసం చేసింది మీరే అని ఆయన ఆపాదించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటమీద నిలబడింది మేము మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం ఇస్తే బిఆర్ఎస్ వాళ్ళు తటు ్టకోలేకపోతున్నారు అని ఆయన అన్నారు. ప్రభుత్వంపైకి ఆటోవాళ్ళను ఉసిగొలుపుతున్నారు ఇపునడు నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని తప్పులు చేసిందిమీరు రెచ్చగొట్టేది మీరా అని ఆయన ఆవేదన వ్యకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఉన్నవి ప్రతిదీ అమలు చేస్తున్నాం అనిగుర్తుచేశారు.గత ప్రభుత్వంనిరుద్యోగులకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని మాపై కుట్రపూరితమైన ఆరోపణలు అసత్య ప్రచారాలుబిఆర్ఎస్ చేస్తున్నది. తొమ్మిది సంవత్సరాలు మహిళలు ఇబ్బంది పడితే కవితమాట్లాడలేదని ఆయన ఆపాదించారు. లీగల్‌పాయింట్స్ అంటూ రోస్టర్ విధానంను తెరపైకి తీసుకొచ్చి నిరుద్యోగులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కాంగ్రెస్ జివో 3 వల్ల మహిళలకు ఏలాంటి నష్టం జరుగదని ఆయన అన్నారు.టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళనం చేశాం అని చెప్పారు. ధర్నా చౌక్ ఎత్తి వేసి ప్రభుత్వంను ప్రజా సమస్యలను తెలుసుకోనివ్వలేదు.బిఆర్ఎస్ మహిళ అంటే కవిత, మా పార్టీలో మహిళ అంటే సీతక్క, కొండసురేఖ, దీపాదాస్ మున్షీ వంటి అనేక మంది మహిళలకు రాజకీయ పాలన అవకాశాలుకల్పించబడ్డాయని ఆయన అన్నారు.

# పార్టీఫిరాయించిన ఎమ్మెల్సీలపై శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు తుది విచారణ



సి.రామచంద్రయ్య, వంశీకృష్ణ

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ఫిరాయించిన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌సీలకు శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు చివరి అవకాశం మంగళవారం విచారణ నిర్వహించారు.తాము రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరించలేదని,ఈ అంశంపై తమకు మరింత అవకాశం కావాలని శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజుకు .వైకాంగ్రెస్ ఎంఎల్‌సీలు సి.రామచంద్రయ్య, వంశీకృష్ణలు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం సి.రామచంద్రయ్య టీడీపీలోను, వంశీకృష్ణ జనసేనలోను కొద్దినెలల కితం అనుహ్య పరిణామాల్లో చేరారు.వారిపై వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సీలు అనర్హత చర్యలు తీసుకోవాలని మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.దానిపై వారికి చైర్మన్ పలు పర్యాయాలు నోటీసులు జారీ చేసారు.ఆఖరి అవకాశంగా మంగళవారం ఎంఎల్‌సీలు ఇద్దరు విచారణ హాజరుకు కావాలని ఆదేశించారు.వారు విచారణకు రాని పక్షంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు.తాము ఎంత మాత్రం రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరించలేదని,తాము ఈ అంశంపై గడువు కోరుతున్నట్లు మండలి చైర్మన్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

ఇప్పటికే శాసనసభలో నలుగురు వైకాంగ్రెస్, నలుగురు టీడీపీ ఎంఎల్ఏలపై స్పీకరు తమ్మినేని సీతారామ్ అనర్హత వేటు వేసారు.అయితే ఎంఎల్‌సీలు సీ,రామచంద్రయ్య,వంశీ కృష్ణలుశాసనమండలి చైర్మన్ అనర్హత పిటిషన్‌పై నోటీసులు ఇచ్చిన స్పందించలేదు.

6-3pg6exHMNWJQE.qxd:6-3pg6exHMNWJQE.qxd 1/1/02 5:56 AM Page 1



# ఆలయాలకు నూతనశోభ ముఖ్యమంత్రి చలవే

**- రూ.650 కోట్లతో నూతన ఆలయాలు, పునర్నిర్మాణం**

**- డిప్యూటి సిఎం కొట్టు సత్యనారాయణ**

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో రాష్ట్రంలోనిఆలయాలన్నిటికి నూతన శోభ వచ్చిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ, శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి సుమారు రూ.59 కోట్లుతోచేపట్టిన పలుఅభివృద్దిపనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో పూర్తిస్థాయిలో ప్రసాదం తయారీకిపోటు, భవిష్యత్తులో భక్తుల రద్దీని బట్టిక్యూకాంప్లెక్స్‌లు, అన్నదానం స్టాల్స్ వాహనపార్కింగ్‌సౌకర్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇందుకోసం ఆయా ఆలయాల్లో మాస్టర్‌ప్లాన్‌లను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో 152కోట్లు రూపాయలతో పలుఅభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలి పారు. ఇందులో రూ.23 కోట్లుతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తికాగా 18 కోట్లు రూపాయల పనులు పురోగతిలో వున్నాయన్నారు. అలాగే అలాగే 44 కోట్లు రూపాయల పనులు ప్రారంభించాల్సి వుందని మంత్రి తెలిపారు. అలాగే రాష్ట్రంలో ప్రముఖఆలయాలైన శ్రీకాళహస్తి దేవస్థానంలో రూ.80 కోట్లుతో, శ్రీశై లందేవస్థానంలో రూ.215కోట్లు,విజయవాడకనకదుర్గమ్మ దేవస్థానంలో రూ.225 కోట్లుతో, అన్నవరం దేవస్థానంలో రూ.70 కోట్లుతో, సింహాచలం దేవస్థానంలో రూ.50 కోట్లుతో, ద్వారకా తిరుమల దేవస్థానంలో రూ.70 కోట్లు రూపాయలతో భక్తులకు కావలసిన సౌకర్యాల కల్పనకు మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి అమలు చేశామన్నారు.



స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ

అదేవిధంగా రూ.650 కోట్లుకామన్‌గుడ్ ఫండ్ నిధులను శాస్త్రోక్తంగా రాష్ట్రంలోని పురాతనఆలయాల పునర్నిర్మాణం,నూతన ఆలయాల నిర్మాణం కోసం ఖర్చుచేస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. ముఖ్య మంత్రి సంకల్పంతో ప్రతిగ్రామంలో దేవాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా టీటీడీ వారి సౌజన్యంతో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 370 కోట్లుతో 3,750 దేవాలయాలను గ్రామాల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# మీ బిడ్డనంటున్నాడు.. ప్రజలారా జాగ్రత్త..

- జగన్ కంపెనీలు కళకళ.. రాష్ట్ర ఖజానా దివాలా
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** గత అయిదేళ్లుగా సిఎం జగన్‌రెడ్డి సొంతం కంపెలన్నీ వేల కోట్ల లాభాలతో కళకళలాడుతుంటే... అడ్డగోలు అప్పులతో రాష్ట్రఖజానాను మాత్రం దివాలా తీయించారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ దుయ్యబట్టారు.. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీని తెచ్చియువతకు ఉద్యోగాలివ్వటం చేతగాని సిఎం,.... అప్పులు తేవటంల మాత్రం పిహెచ్‌డి చేశారన్నారు.. రాష్ట్ర పరిపాలనా కేంద్ర సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్.. తాజాగా రాష్ట్రంలో ఖనిజ సంపదను తాకట్టు పెట్టి రూ.7వేల కోట్లు అప్పుతెచ్చారని విమర్శించారు.. ఇప్పటికే మందుబాబులను తాకట్టుపెట్టి రూ.33వేల కోట్లు అప్పు తెచ్చిన జగన్ జమానాల ఇక మిగిలింది 5 కోట్ల జనం మాత్రమే అని తెలిపారు.. ఇప్పటికే నేను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదరగొడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి మాటల వెనుక అంతర్యాన్ని గుర్తించి రాబోయే 2 నెలలపాటు ఆయనతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# ప్రజలఆర్ధికస్థితులు పెంపొందించేలా సంక్షేమ పథకాలు : మంత్రి పెద్దిరెడ్డి

**బోయకొండ(చౌడేపల్లి), మార్చి 5 ప్రభాతవార్త** పేదల ఆర్థిక స్థితి పెంపొందించే దిశగా వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ పాదాల చెంత రూ. 1.89కోట్లతో నెడ్‌క్యాప్ ఏర్పాటు చేసిన 300కెవి సోలార్‌రూఫ్‌పవర్ ప్లాంటు, చుడా ఆధ్వర్యంలో రూ. 25లక్షలతో నూతనంగానిర్మించిన ఉద్యానవనంను మంత్రిపెద్దిరెడి ్డ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలనే కాకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులనుపెంపొందించేఅనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నా రన్నారు. దేశంగర్వించ తగ్గసచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ఇళ్ళవద్దకే పాలన అందించామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే వైకాపా ప్రభుత్వంలో పేదరికమే కొలమానంగా పారదర్శక పాలన అందిస్తు న్నామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండలో రాబోయే40ఏళ్ళఅభివృద్ధిని చేసిచూపించామన్నారు. యాత్రీకు లకువసతిసౌకర్యాలు, ఆహ్లాద కరమైన వాతావరణంకోసం వనాలు వంటి వాటితో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఇదే విధంగాకొనసాగాలంటేరాబోయేఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి మనువడురిషాంత్‌రెడ్డి,ఉడా,చుడాచైర్మన్లు వెంకట్రెడ్డియాదవ్, పురుషోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎపిలో ఇక ప్రతి యేటా జూన్ 20న రెవెన్యూ డే

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇకపై ప్రతి ఏటా రెవెన్యూ దేను జూన్20న నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహించింది.ఆ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఆ రోజున మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలని వెల్లడించింది.ఈ సందర్భంగా రెవెన్యూశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు,భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు,నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఆ రోజు సన్మానించుకోవాలని సన్మానించుకోవాలని సూచించింది.జీవో ఎంఎస్ నెం 81 కింద ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఈ ఉత్తర్వులు జారీ చేసారు.దేశానికి స్వాతంత్రం రాక ముందు ఈస్ట్‌ఇండియా కంపెనీ పాలకులు 17886 జూన్20న రెవెన్యూబోర్డు ఏర్పాటు చేసారు.ఈ బోర్డు ఏర్పాటైంది జూన్ 20వ తేదిన. ఇప్పుడు 238 తరువాత ఏపీలో రెవెన్యూ దేని ప్రకటించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# లోకక్షేమం కోసం షణ్ముఖయాగం శుభపరిణామం

**- ధార్మిక శక్తిపుంజుకుని టిటిడి చైర్మన్ భూమన కరుణ, ఇఒ ధర్మారెడ్డి**

**- విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి**



**తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** లోకకళ్యాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి షణ్ముఖయాగం నిర్వహించి, మహాపూర్ణాహుతిలో పాల్గొనే అవకాశం కలగడం చాలా ఆనందంగా ఉందని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి స్వామి తెలిపారు. ధార్మికమైన శక్తిని పుంజుకుని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎందరు పనికిమాలిన విమర్శలు చేసిన పట్టించుకోకుండా ఆధ్యాత్మిక జీవనం సాగిస్తున్నారన్నారు. తిరుపతిలోని పద్మావతిపురంలో జరిపించిన షణ్ముఖయాగం ముగింపు మహాపూర్ణాహుతి కార్యక్రమం మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి,ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతి స్వామి విచ్చేశారు. ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ,హిందూ ధర్మాన్ని మరింత వ్యాప్తిచేసేలా టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పలు పత్రికలు, సోషల్‌మీడియాలలో పనికిరాని అవాకులు చవాకులు ప్రసారం చేస్తున్నా ఏమీ ఖాతరుచేయకుండా ధార్మికపథం వైపు నడుస్తుండటం అభినందనీయన్నారు.గతంలో తిరుమలలో వేయికాళ్లమండపం, అర్చకులు గురించి, క్రిందిస్థాయి దేవాలయాల కోసం విశాఖశారదీపీఠం పోరాటం చేసిందన్నారు. టిటిడిలో ఎంతోమంది చైర్మన్లు వచ్చారుగానీ కరుణాకర్‌రెడ్డి తనదైన పాలనసాగిస్తూ ముద్ర వేసుకున్నారన్నారు. దళితవాడల్లో దళిత గోవిందం, భజనలు, స్వామివారి కల్యాణాలు నిర్వహించి మతమార్పిడులను అరికట్టగలిగారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వేదపాఠశాలను యూనివర్సిటీగా మార్చారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డిపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం మంచిదికాదన్నారు. మహాపూర్ణాహుతిలో పాల్గొనేందుకు విచ్చేసిన విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి,ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతి స్వామిలకు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, నగరపాలక ఉప మేయర్ భూమన అభినయ్‌రెడ్డి దంపతులు, శ్వేత సంచాలకులు భూమన్ దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరందరినీ స్వామివారు వేదాశీర్వదించారు.



# ఎండ వేడినుండి భక్తులకు ఉపశమనం

**తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి మొదటివారంలోనే వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండటంతో కలియుగవైకుంఠం తిరుమలలో సూర్యునివేడి ప్రభావం ఎక్కువైంది. ఉదయం 10గంటల సమయానికే భక్తులు ఆలయం ముందు ,పరిసరాల్లో నడవలేక పరుగులు తీస్తున్నారు. ఈ ఎండకు ఉపశమనం కల్పిస్తూ కూల్‌పెయింట్, ఎప్పటికప్పుడు పైపులద్వారా నీళ్ళు చల్లడం, కార్పెట్‌లు వేసి నీళ్ళు చలుల్లుతున్నారు. భక్తులకు ఎండ వేడినుండి రక్షణగా పలు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయం ముందు ఆరోగ్యవిభాగం సిబ్బంది నీళ్ళుపట్టి చల్లదనం చేకూరుస్తున్నారు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ ఇఒ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి05,పభాతవార్త** శ్రీశైలమహాక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఐదవ రోజు మంగళవారంనాడు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి,కార్యనిర్వహణాదికారి ఎ.వెంకటేశు ఈ పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది.కాగా ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్ర దాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండింతులు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం అధికారులకు సంప్రదాయాన్ని అనుసరించి వారికి స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సంకల్పం పఠించబడింది.ఆ తరువాత పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు,అర్చకస్వాములు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి సంప్రదాయబద్దంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి మాట్లడుతూ మహా శివరాత్రి పర్వ దినాలలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈఓ వెంకటేశ్ మాట్లడుతూ ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కాణిపాకం దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పించడం జరుగుతోందన్నారు.

# సమాజంలో నైతిక విలువలను కాపాడుటకు మదరసాలు అవసరం

**సూళ్లూరుపేట మత గురువు హాఫీజే ఖుర్ ఆన్ ఖారీ షహజాద్ ఆలం**

**శ్రీకాళహస్తి,మార్చి 5 ప్రభాతవార్త** సమాజంలో నైతిక విలువలను కాపాడుటకు మదరాసాలు ఎంతో అవసరం అని సంప్రదాయ విద్యతో సమాజంలో గౌరవం పెరుగుతుందని గుర్తింపు వస్తుందని నెల్లూరుజిల్లా సూళూరుపేటకు చెందిన మత గురువు హాఫీజే ఖుర్ ఆన్ ఖారీ షహజాద్ ఆలం అన్నారు.శ్రీకాళహస్తికి సమీపంలోని తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో వెలసిన జామియల్ దారుల్ ఉలం మహమ్మదీయ అరబ్బి మదరసా 5వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిధిగా వచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ఇస్లాం మతానికి సంబందించి అరబ్బి విద్యకు సంబంధించి తల్లిదండ్రుల్లో ఓ రకమైన న్యూనతా భావం ఉందన్నారు. సంప్రదాయ విద్యను చదువుకొని జీవనం ఎలా గడపాలి? కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలనే సందిగ్దంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పుట్టించిన అల్లాహ్ మానవ జీవనాన్ని ఏ నాడో నిర్ధారించారన్నారు.
మత గురువులకు వచ్చే కొద్దిపాటి వేతనంతో ప్రశాంతంగా జీవనం గడుపుతున్నారని అయితే నేడు సమాజంలో లక్షలకు లక్షలు సాంపాదిస్తున్న సాఫ్ట్‌వేర్, ఇంజనీర్లు,డాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివరించారు. నేడు సంప్రదాయాలకు సంబందించి అవగాహన లేకపోవటంతో నిత్యం అవాంతరాలు, అవాంఛనీయ సంఘటనలతో తల్లిదండ్రులుస తమతమౌతున్నారన్నారు.

# తిరుపతి ఉప ఎన్నికల పరిణామాలు పునరావృతం కాకూడదు

**- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్తకార్యదర్శి లక్ష్మణరెడ్డి**

**తిరుపతి,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పార్లమెంట్‌కు గతంలో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి 35వేల నకిలీ ఓట్లు సృష్టిం చారని, ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో మళ్ళీ పునరావృతం కాకూండా చూసుకోవాలని అన్ని రాజకీయపార్టీలు, మేధావులు,పౌరసంస్థలకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ పిలుపునిచ్చింది. 'ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతంచేద్దాం" కార్యక్రమం మంగళవారం తిరుపతిలో జరిగింది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్తకార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జి.ఫల్గుణకుమార్, కోటాపురుషోత్తం, ఆచార్య కిరణ్‌క్రాంత్‌చౌదరి, రాజేష్ తదితరులతో కూడిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు పాల్గొని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల మధ్య ఉండాల్సిన సైద్దాంతిక విభేధాలు కనుమరుగై ఆయారామ్ గయారామ్ సంస్కృతి కొనసాగుతుందన్నారు. ప్రతిపక్షాలపై దాడులు, ఘర్షణలు, అధికార యంత్రాంగంతో ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు, అధికార పార్టీలు కొనసాగించడం ప్రజాస్వామ్యానికి అవరోధమాన్నరు. అభివృద్ధి ,సుపరిపాలన ఉపాధి కల్పనకు తోడ్పడే నిజాయితీపరులైన నేతలను ఎన్నుకుంటేనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.

# కోర్టు ఆవరణలో టిడిపి నాయకులపై మాజీ ఎమ్మెల్యే వంశీ దాడి

**నెలరోజుల్లో లేపేస్తానంటూ హెచ్చరికలు**



పోలీసులతో చర్చిస్తున్న గన్నవరం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఇన్నాళ్ళు టిడిపి శ్రేణులపై తన అనుచరులు, కిరాయి గూండాలతో దాడులు చేయించిన గన్నవరం తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ నేరుగా తానే రంగంలోకి దిగి టిడిపి నాయకులపై కోర్టు ప్రాంగణంలో దాడులు చేసారు. బాధితుల కథనం ప్రకారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ ఉపసర్పంచ్ టిడిపి నాయకులు గూఢవల్లి నరసయ్య కోర్టు వాయిదా ఉండటంతో కుమారుడు, కారుడ్రైవర్‌లతో కలిసి మంగళవారం విజయవాడలోని కోర్టుకు వచ్చారు. ఇదే సమయంలో కోర్టు వాయిదాకు హాజరయ్యేందుకు గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అతని అనుచరులు కోర్టువచ్చారు. కోర్టు ఆవరణలో నరసయ్య, అతని కుమారుని, డ్రైవర్‌ను చూసిన వంశీ ఆగ్రహంతో వారిపైకి దూసుకుపోయి వారి ఫోన్‌లు లాక్కుని వారిపై దాడి చేసారు. వంశీతోపాటు అతని అనుచరులు దాడిచేసి కొట్టారని బాధితులు తెలిపారు. రాజకీయంగా తనకే ఎదురు నిలుస్తారా నెలరోజులు తిరిగే లోపు మీఅందర్ని చంపుతానంటూ తీవ్రంగా బెదిరించినట్లు బాధితులు చెప్పారు. సమీపంలో ఉన్న పోలీ సులను పిలిచి వీరిని లోపల వేయండి అని వంశీ పోలీసులను ఆదేశించారు. వెంటనే పోలీసులు త్యుత్సాహం, స్వామిభక్తితో దాడిచేసిన వారిని వదలిపెట్టి బాధితుల్ని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బందించారు. బాపులపాడు మండలం కానుమోలులో ఉన్న గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్‌కు బాధితులు సమాచారం ఇచ్చారు. వెంటనే సూర్యాపేట స్టేషన్‌కు వచ్చిన వెంకట్రావ్ దాడిచేసిన వారిని వదలివేసి బాధితుల్ని స్టేషన్‌లో నిర్బందించటమేంటని పోలీసులను ప్రశ్నించారు. ఇప్పుడే వదలివేస్తున్నామంటూ తాత్సారం చేస్తుండటంతో యార్లగడ్డ పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ స్టేషన్ ఎదుట ధర్నాకు ఉపక్రమించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పెద్దసంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవటంతోపాటు యార్లగడ్డ ఆందోళనకు సిద్ధం కావటంతో బాధితుల్ని పోలీసులు విడిచి పెట్టారు. అనంతరం కోర్టువాయిదాకు హాజరైన నరసయ్య ఘటనను న్యాయమూర్తికి వివరించి బాధి తుల మైన తమనే పోలీసులు నిర్బందించారన్నారు.

# మార్చి 9న చలో నందిగామ రాష్ట్ర సదస్సు

**ప్రజాసోషలిస్టు కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లామ్ జైబాబు**



మీడియాతో మాట్లాడుతున్న లామ్ జైబాబు

**విజయవాడ, మార్చి 5, ప్రభాత'వార్త' :** ఈనెల 9న నందిగామలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రజాసోషలిస్టు కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు లాం జై బాబు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌ల ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దుర్భర పరిస్థితిలోవుందని, దళిత గిరిజనులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరిగాయని, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, సమాజం విలువలు దిగజారి ప్రజాస్వామ్యవిలువలు తగ్గిపోయాయని మన రామరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంకెఎన్ ధనుష్ ప్రజలకోసం ప్రజా పక్షాన ప్రజా సోషలిస్టు కూటమితో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులను జరగబోయే ఏపి ఎన్నికల్లో నిలబెడుతున్నామన్నారు. ఓబిసిలపైకి ఓబిసిలను ఉసికొల్పి అన్ని రంగాల్లో అవకాశాలన్నీ ఈ వర్గాలకు దూరం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా, విభజనచట్టం హామీలు సాధనకోసం అని ్న పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి కూటమిగా ఏర్పాటైన ఈ ప్రజాసోషలిస్టు కూటమినుండి పోటీచేస్తున్న 175 మంది శాసనసభ, 25 పార్లమెంట్ సభ్యులను గెలిపించాలని కోరారు. అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు. కూటమి నిర్వహించే ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు.

# కాణిపాకంలోరూ.59 కోట్లతో ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం 59.10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో చేపట్టిన అభివృద్ది పనులకు సోమవారం దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ, శాస్త్ర,సాంకేతికశాఖమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేశారు. కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల వసతి కల్పనలో భాగంగా మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఈమేరకు రూ.59.10 కోట్లు అభివృద్ది పనులకు సోమవారం ఉదయం ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం వద్ద రూ.4.86 కోట్లుతో నూతనంగా నిర్మించిన లడ్డూపోటు భవనం, రూ.12.12 కోట్లుతో నిర్మించిన వినాయకసదన్ అతిథిగృహం రెండు, మూడు అంతస్థుల భవనం ఐదు కోట్లుతో నిర్మించిన 750 మీటర్లు పొడవైన 100 అడుగుల వెడల్పు రోడ్డు, 30 లక్షలతో నిర్మించిన గోశాల ప్రహరీగోడ, 32 లక్షలతో నిర్మించిన చెత్తనుండిసంపదతయారీకేం ద్రాన్నిమంత్రులు ప్రారంభించారు. అలాగే రూ.1.10 కోట్లుతో ప్రధానఆలయంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణంకు, రూ.24 కోట్లతోశ్రీగణేష్ క్యూకాప్లెక్స్ నిర్మాణానికి, 3.50 కోట్లుతో నిర్మించనున్న నిత్యాన్నదాన ప్రసాదభవనానికి, రూ.1.10కోట్లుతో బహుదానదిలో నదీ స్నానపు ఘట్టాలకు, రూ.3.30 కోట్లు రూపాయలతో దాతల సహకారంతో నిర్మించనున్న విఐపీ అతిథి గృహానికి, 25 లక్షల రూపాయల వ్యయంతో స్వామి వారి ఆలయ సమీపంలో నిర్మించనున్న 100అడుగులరోడ్డుకు, రూ.3.25 కోట్లుతో నిర్మించ నున్న ఎన్‌మెచ్-140 వద్ద ప్రహరీగోడ నిర్మాణ పనులకు మంత్రులు కొట్టు సత్య నారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు.



అభివృద్ధి పనులకు సంభందించి శిలాఫలకాలను ప్రారంభిస్తున్న మంత్రులు

# సూర్యప్రభవాహనంపై స్వామి చప్పరంలో అమ్మవారి దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి, మార్చి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామి వారిని సూర్యప్రభవాహనంపై దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడి పెరిగింది. అధికారులు సిబ్బంది వచ్చిన భక్తులకు సుదర్శనం భాగ్యం కల్గిస్తూ శివరాత్రి ఏర్పాట్లను నిర్వహించారు.ఉదయం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో రాజేష్,సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు.ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఆలయ ఇఓ వి.యస్ నాగేశ్వరరావు పూజలు జరపగా సంప్రదాయబద్ధంగా అర్చకులు హారతులిచ్చి స్వామి అమ్మవార్లను గ్రామోత్సవాలకు తరలించారు. పంచమూర్తులను శివయ్య గోపురం, రాజగోపురం గుండా అలంకార మండపం వద్దకు చేర్చారు.అక్కడ సోమస్కందమూర్తి శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంలో ప్రతిష్టించారు. స్వామి అమ్మవార్లకు దిష్టి తీసి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. కోలాటాల కళాకారులు సంప్రదాయబద్దంగా కోలాటాల నృత్యాలు చేస్తుండగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఉభయదారులు వెంటరాగా ఉత్సవం నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం కోనేరు చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంతో ఆలయ ఇన్స్పెక్టర్, ఉత్సవాల ఇన్‌చార్జిలు హరియాదవ్, లోకేష్‌రెడ్డిలు వెంటరాగా అంగరంగ వైభవంగా ఉత్సవం సాగింది. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఎఎస్ఐ జనార్థన్‌నాయుడు వెంకటేశ్వరరావు వారి సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు.

# సఫాయి కార్మికుల సంక్షేమం కోసం సఫాయిమిత్ర యాప్




సఫాయిమిత్ర యాప్‌ను ప్రారంభిస్తున్న గంధం చంద్రుడు

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** సఫాయి కార్మికుల సంక్షేమం కోసం సఫాయిమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ యండి గంధం చంద్రుడు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో మంగళవారం సఫాయిమిత్ర యాప్‌ను చంద్రుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పురపాలకసంఘాలు, గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సఫాయికార్మికుల సేవలను కొనియాడారు. సఫాయి కార్మికుల జీవనోపాధిని పెంపొందించే దిశగా రాష్ట్రప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రతి గ్రామం పట్టణంలో పనిచేసే సఫాయి కార్మికుల గుర్తింపు ప్రక్రియలో భాగంగానే సఫాయిమిత్ర సర్వేయాప్‌ను ప్రారంభించామన్నారు. గ్రామాల్లోని సఫాయి కార్మికుల వివరాలను సచివాలయ కార్యదర్శులు, పట్టణాల్లో పారిశుద్ధ్య విభాగం వార్డు కార్యదర్శులు ఈయాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈసర్వేకు ప్రతి కార్మికులు సహకరించి తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలని గంధం చంద్రుడు కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే సక్రమంగా కొనసాగించి సఫాయి కార్మికుల సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలన్నారు. సఫాయి కార్మికులకు అత్యవసరసేవలు అందించేందుకు కనీసవేతనాలు నిర్ధారించటంలోనూ ఈసర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.

# ఇవిఎంల వినియోగంపై రెండవ రౌండ్ శిక్షణ

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈవియంల వినియోగంపై నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులకు రెండో రౌండ్ శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వారి కార్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రసచివాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో హైదరాబాద్ నుండి ఆన్‌లైన్ ద్వారా ఇసిఐఎల్ అధికారుల బృందం సభ్యులు సీనియర్ డిజియం ఎ.పి.రాజు, ఇంజనీర్ ఆదిత్యలు నోడల్ అధికారుల సందేహాలను నివృత్తి చేసారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి యం.ఎన్.హరేంధిర ప్రసాద్ కార్యక్రమంలో చెందిన నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## విశాఖను అభివృద్ధి చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కింది..

జగన్మోహన్‌రెడ్డికి రాజశేఖర్‌రెడ్డి ప్రతిమ బహుకరణ




8లో

## ఘనంగా గోగుల రామారావు జయంతి వేడుకలు



9లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు



# వార్త

26

బుధవారం, 6 మార్చి, 2024



## విజన్ విశాఖను

# ఆవిష్కరించిన సీఎం జగన్




రూ.1,05,000 కోట్ల పెట్టుబడితో రాబోయే పదేళ్లలో విశాఖ అభివృద్ధి -అగ్రపారిశ్రామిక వేత్తలు వైజాగ్‌ను ఫిన్-టెక్ క్యాపిటల్‌గా చూస్తున్నారు -అమరావతితో పోలిస్తే వైజాగ్‌ను రాజధానిగా చేయడానికి సహజమైన భౌగోళిక వెసులుబాటు -మళ్లీ గెలుస్తా... విశాఖ నుంచే ప్రమాణ స్వీకారం చేస్తా....వచ్చే ఎన్నికల తర్వాత విశాఖ నుంచి పాలన సాగిస్తా : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

8లో

## జీవీఎంసీ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన



### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళ వారం రాడిసన్ బ్లూ హోటల్ నందు శంకుస్థా పనలు చేశారు. ముందుగా సభా వేదిక వద్ద ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లను ముఖ్య మంత్రి స్వయంగా కలుసుకొని ఆత్మీయ అభినందనలు తెలిపారు. అనంతరం విశాఖ నగరంలో జీవీఎంసీ ప్రతిపాదించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో 595కోట్ల రూపాయల అంచనాల తో మధురవాడ జోన్ 2 యొక్క పారిశ్రామిక క్లస్టర్, గృహ అవసరాల మిగతా 8లో

## అభివృద్ధికి కేరాఫ్ మాడుగుల

### 5.20కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం :డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

సంక్షేమంతో పాటు సమపాళ్లలో అభివృద్ధి దిశగా ప్రజా అవసరాల నిమిత్తం పక్కా భవనాల నిర్మాణాలతో ప్రజా సమస్య తీరుతుందని ఈ భవనాలు ఏర్పాటులో మాడుగుల నియోజకవర్గం సుస్థిరమైన అభివృద్ధి చిరునామాగా నిలిచిందని అదే స్థాయిలో త్రాగునీటి సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం లభిస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని కస్పా జగన్నాథపురం ముకుందా పురం గ్రామాలలో పర్యటించి నూతనంగా నిర్మించిన అభివృద్ధి భవనాలను ప్రారంభించారు కె జె పురం గ్రామంలో 40లక్షల రూపాయల ఎంజీఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో నిర్మించిన సచివాలయం 1ను తెలకలదీపంలో 21.80లక్షలతో రైతు భరోసా కేంద్రంను 3.5కోట్లతో జల్జీవన్ మిషన్ పనులు ఇంటింటికి కొళాయిలు మంచినీటి ట్యాంక్ నిర్మాణం, 40లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు డ్రేనేజీ 14లక్షల రూపాయల నిధులతో పాలగడ్డ నుంచి కే ఎల్ బి పట్నం వైపు రహదారి పనులు పూర్తికాగా కల్లాలకు పోయే మరో నాలుగు గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులును, 3లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీలో నిర్మించిన ఎస్సీ కమిటీ హాల్‌ను 55.30లక్షల రూపాయలతో కె జే పురం నుంచి అప్పలరాజుపురం వైపు రెండు కిలోమీటర్లు మేర నిర్మించిన బీటీ రోడ్డును మిగతా 8లో

## నెలలో వస్తా.. సంక్రాంతికి వస్తా.. ఉగాదికి వస్తా..



ఆ ఐదేళ్ళ అంకం ముగిసింది.. -మీరు కాపరానికి వచ్చింది లేదు.... రేపు గెలిచేది లేదు.. -ప్రమాణ స్వీకారానికి వచ్చేది లేదు.. -సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖను మీరొచ్చాక సిటీ ఆఫ్ డేంజర్‌గా మారింది -టిట్వర్ వేదికగా మాజీ మంత్రి గంటా ఫైర్

8లో

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల



8లో

## ఈ బైరాగి నమ్ముకుంటే నట్టేటే..

### ప్రముఖులనే బురిడి కొట్టించిన ఘనుడు -ఇపుడు అనకాపల్లి జిల్లాపై కన్ను

విశాఖసిటీ, మార్చి 5 ప్రభాతవార్త

ఈయనొక ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు వాసి అయిన ఈయన కన్ను అనకాపల్లి జిల్లాపై పడింది. పరాయి ప్రాంతీయులైనా అదరించే విశాల హృదయం ఉన్న ప్రజలు ఇక్కడ మాత్రమే ఉండడంతో ఆయన కన్ను ఈ జిల్లాపై పడింది. తనదైన బాణిలో సీటు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టి రేసులో ఉన్నారు. ఈయన గురించి అనేక కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆవేంటో ఒకసారి చూద్దాం ఈయన ఎంత ఆపర చాణక్యుడు అంటే సామన్యప్రజలు నుండి పార్టీ అధినాయకుడు వరకూ అందరూ బాధితులేనని చెప్పాలి, పని అవడం కోసం ఎంతకైనా దిగజారుతాడు. ఇతని చరిత్ర ఇతను చేసిన టక్కురమార విద్యలు చూస్తే మొక్కన వేలు వేసుకోవడం ఖాయం తనకి అవసం అయినప్పుడు మాత్రం చింజీవిలాంటి ముఖ్యులతో పోటీలు దిగ, ఆఫోటోలను వ్యూహాత్మకంగా వైరల్ చేసి కేడర్ ను ప్రజలకి మస్కా కొడతాడు సాధారణంగా మనం ఇలాంటి వ్యూహాలను మూతబడే ముందు చిట్‌ఫండ్ కంపెనీల చేసే వ్యవహారాల్లో చూస్తుంటాం, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొంతమంది అమాయక ప్రజలు ఇప్పటికే సిమ్స్, ఐరావతం, మ్యాజిక్ వంటి కంపెనీల్లో ఎలా మోసపోయారో ... ఇది కూడా అటువంటి బాపతే అదే కోణంలో తన దగ్గర 21 కంపెనీలు ఉన్నాయని చెప్పుకుంటూ ఉద్యోగాలు ఇప్పస్తామని నిరుద్యోగుల దగ్గర డబ్బులు తీసుకున్న ఆడియో సోషల్‌మీడియాలో సంచలన సృష్టించి చక్కెర్లు కొడుతుంది. తాత్కాలికంగా తన పేరిట ఒక ఫౌండేషన్ స్థాపించి మిగతా 8లో

## విశాఖ పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో భాగస్వాముల సదస్సు

### పరస్పర సహకారం, ప్రణాళిక, అమలు చేయడం -పోర్ట్ ఛైర్‌పర్సన్ డా.ఎం.అంగముత్తు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ -నూతన ఆలోచనలు కార్యచరణకు సంబంధించిన రోడ్ మ్యాప్ వివరణ






8లో

## అంగరంగ వైభవంగా భావనా ఋషి భద్రావతి కళ్యాణం



12లో

## విజన్ విశాఖను...

విశాఖసిటీ, మార్చి 5 ప్రభాతవార్త

విజన్‌విశాఖ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరంలో జరిగిన డెవలప్‌మెంట్ డైలాగ్ లో సీఎం జగన్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. రాబోయే దశాబ్దంలో విశాఖపట్నం ను ప్రపంచంలోని అత్యుత్తమ ప్రగతి కేంద్రాలతో చేయి చేయి కలిపి తూర్పు తీరంలో మెగాసిటీగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ విజన్‌విశాఖ అనే సమగ్ర ప్రణాళికను ఆవిష్కరించారు. అందులో విశాఖను ఇన్నోవేషన్, ఫైనాన్షియల్, ఫిన్‌టెక్‌హబ్‌లుగా అభివర్ణించారు. వైజాగ్ అత్యంత డిమాండ్ ఉన్న పెట్టుబడి గమ్యస్థానంగా గుర్తించి కనెక్టివిటీ, భౌతిక, సామాజిక, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల ప్రకృతి దృశ్యం, సుస్థిర వంటివి పెంపొందించే విధంగా రాబోయే 10 సంవత్సరాలలో రూ. 1,05,000 కోట్ల పెట్టుబడులను విశాఖ వేదికగా ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ప్రపంచంలోని ఉత్తమ నివాసయోగ్యమైన నగరాల్లో విశాఖ ఒకటని నేడు విజన్‌విశాఖ పేరుతో వైజాగ్‌లో ఏర్పాటు చేసిన ఏపీ డెవలప్‌మెంట్ సదస్సులో మంగళవారం సీఎం జగన్ పాల్గొని మాట్లాడారు.

### హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్ అభివృద్ధి..

ఉత్తమ రంగంలో దేశంలో ఏపీ మెరుగ్గాఉందని అభివృద్ధిలో విశాఖ నగరం దూసుకెళ్తోందని తెలిపారు. రాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం, పోర్టులు ఎంతో కీలకమని అన్నారు. ఐడిపిఎల్ ,ఎన్ఎమ్‌డీసీ, ఎన్ఎఫ్‌సీ, ఐఐసీఐతో సహా హైదరాబాద్‌లో పెట్టుబడులు అధికంగ కేంద్రీకృతం కావడం వల్ల, ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాలు ఎక్కువగా వ్యవసాయాధారంగా ఉన్నాయని, మార్పు తీసుకురావడానికి వైజాగ్ వృద్ధి పై మనం దృష్టి పెట్టాలని తద్వారా పదేళ్లలో మనం హైదరాబాద్ ,బెంగళూరుతో పోటీ పడవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంస్థలు 90 శాతం హైదరాబాద్‌కే పరిమితం అయ్యాయన్నారు. అద్భుతమైన ప్రగతి సాధించిన హైదరాబాద్‌ను రాష్ట్ర విభజన తో వదులుకోవాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో సర్వీస్ సెక్టార్ తెలంగాణలో 62శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 40శాతం మాత్రమే ఉందన్నారు. తలసరి ఆదాయం కూడా తెలంగాణలో 3.12 లక్షలు ఉంటేఏపీ లో 2.9 లక్షలు మాత్రమే ఉందన్నారు. సుదూర సముద్ర తీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రామాయపట్నం ,మచిలీపట్నం, కాకినాడ, మూలపాడు పోర్టులు అత్యంత వేగంతో నిర్మాణం అవుతూ ఉన్నాయన్నారు. బ్లూ ఎకానమీని పెంచే క్రమంలో 10 ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణం జరగుతోందన్నారు. సర్వీస్ సెక్టార్ ను విస్తృతం చేయడమే విజన్‌విశాఖ లక్ష్యమన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్ క్లస్టర్స్ కడప, అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్నాయన్నారు. ఈజ్ఆఫ్ డూయింగ బిజినెస్‌లో నంబర్ 1లో ఉన్నామన్నారు. గత మార్చిలో జరిగిన ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌లో 13 లక్షల కోట్ల విలువ చేసే 360ఎంఒయూలలో 39 శాతం ఎంఒయూలు గ్రౌండ్ అయ్యాయన్నారు. అధికారంలోకి వచ్చాక 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించామని సీఎం చెప్పారు. ఎద్ద పరిశ్రమలు, 3,4 ఉద్యోగాలు అందిస్తే ఎంఎస్ఎంఈలు 30 లక్షల ఉద్యోగాలను కల్పిస్తున్నాయన్నారు. 1.5 కోట్ల మహిళలు స్వయం ఉపాధిని సాధించారన్నారు. ఏపీలో తలసరి ఆదాయం పెరిగిందని గత పదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ను కోల్పోయామని దాని ప్రభావం ఏపీపై ఎంతో ఉందని ముఖ్యమంత్రి జగన్‌అన్నారు. అయితే వైజాగ్ నగరం అభివృద్ధి చెందుతోందని హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్ లో అభివృద్ధి జరుగుతోందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని దేశంలోనే వ్యవసాయం రంగంలో ఏపీలో 70శాతం వృద్ధి సాధించామని సీఎం జగన్‌పేర్కొన్నారు.

### విశాఖపై విషం కక్కుతున్నారు..

చిన్న మధ్యతరహా పరిశ్రమలతో 30 లక్షల ఉద్యోగాలు వచ్చాయని , స్వయం ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని సీఎం జగన్ తెలిపారు. స్వయం సహాయక బృందాల పెండింగ్ రుణాలను మాఫీ చేశామని చెప్పారు. బెంగళూరు కంటే వైజాగ్‌లో సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. కొన్ని మీడియా సంస్థలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని అన్నారు, ప్రతిపక్షానికి లబ్ధి కలిగించేలా కథనాలు ఇస్తున్నాయని తెలిపారు. కోర్టు కేసులతో సంక్షేమ పథకాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని స్వార్థ ప్రయోజనాల కోసం కొంత మంది విశాఖ పై విషం కక్కుతున్నారని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం తాము పనిచేస్తున్నామని సీఎం తెలిపారు. నాయకుడి ఆలోచన తప్పుగా ఉంటే విశాఖ అభివృద్ధి చెందిదని అన్నారు. స్వార్థ ప్రయోజనాల వల్ల విశాఖ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. విశాఖ ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని సీఎం జగన్ అన్నారు.

### మళ్లీ గెలుస్తా.. విశాఖ నుంచే ప్రమాణస్వీకారం చేస్తా... వచ్చే ఎన్నికల తర్వాత విశాఖ నుంచి పాలన సాగిస్తా

ఎన్నికల తర్వాత ఏపీ రాజధానిగా విశాఖ ఉంటుందని సీఎం జగన్ అన్నారు. ఎన్నికలల్లో గెలిచిన అనంతరం ఇక్కడే సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానని ఎన్నికల తర్వాత విశాఖ విశాఖలోనే ఉంటానని స్పష్టం చేశారు. విశాఖను ఎకనామిక్‌గ్రోత్ ఇంజన్‌లా మారుస్తామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం లక్షకోట్లు ఖర్చు పెట్టాలని ఈ నాటికేలక్ష కోట్లంటే 10-15 సంవత్సరాల్లో అది 1 లక్షల కోట్లకు పైనే చేరుతుందని వివరించారు. అదే వైజాగ్‌లో ఇప్పటికే అవసరమైన అన్ని హంగులు ఉన్నాయన్నారు. దేశాన్ని ఆకర్షించే ఐకానిక్ సెక్రటేరియట్ నిర్మిస్తామని సీఎం జగన్‌పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ప్రతిపక్షం ఈ రాష్ట్రం లో ఉందని ఇది దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. విశాఖ నుంచే పరిపాలనను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తు న్నారని మండిపడ్డారు. ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ఉంటే నగర అభివృద్ధి బహుముఖంగా జరుగుతుందన్నారు. తనకు ఏమీ వ్యక్తిగత ఆలోచనలు ప్రయోజనాలు లేవని మరోసారి స్పష్టం చేసారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్కటే లక్ష్యమన్నారు. బెంగులూరు. చెన్నై, తరహాలో అభివృద్ధి చెందే అవకాశం వైజాగ్‌కు ఉందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

### ఏపీలో తగ్గిన నిరుద్యోగం ....

ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా లబ్దిదారులకు నగదు అందజేస్తున్నామని అన్నారు. ఏపీలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తోందని చెప్పారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సముద్రతీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో నిరుద్యోగం తగ్గిందని ఉపాధి అవకాశాలు పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు.

## ఈ బైరాగి నమ్ముకుంటే నట్టేటే

7వ పేజీ తరువాయి..

ఫ్లెక్సీలపై ఏ పార్టీ నాయకుల ఫోటోలు లేకుండా కేడర్ ను మోసం చేయడం ఈయన ప్రత్యేకత ఇతని మీద ఫైనాన్షియల్ ఫ్రాడ్ కూడా నమోదైంది. ఆగస్టు20,2023 న రైడ్ జరిగితే నేను ఈ కంపెనీలో ఉద్యోగిని మాత్రమే అని చెప్పి తప్పించుకోవడానికి ప్రయత్నించినట్లు సమాచారం. కనీసం పార్టీ సభ్యత్వం కూడా లేని ఈయన ఎంపీ గా పోటీ చేస్తానని 40 సంవత్సరాల అనుభవం ఉన్న పార్టీని మభ్యపెడుతున్నాడు, సొంత పార్టీ వ్యక్తుల మీద తప్పుడు వార్తలు వ్రాయించి వారిని అడ్డుతప్పించే నీచ రాజకీయాలకు పాల్పడుతున్న ఇలాంటి మోసగాడికి ఎక్కడ సీటు ఇస్తున్నారో ? ఏ నియోజవర్గ కేడర్ ప్రజలు బలవబోతున్నారో వేచి చూడాలి ఇదిలా ఉండగా ఒకపక్క ప్రతిపక్ష పార్టీలు ,ప్రజలు ఏకమై అధికార పక్షంపై పోరాడుతుంటే ఈయన మాత్రం వైసీపీ మంత్రులతో చీకటి లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఎన్నికల సమయంలో ఇలాంటి గజకర్ల గోకర్ల టక్కుటమారా విద్యలన్నీ ప్రదర్శించే నాయకులతో తస్మాత్ జాగ్రత్త.

## విశాఖ పోర్టు ఆథారిటీ ఆధ్వర్యంలో భాగస్వాముల సదస్సు

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖ పోర్టు ఆథారిటీ భాగస్వాముల సదస్సు ను సోమవారం ప్రముఖ హోటల్ నందు నిర్వహించింది. ఈసమావేశం ముఖ్య ఉద్దేశం పరస్పర సహకారం ప్రణాళిక అమలు చేయడం సమావేశంలో పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం అంగముత్తు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఆలోచనలు, కార్యచరణకు సంబంధించిన రోడ్ మ్యాప్‌ను వివరించారు. ఈసందర్భంగా పోర్టు చైర్‌పర్సన్ మాట్లాడుతూ భవిష్యత్తులో పోర్టు అభివృద్ధికి అవసరమైన బాట వేయడం సామర్థ్యాన్ని పెంపొ ౦దించడం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం స్థిరత్వం పోర్టు కనెక్టివిటీ పెంపొందించుకోవడం వంటి అవకాశాలను మెరుగుపరుచుకోవడం వంటి అంశాలను మెరుగుపరుచుకోవడం వంటి అంశాలను మెరుగుపరుచుకోవాలిసి ఉంటుందని వెల్లడించారు. సాంప్రదాయంగా అమలు చేస్తున్న మారిటైం సెక్టర్‌లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుని విశాఖ పోర్టు పని చేస్తోందని చైర్‌పర్సన్ తెలియజేశారు. భాగస్వాముల యొక్క సహకారం ఎంత విలువైనదో ఈసదస్సు స్పష్టం చేస్తోందని జ్ఞానం నైపుణ్యం పరస్పరం పంచుకోవడం ద్వారా మరింత అభివృద్ధి చెందవచ్చని చైర్‌పర్సన్ ఆకాంక్షించారు ఉన్నత పరిశ్రమలు విద్యావ్యవస్థలు ప్రభుత్వం విభాగాలతో భాగస్వామ్యాలు పెంపొందించు కోవడంలో పోర్టు కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. మారిటైం విభాగం యొక్క అవసరాలను నెరవేర్చేందుకు పరిశోధన అభివృద్ధి భాగస్వామ్యాలను నెలకొల్పడానికి పోర్టు చొరవ తీసుకుంటుందని చైర్‌పర్సన్ వెల్లడించారు.పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా పోర్టులో కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి పోర్టు కృత నిశ్చయంతో ఉందని చైర్‌పర్సన్ తెలిపారు. పోర్టు నిర్వహణకు అవసరమైన విద్యుత్‌ను పునరుత్పాదక శక్తి ద్వారా సమకూర్చు కుంటున్నటుల ఆయన వెల్లడించారు అనంతరం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా లబ్ధిదారులకు 3.63 కోట్ల రూపాయల విలువైన చెక్కులను చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. వీటిలో సైబర్ సెక్యూరిటీ అండ్‌సెప్టీ ఫర్ యూత్, అక్షయ పాత్ర కింద అన్ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం మానసిక వికలాంగ చిన్నారుల కోసం వ్యాన్ ప్రభుత్వ విభాగంలో మౌలిక వసతలు కల్పన ఉచిత సాయంత్రం మెడికల్ క్లినిక్స్ లైబ్రరీకి కంప్యూటర్ పుస్తకాల వితరణ, లైయన్స్ కాన్సర్ హాస్పిటల్‌లో పర్యావరణ పరిరక్షణ నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు పరిశుభ్రత కోసం అవసరమైన వస్తువులను అందించడం వంటివి ఉన్నాయి. ఈకార్యక్రమంలో డా ఎన్ యువరాజ్, సెక్రటరీ జీవోఏపి పరిశ్రమలు వాణిజ్యం ఏ రవిశంకర్, కమీషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం, ఎన్ శ్రీధర్ ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ కె వి ఎస్ ఆర్ కే కిషోర్, ఐఆర్‌టిఎస్ జిఎం, కాంకర్, రాగం కిషోర్ విఎస్‌పి ఎల్, జి సాంబశివరావు, ఎండి శ్రావణ్ షిప్పింగ్ పోర్టు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని పోర్టు అత్యధిక సరుకు రావణా చేయడంతో చైర్ పర్సన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. విశాఖపట్నం, పోర్టు విశాఖ నగరంతో పాటు దేశ అభివృద్ధిలోపోర్టుల పాత్రను వారు అభినందించారు. ఈకార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్ దూబె, ఐఆర్ టిఎస్, పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పివిఎల్ స్వామి ఐఎఫ్ ఎస్, పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ పోర్టు విభాగాధిపతులు అధికారులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన

7వ పేజీ తరువాయి..

కోసం 66 ఎంఎల్‌డి (15ఎంజిడి) నీటి సరఫరాను పెంచే కార్యక్రమం 553కోట్ల రూపాయల అంచనాలతో జోన్ 2 మధురవాడ ప్రాంతంలో సమగ్ర మురుగునీటి వ్యవస్థను అందించడం 99.47కోట్ల రూపాయల అంచనాలతో ముడసర్లోవ ప్రాంతంలో జివిఎంసీ, విఐడబ్ల్యుఎస్‌సిఓ కోసం కొత్త ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణం, 231.04కోట్ల రూపాయల అంచనాలతో అమృత్ కింద జోన్ 3,4, 5,అండ్ 8లో (నీటి సరఫరా యుజిడి) పెరుగుదల పనులు 15.65కోట్ల రూయల అంచనాలతో పర్యావరణ అనుకూలమైన సాగర్‌నగర్ తాబేలు బీచ్ అభివృద్ధి కార్యక్రమం 34.76కోట్ల రూపాయల అంచనాలతో ఎన్‌హెచ్ 16కి సమాంతరంగా గిరి ప్రదక్షిణ రహదారి విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తంగా ఆరు అభివృద్ధి ప్రాజెక్టులకు 1528.92కోట్ల రూపాయల అంచనాలతో ప్రతిపాదిత అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈకార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, విడుదల రజిని, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ, స్పెసల్ చీఫ్ సెక్రటరీ వైస్ శ్రీలక్ష్మి, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజు, విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కే ఎస్ విశ్వనాథన్ విశాఖ నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఆదీప్‌రాజ్, శంకర్ గణేష్, ముత్తంశెట్టి శ్రీనివాస్ శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలగురువులు వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ మాడుగుల

7వ పేజీ తరువాయి..

ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో 20లక్షలతోమినీ కళ్యాణ మండప నిర్మాణానికి కె జె పురం కరణం మదుం నుంచి వంటర్ల పాలెం పోవు సీసీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముకుందాపురంలో నూతనంగా 40లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం 23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఎమ్ కోటపాడులో శ్రీ వీరంజనేయ స్వామివారి తీర్ధ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపీ రాజారాం మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## విశాఖను అభివృద్ధి చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కింది..

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖపట్నంను రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎంకు దక్కిందని ఏపీ ప్రభుత్వం సలహాదారుడు స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్ గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. పిఎం పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్లో స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి, సీడాప్ ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో జరిగిన సమావేశానికి ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలువురు నేతలు కలిశాకు. దీనిలో భాగాంగానే దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి ప్రతిమను ఆయనకు బహుకరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించినట్లు శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ఈకార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ సలహాదారుడు సిహెచ్ మధుసూదన్‌రెడ్డి చైర్మన్ కె అజయ్‌రెడ్డి ,సీడాప్ చైర్మన్ ఎస్ శ్యాం ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెలలో వస్తా....సంక్రాంతికి వస్తా...ఉగాదికి వస్తా...

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

నెలలో వస్తా...సాంక్రాంతికి వస్తా...ఉగాదికి వస్తా...మీరు కాపరానికి వచ్చేది లేదు...రేపు మీరు గెలిచేది లేదు...ప్రమాణ స్వీకారానికి వచ్చేది లేదు...అని టిట్వర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఫైర్ అయ్యారు. ప్రశాంత విశాఖను రాజధాని పేరుతో రౌడీల రాజ్యం తెచ్చేశారు. రణరంగ క్షేత్రాన్ని సృష్టించారు అని గంటా శ్రీనివాసరావు అన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామనే సంగతి ఎన్నికలకు ఒక నెల ముందు గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. మీరు రాకముందు వరకు విశాఖ నగరం అభివృద్ధిలో దూసుకెళ్లింది మీరొచ్చాకే అభివృద్ధి కుంటుబడిందనేది జగమెరిగిన సత్యం అని అన్నారు. విశాఖలో ఉన్న పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి ఇప్పుడేమో విశాఖలో ఉద్యోగలను కల్పిస్తామని ఊదరకొడుతున్నారు. అందుకే విశాఖ ప్రజలంతా ముక్తకంఠంతో రావద్దు జగన్..మాకొద్దు జగన్ అంటూ స్వరం పెంచారు....! మీ మాటలను నమ్మే పరిస్థితిలో విశాఖ వాసులు లేరు..ఇక్కడి ప్రజలు చాలా తెలివైనవారు విశాఖలో ప్రమాణ స్వీకారం కాదు...విశాఖ నుంచే మీ ప్రభుత్వం పతనం మొదలవుతుందని గుర్తుంచుకోండి అని హెచ్చరించారు.

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా రాడిసన్ బ్లూ హోటల్లో విజన్ విశాఖ కార్యక్రమంలో, విశాఖలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం విశాఖ విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి..

## ప్రొఫెసర్ జివిఎస్ఎన్‌రాజుకు 'అచ్యుతరామరాజు' లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు

జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త



ప్రముఖ సాహితీవేత్త, సీనియర్‌న్యాయవాది కళాప్రపూర్ణడా.గణపతిరాజు అచ్యుతరామ రాజు శత జయంతోత్సవాలు మంగళ వారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో వారికు మార్తె పెన్మత్స లలితావాశిష్ట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయంచాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజును జీవిత సాఫల్య పురస్కారం ఘనంగా సత్కరించారు.ముఖ్య అతిధిగా నాగార్జున విశ్వవిద్యాలయం మాజీకుల పతి వి.బాలమోహన్‌దాసుపాల్గొని లలిత వాశిష్ట రాసిన చిరుజల్లు కథల సంపుటి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా రచయితలు భాగవతుల కృష్ణారావు, మీగడరామలింగస్వామి,డాక్టర్ డి.వి.సూర్యారావు, మలా ప్రగడ రామారావు, భళ్ళమూడి రామ్మూర్తి, సత్యవాడా సోదరీమణులను ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా రచయిత డివిఅప్పారావుఅచ్యుతరామరాజు వేషధారణతో ఏక పాత్రాభినయం చేసి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ద్విభాష్యం రాజేశ్వరరావు,ఫోర్ఎస్‌రాజు, మస్తాన్‌రెడ్డి తదితరులు గణపతిరాజు అచ్యుతరామరాజు సకల కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు.

## ఆగ్నేయాసియా దేశాలకు స్కూట్ విమానాలు

ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ ఐ ఏ) యొక్క తక్కువ - ధర అనుబంధ సంస్థఅయిన స్కూట్ ఈ దినం ఆరు ఆగ్నేయాసియా గమ్యస్థానాలను ఆవిష్కరించిందనిఈ సంస్థ ప్రతినిధి తెలిపారు. స్కూట్ కొత్త ఎంబ్రేయర్ ఈ190 ఈ2 విమానాలుసముదాయం ఈ గమ్యస్థానాలకు ప్రయాణిస్తుందన్నారు. వీటిలో మలేషియా థాయ్‌లాండ్‌లోఇప్పటికే ఉన్న హాట్ యాయ్, క్వాంటన్, క్రాబిమిరితో సహా కొత్త గమ్యస్థానాలు కో స్యామ్యుయ్, సిబ ఉన్నాయన్నారు.స్కూట్ యొక్క ఈ 190 ఈ 2 సేవలు బ్రెజిల్‌లోని సావో జోస్ డాస్ కాంపోస్‌లోనిఎంబ్రేయర్ తయారీ కే ంద్రం నుండి ఏప్రిల్‌లో తొమ్మిది విమానాలలో మొదటిది డెలివరీ చేయబడిన తర్వాత, మే 2024లో ప్రారంభమవుతుందన్నారు.ఈ విమానాలతో, స్కూట్ ఎస్ ఐ ఏ గ్రూప్ యొక్క పరిధిని ఆగ్నేయాసియాలోని నాన్-మెట్రో నగరాలకు సామర్థ్యాలను బలోపేతం చేస్తూ సింగపూర్‌కు, సింగపూర్ నుండి నేరుగా కనెక్షన్‌లను అందించగలదని తెలిపారు.

## గిరిజన చిరువ్యాపారులకు సాపిడి సంస్థ ఆర్థిక చేయూత

చింతూరు డిశంబర్ 05ప్రభాతవార్త

గిరిజన చిరువ్యాపారులు ఆర్థికంగా బలపడాలన్న కాంక్షతో చింతూరుకు చెందిన సాపిడ్ సంస్థ మొదటి విడతగా 10 మంది మహిళలకు ఆర్థిక చేయూతను అందజేసింది.ఒక్కో మహిళకు రూ॥15వేల రూపాయాల చొప్పున ఆర్థిక సహాయాన్ని సంస్థ కోఆర్డినేటర్ యస్.కె.అహ్మదాలి చేతుల మీదుగా అందజేశారు.మరికొన్ని దఫాలుగా మరింత మంది మహిళలకు ఆర్థిక చేయూతను ఇచ్చి ఆదుకుంటామని అహ్మదాలి తెలిపారు.

## 7న జాతీయ అవార్డులు పొందిన చిత్రం 'దాసి' ప్రదర్శన

జగదాంబ, మార్చి 5,ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 7న గురువారంసాయంత్రం ఆరు గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో బి.నర్సింగ్‌రావు దర్శకత్వంలో రూపొంది పలు జాతీయ అవార్డులు పొందిన 'దాసి' (1988) సినిమా ప్రదర్శన ఏర్పాటుచేసారు. ఈసందర్భంగా ప్రముఖ సీఇనయర్ రంగస్థల నటి దూసి సన్మాన కార్యక్రమ ం ఉంటుంది. ఈ చిత్రప్రదర్శనకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈఅరుదైన అవకాశం ఉపయోగించుకోవాలని వైజాగ్‌ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు.

## రైళ్ల రూటు మార్పు..

జ్ఞానాపురం ,మార్చి 5 , ప్రభాతవార్త

దక్షిణమధ్య రైల్వే పరిధి గుంతకల్ డివిజన్‌లో జరుగుతున్న ఎయిర్ కంకోర్స్ (గ్రిడ్డర్స్ పనుల నేపధ్యంలో విశాఖ నుంచి తిరుపతివైపు ప్రయాణిస్తున్న పలు రైళ్లలో మార్పులు చేసినట్టు వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు. రైలు నెంబర్ (12890) ఎస్ఎంవిటి బెంగుళూర్-టాటానగర్‌ల మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11వ తేదీ మరియు 18వ తేదీల్లో రూటు మార్పు చేయడం జరిగింది. ఈ మేరకు ఈ రైలు కట్‌పాడి, అరక్కోణం, రేణిగుంటల మీదుగా నడుపనున్నారు. ఈరైలు తిరుపతి వెళ్లడం లేదని అదికారులు చెబుతున్నారు. రైలు నెంబర (12836) ఎస్ఎంవిటి బెంగుళూర్-హటియా సూపర్ ఫాస్ట్ రైలు ఈ నెల 12, 14, 19, 21వ తేదీల్లో రూటు మారి నడుపుతున్నారు. ఈ రైలు కట్‌పాడు, అరక్కోణం, రేణిగుంటల మీదుగా నడుపనున్నారు. చిత్తూరు, తిరుపతి స్టాపేజీలు రద్దు చేశారు. మంగుళూర్- సంత్రాగంజిల మధ్య నడిచే సూపర్‌ఫాస్ట్ రైలు (22852) మంగుళూర్ నుంచి నడిచే రైలు ఈ నెల 16వ తేదీన రూటు మారి నడుపనున్నారు. ఈ రైలు కాట్‌పాడి, అరక్కోణం, రేణిగుంటల మీదుగా నడుస్తుంది. చిత్తురు, తిరుపతి స్టాపేజీలను తొలగించారు. రీషెడ్యూల్ చేసిన రైళ్ళు ..రైలు నెంబర్ 22707 విశాఖ -తిరుపతి డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల11వ తేదీన రాత్రి 11 గంటలకు బయలుదేరాల్సి ఉంది. కాని ఈ రైలు మరునాడు అంటే ఈ నెల 12వ తేదీ అర్థరాత్రి 12.30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరనుంది. ఈ మార్పులను రైల్వే ప్రయాణికులు గుర్తించి దానికి అనుగుణంగా మార్పులు చేసుకుని ప్రయాణాలు సాగించాలని త్రిపాఠి కోరారు.

## ఆర్‌పీ పేట రైల్వే కాలనీలో పాఠశాల లైబ్రరీ ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త



మున్సిపల్ ప్రైమరి పాఠశాల ఆర్‌పి పేట రైల్వేకాలనీలో పార్థశారధి మంగళ వారం పాఠశాల లైబ్రరీని ప్రారంభిం చారు. ఈ లైబ్రరీని ఎల్ఏహెచ్‌వి, యుకె (ఇంటర్నేషనల్ అసోసి యేషన్ ఆఫ్ హ్యూమ న్ వాల్యూస్) యొక్క రీడ్ లైబ్రరీ ప్రాజెక్ట్ స్పాన్సర్ చేసింది. హెడ్ మాస్టర్ శ్రీనివాస్, అరుణకుమారి తుమరాడ, సీనియర్ టీచర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ చిన్నప్పటి నుంచి చదవడం ప్రారంభించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వారి చిన్ననాటి పుస్తకాలు చదవడం గురించి కథలను పంచుకున్నారు. పిల్లలు కొత్త కథల పుస్తకాలను చూడడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇది చాలా మందికి మొదటిసారి ఈసందర్భంగా చిన్నారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఐఏహెచ్‌వి అంతటా దాదాపు 170పాఠశాల లైబ్రరీలను ఏర్పాటు చేసింది ఐఏహెచ్‌వి వేలాది మంది పిల్లలకు చదవడం ,నేర్చుకునే ఆనందాన్ని అందించింది. ఈ గొప్పకారణం మీకు ఆసక్తిని కలిగి ఉంటే మీరు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే లేదా మద్దతు ఇవ్వాలనుకుంటే మీరు రీడ్‌లైబ్రరీ ఎట్‌దిరేట్‌ఆఫ్ ఎల్ఏహెచ్‌వి.ఓఆర్‌జి.యుకె వద్ద ఇమెయిల్ ద్వారా ఐఏహెచ్‌విని చేరుకోవచ్చుఅని హెడ్ మాస్టర్ తెలిపారు.

## పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించిన కెకె రాజు



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు ఆధ్వర్యంలో 50,51వ వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, కార్పొరేటర్లు వావిలాపల్లి ప్రసాద్, రెయ్య వెంకటరమణ, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు, మాస్టర్, జెసిఎస్ నియోజకవర్గకన్వీనర్ బగాతి విజయ్, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, 50,51వ వార్డులు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



## ఉడాన్ పై 2.25 బిలియన్లకు పైగా ఉత్పత్తులు భారత్‌లో రవాణా

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఈ బిజినెస్ టు బిజినెస్ ప్లాట్‌ఫారమ్ అయిన ఉడాన్, కరెంట్ ఇయర్ 2023లో తమ ప్లాట్‌ఫారమ్ ద్వారా 23మిలియన్లకు పైగా ఉత్పత్తులను రవాణా చేసినట్లు ఈరోజు వెల్లడించింది. ఈ ఆర్డ ర్ లు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు రవాణా చేయబడ్డాయి. ఎసెన్సియల్స్ కేటగిరి ఫ్రెస్, ఎఫ్ఎంజి, స్టేపుల్స్, ఫార్మా, కింద ప్లాట్‌ఫారమ్ 20మిలియన్ ఆర్డర్ లను అందించింది. ఫ్లాట్‌ఫారమ్ ద్వారా దాదాపు 10లక్షల టన్నుల ఉత్పత్తులు రవాణా చేయబడ్డాయి విచక్షణ కేటగిరీ కింద 70 మిలియన్లకు పైగా ఆర్డర్‌ల ద్వారా రవాణా చేయడం జరిగింది ఈకాలంలో ఈ ప్లాట్‌ఫారమ్ లో 900మంది అమ్మకాందారులు ఒక్కొక్కరు రూ. 1కోటి విలువైన అమ్మకాలను సాధించగా దాదాపు 600మంది విక్రేటలు ప్లాట్‌ఫారమ్ రూ. 2కోట్ల విలువైన వ్యాపారం చేశారు. గుర్గావ్ ముంబై, పూణే, లక్నో, జైపూర్, కోలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఢిల్లీ బెంగళూరు రిటైలర్లు నిత్యావసరాలు ఉడాన్ ప్రోత్సహిస్తుందని ఉడాన్ సహ వ్యవస్థాపకుడు వైభవ్ గుప్తా అన్నారు.

## రాజానా....ఇది తగునా..? వైకాపా మహిళలంటే అంత చులకనా..?

### -రాష్ట్ర వైకాపా మహిళా నేత గంగులూరి రోజారాణి



గాజువాక మార్చి04,ప్రభాతవార్త

వైకాపా సమీక్షా సమావేశంలో గాజువాకకు చెందిన అధికారపార్టీ 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు ఆ పార్టీకి చెందిన మహిళా నేతలను కించపరుస్తూ, అసభ్యకరంగా దూషించడం దారుణమని రాష్ట్ర వైకాపా మహిళా విభాగం కార్యదర్శి గంగులూరి రోజారాణి ఆందోళన వ్యక్తం చేసారు. ఆదివారం గాజువాకలో జరిగిన సమీక్షా సమావేశంలో గాజువాక వైకాపా సమన్వయ కర్త ఉరుకూటి చందు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వార్డు కార్పొరేటర్లు, ముఖ్యనేతల సాక్షిగా వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు నియోజకవర్గంలోని వైకాపా మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర పదజాలం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ పార్టీలోని మహిళా నేతలు మండిపడ్డారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి వెనుక ఉన్న వారంతా వె....ద.....వ...లు అని మాట్లాడిన మాటల తుటాలపై వైకాపా మహిళా విభాగంనకు చెందిన మహిళా నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించిన రాష్ట్ర మహిళా నేత గంగులూరి రోజారాణి సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాజాన రామారావు మాట్లాడిన మాటలకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలను వైకాపా అధిష్ఠానానికి తీసుకెళతామని అన్నారు. ఒక ప్రజా ప్రతినిధి అని మర్చిపోయి, తప్పతాగి,గెంతులు వేస్తూ, వైకాపా మహిళా నేతలపై మాటల దాడి చేయడం దారుణమని మండిపడ్డారు. వార్డు అభివృద్ధిని మరిచి, బయట ఇలా చిందులు వేయడం సిగ్గుఅనిపించడంలేదా...? అని ప్రశ్నించారు. ఇంట్లో మహిళల పై కూడా ఇలాగే మాట్లాడుతారా అని ప్రశ్నించారు. వార్డులో నిర్మాణాలపై పడి దోచుకుతింటున్నారని, బంధువు మురళిని అడ్డుపెట్టుకొని ఇంటి నిర్మాణాలపై పడి లక్షలు దండుకుంటున్నారని విమర్శించారు. నిన్నటి వరకు ఎమ్మెల్యే నాగిరెడ్డి దగ్గర చేతులు కట్టుకొని కార్పొరేటర్ సీటు సంపాదించుకొని తీరా గెలిచాక గురివింద గింజ వేశాలు వేయడం భావ్యమా అని ప్రశ్నించారు. అధిష్ఠానం నియోజకవర్గం టికెట్టు ఎవరికిస్తే వారికి మద్దతు పలకాలే తప్ప, మందునీళ్ళ కోసం బుడ్డోడు పంచన చేరి ఉత్తర ప్రగల్భాలు పలకడం నీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మహిళల పక్షపాతి వైకాపా అని అటువంటి వైకాపాలో ఉంటూ వైకాపా మహిళలనే కించపరుస్తూ మాట్లాడం దారుణం అని అన్నారు. మాటలను వెనక్కి తీసుకొని, బేషరతుగా గాజువాక వైకాపా మహిళా విభాగం నేతలకు క్షేమాపన చెప్పాలని, లేని ఎడల ఇంటిముందు నిరసన ప్రదర్శన చేస్తామని గంగులూరి రోజారాణి హెచ్చరించారు.

## ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బిని ఎయు ఎస్ఎఫ్‌బిలో విలీనంకు రిజర్వ్‌బ్యాంక్ ఆమోదం

జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త

ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌ని ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ లో విలీనం చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినట్టు ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వ్యవస్థాపకులు సంజయ్ అగర్వాల్, ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి రాజీవ్ యాదవ్ వెల్లడించారు. ఈ విలీనం భారతీయ బ్యాంకింగ్ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.ఈ సమ్మిళితసంస్థ ఇప్పుడు ఒకకోటి కంటే ఎక్కువ కస్టమర్ బస్, 43,500కంటే ఎక్కువ మంది ఉద్యోగులు 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 2,350 ఫిజికల్ టచ్‌పాయింట్‌ల నెట్‌వర్క్‌తో, డిసెంబర్ 31, 2023 నాటికి డిపాజిట్ బేస్ రూ.89,854 కోట్లు బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ.1,16,69కోట్లు కలిగి ఉంటుందన్నారు. అక్టోబర్ 29, 2023, ఎయు ఎస్ఎఫ్‌బి,ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి రెండింటి యొక్క డైరెక్టర్ల బోర్డు విలీనాన్ని ఆమోదించిందన్నారు. ఆ తర్వాత స్కీమ్‌ఆప అమ్గామేషన్ వారి సంబంధితవాటాదారులచే నవంబర్ 27,2023 జరిగిన సమావేశాలలో ఆమోదించబడిందన్నారు. ప్రతిపాదిత విలీన ఆలోచనకు ఆమోదం తెలిపిందన్నారు.

## డయాలసిస్ రోగికి నూతన పెన్షన్ అందజేత



ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పరిధిలోగల లక్ష్మీనగర్ సచివాలయం - 5లో నివాసముంటున్న కుర్మ దాస్ తాండవకృష్ణ అనే వ్యక్తి గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. వైఎస్సార్ దయాలసిస్ పెన్షన్ ద్వారా ఆయనకు 10వేల రూపాయలు పెన్షన్ మంజూరవడం జరిగింది. ఈ నూతన పెన్షన్ ను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ రాధిక, సచివాలయం కన్వీనర్ బేతా దుర్గారావు తదితరులు హాజరయ్యారు.

## సమీకృత ఆర్థిక శాఖ కార్యాలయాల భవన సముదాయం ప్రారంభించిన బుగ్గన

విశాఖసిటీ, మార్చి 5 ప్రభాతవార్త



సమీకృత ఆర్థిక శాఖ కార్యాలయముల భవన సముదాయం లో రూ.25.30 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇంటి (గేట్ ఫైనాన్స్) భవన కాంప్లెక్స్ ను రాష్ట్ర ఆర్థిక ,ప్రణాళిక ,వాణిజ్య పన్నుల ,శాసన వ్యవహారాల శాఖ మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన భవన సముదాయాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ భవన సముదాయంలో ఆర్థిక శాఖకు సంబంధించిన అన్ని విభాగాలను తీసుకొని వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా ట్రెజరీశాఖ , పీ అండ్ అకౌంటెంట్ , ఆడిట్ విభాగం తదితర కార్యాలయాలను ఒకే కాంప్లెక్స్ లో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ అభివృద్ధి ప్రణాళిక ప్రకటించారని విశాఖ రానున్న కాలంలో పరిపాలన కేంద్రంగా మారనుందని , భారత్ లోనే విశాఖకు అన్ని ప్రాధాన్యతలు వున్న నగరంగా గుర్తింపు ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో విశాఖలో అనే రకాల మౌలిక సదుపాయాలు ముఖ్యమంత్రి కల్పించారని తెలిపారు. భవిత ద్వారా యువతలో నైపుణ్యత పెరుగుతుందని , పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యత శిక్షణ ఇవ్వాలన్న ప్రభుత్వ ఆలోచన యువతకి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి శంషేర్‌సింగ్ రావత్ , జాయింత్ కలెక్టర్ మయూర్ అశోక్, ఖజానా ,లెక్కలశాఖ సంచాలకులు ఎన్.మోహన్‌రావు తదితరజిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెన్ స్టేట్ వర్సిటీ బృందం గీతం సందర్శన

### గీతం పరిశోధన ప్రగతిపై ప్రశంసలు



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

అమెరికాలోని ప్రముఖ ప్రభుత్వరంగ విశ్వవిద్యాలయాలలో ఒకటైన పెన్సిల్వేని యాలోని పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం బృందం మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఒమిద్‌అన్సారీ, మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రే వెంకటరమణ్ ,జీవశాస్త్రాల ప్రొఫెసర్ డాక్టర్ సాయిరామ్ రుద్రభట్ల విద్యార్థి వ్యవహారాల విభాగం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ టోడ్‌క్లార్క్ గీతంను సందర్శించి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ లతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ భారత ప్రభుత్వం నూతన విద్యా విధానంకు అనుగుణంగా కోర్సుల రూపకల్పనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రూ. 100కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని తద్వారా శాస్త్ర విజ్ఞానంలో దేశం గరి ్వంచతగ్గ అత్యున్నత పరిశోధనలను నిర్వహించాలనేది తమ లక్ష్యం అని వెల్లడించారు. గీతం విశాఖ హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల ద్వారా 53 అండర్ గ్రాడ్యుయేట్ 59పోస్ట్ గ్రాడ్యుయేట్ కోరు ్సలు నిర్వహిస్తున్నామని స్థానిక పరిశ్రమలతో మెరుగైన సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో మెరుగైన సంబంధాలను కలిగి ఉన్నామని ఆయన వెల్లడించారు గీతంను ఏటా 417 కంపెనీలు ప్రాంగణ నియామకాలకు సందర్శిస్తున్నాయని తెలిపారు. పెన్ స్టేట్ విశ్వవిద్యాలయంతో బోధన, పరిశోధన సహకారానికి తాము ఆసక్తితో ఉన్నామని పేర్కొన్నారు. పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ ఒమిద్ అన్సారీ మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయం 440కి పైగా కోర్సులు నిర్వహిస్తోందని వీటిలో 50దేశాలకు చెందిన 10వేల మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. సంయుక్త పరిశోధన ప్రాజెక్టలను నిర్వహించడం విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు మార్గదర్శకం వహించడం గీతం అధ్యపకులకు వర్క్‌షాప్ లు సదస్సుల నిర్వహణలో సహకరించడం, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించడారు పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించారు. గీతం విశ్వవిద్యాయలం కోర్సుల నిర్వహణ పరిశోధన ప్రగతిని పెన్ స్టేట్ విశ్వవిద్యా లయం బృందం ప్రశంసించింది కార్యక్రమంలో వివిధ కళాశాలల డీన్‌లు డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## గీతంలో జాతీయ భద్రతా దినోత్సవం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త



పనిచేసే ప్రదేశంలో భద్రత ను పెంపొందించడానికి ఉద్యోగస్తులు తమ జీవన విధానంలో భద్రత ఆరోగ్య, రక్షణ ఒక భాగంగా మలచుకునేలా అవగాహన కలిగించడానికి జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా భారత్ నౌకాదళం (ఐఎన్ఎస్ కలింగ్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయనంద సిద్ధవట్టం ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు బహుళ అంతస్తులు, టెక్నాలజీ విభాగాలు, విద్యుత్ సర్క్యూట్‌ల విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈసందర్భంగా భారత నౌకాదలం భద్రత విభాగం అధికారులు లెఫ్టినెంట్ కమాండర్ జి నరేష్, లెఫ్టనెంట్ లింక హాజరై అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గీతం సీనియర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ డైరెక్టర్ బి వి రమణకుమార్, గీతం సెక్యూరిటీ విభాగం అధిపతి రామాంజనేయులు,గీతం స్టేఫ్టీ విభాగం అధికారి కె పి చక్రధర్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.రహదారి భద్రతలో భాగంగా ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రధమ చికిత్సపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## సహకార బ్యాంకులతోనే సుస్థిర అభివృద్ధి

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త



సహకార బ్యాంకులతోనే దేశం ఆర్థికంగా సుస్థిర అభివృద్ధి చెందుతుందని నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార బాలమోహనదాస్ సూచించారు. కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ రజతోత్సవాలుసందర్భంగా ఎంవీపీ కాలనీ శాఖలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో బాలమోహన్‌దాస్ పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కోఆపరేటివ్ రంగంలో ఆధునాతన సాంకేతిక పరంగా ఖాతాదారులకు కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. టీడీపీ నాయకులు సిహెచ్ పట్టాభిరామ్ మాట్లాడుతూ చిన్న మధ్యతరహా ప్రజల అవసరాలను తీర్చేందుకు కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకకు ఖాతాదారులకు అందిస్తున్న సహాకారం వారిఅభివృద్ధికి చేస్తున్న కృషి సిబ్బంది చేస్తున్న సత్వర సేవలు అటు ఖాతాదారులను ఇటు బ్యాంకును కూడా మరింత అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్తుందన్నారు. సామాన్య ప్రజల అవసరాలను తీర్చిడంలో కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు వినూత్న సేవలను అందిస్తుందని కొనియాడారు బ్యాంకు చైర్మన్‌కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ ఎంవీపీ కాలనీలో శాఖను ఏర్పాటు చేసినప్పటి నుంచి ఖాతాదారుల ఆధరాభిమానాలతో సుమారు వంద కోట్ల రూపాయల వ్యాపారాన్ని చేయడం పట్ల అనందం వ్యక్తం చేశారు ఖాతాదారుల ఆదరణతో రానున్న కాలంలో బ్యాంకును మరింత అభివృద్ధి దిశలో తీసుకువెళ్తామన్నారు. బ్యాంకు స్థాపించి 24ఏళ్లు పూర్తి చేసుకుని 25వ ఏటా అడుగిడిన తరుణంలో ఇప్పటికీ వివిధ జిల్లాలో 28 శాఖాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. మరికొన్ని నెలలో మరో నాలుగు కొత్త శాఖలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1707 మంది సభ్యులతో రూ. 38.38లక్షల సేర్ ధనముతో కేవలం 7మంది సిబ్బందితో ప్రారంభమైన బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 17350మంది సభ్యులతో ముందంజలో ఉందన్నారు. మాజీ చైర్మన్ పరుచూరు రఘునాధరావు మాట్లాడుతూ సాంకేతికపరంగా కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా కోఆపరేటివ్ రంగంలో ఖాతాదారులకు సేవలందిస్తున్నామన్నారు. బ్యాంకు డైరెక్టర్ బి నాగేశ్వరరావు జి రామకృష్ణ ప్రసాద్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె శ్యామికిషోర్ ఓఎస్టీ శర్మ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. తొలుత ఉదయం ఎన్ఏడీ శాఖలో జరిగిన సమావేశంలో పలువురు ఖాతాదారులు మాట్లాడుతూ పలు సూచనలు చేయడంతో పాటు వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖ ఖాతాదారులకు బ్యాంకు చైర్మన్ సాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు.

## రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు





ఉత్తరాంధ్ర హెచరీస్ అసోసియేషన్ కోశాధికారి వైఎస్సార్ సీపీ నాయకులు ప్రముఖ వ్యాపార వేత్త ఆర్యవైశ్య అసోసియేషన్ సభ్యులు గోగుల రామారావు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు

## దొంగలపాలైన ఆక్సిజన్ పైపులు.. కెజిహెచ్‌లో పెరుగుతున్న చోరులు ..

### సెక్యూరిటీ విఫలమంటున్న యాజమాన్యం ...



జ్ఞానాపురం ,మార్చి 5 , ప్రభాతవార్త

కెజిహెచ్‌లో దొంగలు రాజ్యమేలుతున్నారు. ఇంటి దొంగలే ఆసుపత్రిలో బ్రాస్ పైపులైనులు, బ్యాటరీలు దొంగతనాలకు పాల్పడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. రోగులకు ఆక్సిజన్ అందిస్తున్న బ్రాస్ పైపులైన్లను తెలివిగా అర్ధరాత్రి కత్తిరించి పట్టుకుపోయినట్టు కెజిహెచ్ యాజమాన్యం గుర్తించింది. దీనిపై పోలీసులకు కూడా పిర్యాదులు అందినట్టు తెలుస్తుంది. అత్యవసర పరిస్థితిలో ఆక్సిజన్ అందించాల్సిన రోగులకు ఆక్సిజన్ లబించకపోతే ప్రాణాలు నిలుస్తాయా అని రోగుల బంధువులు ప్రశ్నిస్తున్నారు. కెజిహెచ్ యాజమాన్యం పర్యవేక్షణా లోపాలు కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నా అదికారులపై కలెక్టర్ చర్యలకు ఉపక్రమించకపోవడాన్ని రోగుల బంధువులు ప్రశ్నిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. కెజిహెచ్ ఆసుపత్రిలో సాయి సెక్యూరిటీ సర్వీసెస్ రక్షణ బాధ్యతలు నిర్వహిస్తుంది. ఈ సెక్యూరిటీ సంస్థలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది వైఫల్యంతో ఆసుపత్రిలో పలు దొంగతనాలు జరుగుతున్నట్టు యాజమాన్యం గుర్తించింది. అలాగు ఇంటి దొంగలు ఈ తరహా దొంగతనాలకు పాల్పడుతున్నట్టు అదికారులు అనుమానిస్తున్నారు. గతంలో సూపర్‌స్పెషాలిటీ వార్డులో బ్యాటరీలు దొంగలించబడినట్టు తెలుస్తుంది. దీనిని ఆసుపత్రి యాజమన్యాం అంత సీరియస్‌గా తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. వారం రోజుల క్రితం తాజాగా అత్యంత క్రిటికల్ కేర్ రోగులకు వైద్యం అందించే సిఎస్ఆర్ భవనంలోని క్రింది అంతస్తులో రోగులకు ఆక్సిజన్ అందించే బ్రాస్ పైపులైన్లు కత్తిరించి దొంగిలించినట్టు యాజమాన్యం గుర్తించింది. సుమారు లక్షన్నర విలువ చేసే బ్రాస్ మెటీరియల్ పైపులు పోయినట్టు అదికారులు గుర్తించారు. సిఎస్ఆర్ భవనంలోని కింది అంతస్తులో జరిగిన ఈ దొంగతనం ఇంటి దొంగల పనిగా సిఎస్ఎస్‌డి విభాగం ఉద్యోగులు గుర్తించినట్టు తెలుస్తుంది. సుమారు వారం రోజుల క్రితం సిఎస్ఆర్ భవనంలో అర్ధరాత్రి 12.07 గంటలకు శబ్దాలు రావడాన్ని గుర్తించిన సిబ్బంది ఆక్సిజన్ విభాగానికి సమాచారం అందించినట్టు తెలుస్తుంది. ఈ సమాచారంతో ఆక్సిజన్ విభాగం ఉద్యోగులు వెళ్లి తనఖీలు నిర్వహించగా 1.50 లక్షల విలువైన పైపులైన్లు దొంగలపాలయినట్టు, అలాగే మరికొన్ని పైపులు ధ్వంసమైనట్టు గుర్తించారు. దీనిపై కెజిహెచ్ సూపరంటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ సాయిసెక్యూరిటీ సర్వీసెస్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు సెక్యూరిటీ విఫలమైన విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రి నష్టపోయిన నష్టాన్ని కూడా సెక్యూరిటీ సర్వీసెస్ భరించాలని కోరింది. ఆసుపత్రిలో జరుగుతున్న దొంగతనాలకు పూర్తి బాధ్యత సెక్యూరిటీ సర్వీసెస్‌దేనంటూ వారికిచ్చిన తాకీదులో పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కెజిహెచ్ యాజమాన్యం తప్పనిసరిగా పర్యవేక్షణ నిర్వహించాల్సిన అవసరం ఉంది. భవనగర్ వార్డులో రాత్రి 9 గంటల నుంచి మరునాడు ఉదయం 9 గంటల వరకు ప్రభుత్వ వైద్యులు ఉండరు. అలాగే ఆసుపత్రిలో రాత్రివేళల్లో జరిగే దొంగతనాలకు అడ్డూ అదుపులేకుండా పోతుంది. ఇలా ఆసుపత్రిలో జరిగే అనేక ఇబ్బందులకు అదికారగణం నిర్లక్ష్యమే కారణంగా ఆసుపత్రి వర్గాలే చెబుతున్నారు. సెక్యూరిటీ విభాగానికి అదిపతులుగా ఉన్న వారు పర్యవేక్షణా లోపం కూడా ఇటువంటి తప్పిదాలకు కారణమవుతున్నట్టు వైద్యులే స్వయంగా చెబుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పులు తీసుకురావాల్సిన బాధ్యత సూపరంటెండెంట్‌పై ఉంది. ఇప్పటికైనా వైద్యాదికారులు పూర్తి బాధ్యతతో వ్యవహారించి రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ, ఆసుపత్రి ఆస్థులను పరిరక్షించాల్సిన అవసరం ఉంది.

## గెలాక్సీ ఎఫ్ 155జిని ఆవిష్కరించిన శాంసంగ్

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద ఎల క్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ 15.5 జిని ఆవిష్కరించినట్లు వెల్లడించింది. ఇది వినియోగదారులకు దాని ముందు తరుపు ఫోన్స్ తో పొలిస్తే ప్రత్యేకంగా ఉండటంతో పాటుగా తమ సెగ్మెంట్ కు మాత్రమే పరిమితమైన అనేక ఫీచర్లతో అత్యుత్తమ స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. గెలాక్సీ ఎఫ్ 15.5జి తమ విభాగం లో అత్యుత్తమమైన 6000ఎంఏహెచ్ బ్యాటరీ ఇతర ఫీచర్స్ లో ఈ సెగ్మెంట్ లో మాత్రమే కనపించే ఎస్ ఆమో ఎల్ఈడి డిస్ ప్లే నాలుగు తరాల ఆండ్రాయిడ్ ఆప్‌గ్రేడ్‌లు ఐదేళ్ల సెక్యూరిటీ ఆప్‌డేట్‌లతో పాటు వినియోగదారులు రాబోయే సంవత్సరాల్లో తాజా ఫీచర్లు మెరుగైన భద్రతను ఆస్వాదించగలరని నిర్ధారిస్తుంది. మా మొదటి 2024 గెలాక్సీ ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎఫ్ 15 5 జి తో శక్తివంతమైన పరికరాల ద్వారా మా కస్టమరల్‌లు జీవితాలను శక్తివంతం చేస్తామనే మా నిబద్ధతను మేము నొక్కిచెబుతున్నాము. ఆవిష్కరణ పట్ల మా అంచండలమైన అంకితభావాన్ని వెల్లడిస్తుంది. వినియోగదారులు తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శిండానికి వీలు కల్పిస్తుంది అని శాంసంగళ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య బబ్బర్ అన్నారు.





**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
ఆశీల్‌మెట్ట బ్రాంచ్, 4వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత కొరకు నోటీసు**
(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : మెస్సర్స్ సాయి ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి కోరాడ మహాలక్ష్మి, భర్త. కోరాడ అనిల్ కుమార్, 4-60-6/1, 2వ అంతస్తు, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017.

విషయము : మా ఆశీల్‌మెట్ట బ్రాంచ్ నుండి మంజూరు చేయబడిన - ఖాతా నెం.12700050000214

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.12.02.2024** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.18.12.2023** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.51,84,722.01** పై **(అక్షరాల యాభై ఒక్క లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయల ఒక పైసా మాత్రమే)** మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**సెక్యూరిటీ వివరములు**

డ్రై ఫ్రూట్స్ మరియు జనరల్ కిరాణా ఐటమ్స్ యొక్క నిల్వలు హైపోథికేషన్ చేయబడినవి. **విలువ రూ.71,10,693/- తేది.30.09.2023**

తేది : 12.02.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# పోలీసింగ్ ఎక్కడ ..!

## పెడద్రోవలో యువత -విచ్చలవిడిగా క్రికెట్ బెట్టింగ్స్ -గంజాయి జూదాల మత్తులో పడి చిత్తు -సన్మార్గాన్ని విడిచి నేరాల బాట -విశాఖలో ఆందోళన చెందిస్తున్న పరిస్థితులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



యువత బాగుంటే దేశం బాగుంటుంది. యువత ప్రగతిపథంలో దూసుకెళ్తే దేశం అన్ని రంగా ల్లోనూ అగ్రగామిగా నిలబడుతుంది. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా యువతపైనే అని స్వామి వివేకానంద అన్నట్లుగా సమాజ అభ్యుదయానికి యువత సంకల్పం తీసుకోవాలి. కానీ కొంత మంది యువత పెడదోవ పడుతున్నారు. సంకల్పం మరచిపోతున్నారు. గంజాయి, జూదాల మత్తులో తేలి యాడుతూ జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. విశాఖ నగరంలో కొందరు యువతే ఇవే బాటలో పయనిస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్‌ల ఊబిలో కూరుకుపోతున్నారు. మరి కొందరు మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవిస్తూ వివేకం కోల్పోయి మహిళలపై నేరాలకు పాల్పడుతున్నారు. మరి కొం దరైతే రోడ్లని బార్లుగా మార్చుకొని బహిరంగంగా మద్యం సేవిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్పి స్తున్నారు. విశాఖలో ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం పెడ్రోవలో పయనిస్తున్న యువత వేగానికి కళ్లెం వేయలేకపోతున్నారు. కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అయితే యువత ఏకంగా కత్తులతో ప్రజలతో పాటుగా పోలీసులను సైతం బెంబేలెత్తించిన ఘటనలు కూడా లేకపోలేదు.

### విచ్చలవిడిగా క్రికెట్ బెట్టింగ్స్

విశాఖ నగరంలో ఎక్కడికక్కడ విచ్చలవిడిగా క్రికెట్ బెట్టింగ్స్ జరుగుతున్నాయి. పోలీసులు ఎప్పటికప్పుడు దృష్టి సారించినప్పటికీ ప్రయోజనం లేకపోతోంది. ఐపీఎల్ మొదలుకొని వన్డే, టెస్ట్ సీరీస్‌ల వరకు వదిలిపెట్టకుండా బెట్టింగ్స్ నిర్వహిస్తూ జూదం మత్తులో తేలియాడుతున్నారు. దానికి తోడు లక్షలాది రూపాయలు అప్పులలో చిక్కుకుపోతున్నారు. మరికొందరు యువకులు బెట్టింగ్‌ల కోసం చేసిన అప్పులు తల్లిదండ్రులకు తెలియడంతో ఆత్మహత్యా ప్రయత్నాలకు పాల్పడుతూ కన్నవారికి గుండెకోతను మిగుల్చుతున్నారు. ఈ బెట్టింగ్ ఉదంతాలు విశాఖలో ప్రతీ గల్లీగల్లీలో జరుగుతున్న బయటకు పొక్కడం లేదు. క్రికెట్ బెట్టింగ్‌కు యువత బానిసలు కాకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### రోడ్లపైనే పబ్జీ తరహా గేమ్స్ ఆడుతూ...

విశాఖ నగరంలో పలు ప్రాంతాల్లో యువత పబ్జీ గేమ్స్, తరహా గేమ్స్ ఆడుతూ పెడదోవ పడుతున్నారు. ప్రధానంగా చదువుకునే వారితో పాటు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న యువత ఈ ఆన్‌లైన్ ఆటలకు అలవాటు పడి అర్ధరాత్రిళ్లు సైతం రోడ్లపైనే తిరుగుతున్నారు. అంతటి ఆగకుండా వచ్చివెళ్లే మహిళలను టీజ్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ వాళ్ళో ఒక దగ్గర చేరి గ్రూపులుగా ఏర్పడి పబ్జీ తరహా ఆటల ముసుగులో రోడ్లపైనే మద్యం, గంజాయి సేవిస్తూ వివేకం కోల్పోయి ఉన్మాదుల్లా ప్రవర్తిస్తున్నారు. నియంత్రించాల్సిన పోలీసులు వారికున్న బలహీనతల నేపథ్యంలోచూసీచూడనట్టుగా వదిలేస్తున్నట్టు ఆరోపణలు లేకపోలేదు.

### పోలీసింగ్ ఎక్కడ..?

విశాఖ నగరంలో విచ్చలవిడిగా యువత గంజాయి, క్రికెట్ బెట్టింగ్స్‌లో జోగుతున్నా నియంత్రించాల్సిన పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం లేచిన మొదలు రాత్రి ఇళ్లకు చేరుకొనే వరకు పోలీసులు విఐపిలకు బందోబస్తు నిర్వహించడంతోనే సరిపోతుందని ఇక పోలీసింగ్ ఎక్కడ చేయగలరని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..రాజధాని కాబోతున్న విశాఖలో యువత గంజాయి,జూదాల మత్తులో తేలియాడుతూ భవిష్యత్‌ను నాశనం చేసుకొంటున్నారు. డే అండ్ నైట్ బీట్స్, విజువల్ పోలీసింగ్ అంటూ హడావిడి చేయడం తప్పా నిజమైన పోలీసింగ్ ఎక్కడ కనపడడం లేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి...

యువత మత్తు పదార్థాలు, జూదాలకు అలవాటుపడి జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారు. నూరేళ్ల జీవితాన్ని మధ్యలోనే చాలిస్తున్నారు. మత్తుకు అలాగే బెట్టింగ్‌లకు అలవాటు పడి అనేక అఘాత్యాలకు పాల్పడుతున్నారు. దీనిపై తల్లిదండ్రులు అప్రమత్తమై పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించకపోతే వారి భవిష్యత్ అంధకారంగా మారుతుంది. పోలీసులు కూడా గంజాయి, జూదాలపై నిఘాపెట్టి నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు భూ కబ్జాలపై ప్రత్యేక స్పందన

## ప్రతీ స్టేషన్లలో ఉదయం 10.30 నుండి 1గంట వరకు ఫిర్యాదులు స్వీకరణ -పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ల్యాండ్ గ్రాబింగ్ నేరాలను నియంత్రించడానికి పోలీస్ కమిషనర్ కంకణం కట్టుకున్నారు. ప్రత్యేకించి భూకబ్జా నేరాలపై దృష్టి సారించారు. ఈ మేరకు నేడు భూ కబ్జాలపై ప్రత్యేక స్పందన నిర్వహించనున్నట్టు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 నుండి 1గంట వరకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక పోలీసు ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచి ఫిర్యాదులను స్వీకరించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే సీపీ రవిశంకర్ నగరవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో భూకబ్జాలకు పాల్పడే భూకబ్జాదారులపై పూర్తి విచారణ జరిపారు. కబ్జాదారులు చేస్తున్న అక్రమాలను గుర్తించారు. భూకబ్జా చర్యలను పరిగణలోనికి తీసుకొని వారిపై పి.డి యాక్ట్ నమోదు, అవసరం బట్టి నగర బహిష్కరణకు సిఫార్సు చేయాలనీ నగర పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. భూకబ్జాదారులు, నకిలీపత్రాలు సృష్టించి మోసం చేసే వాళ్ళు, ప్రభుత్వ భూములు ఆక్రమణ చేయుటకు ప్రయత్నిస్తున్న వారిపై ఫిర్యాదులు కొరకు నగర వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో మంగళవారం ఒక పోలీసు ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచి సమస్యలకు సత్వర పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి, దోషులకు చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకొని, అవసరం బట్టి పి.డి యాక్ట్ నమోదు చేయడం, నగర బహిష్కరణ సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా భూకబ్జాలకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులు, ఇతర రిటైర్డ్ ఉద్యోగులపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. భూకబ్జాలను పూర్తిగా అరికట్టడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ప్రజలు తమ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులను ఇచ్చి సమస్యలు పరిష్కరించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

### 21 పోలీస్ స్టేషన్లలో 21 మంది ఉన్నతాధికారులతో ప్రత్యేక స్పందన...

భూకబ్జాలపై నేడు జరగనున్న ప్రత్యేక స్పందన కొరకు 21 పోలీస్ స్టేషన్లకు 21 మంది ఉన్నతాధికారులను సీపీ రవిశంకర్ నియమించారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌కి జాయింట్ సీపీ, భీమిలి పీఎస్‌కు డిసిపి-1, దువ్వాడ పీఎస్‌కు డిసిపి-2, ఆరిలోవ పీఎస్‌కు డీసీపీ (క్రైమ్స్), ఆనందపురం పీఎస్‌కు ఏడిసిపి(ఎస్.బి), గాజువాక పీఎస్‌కు ఏడిసిపి (ట్రాఫిక్), పెందుర్తి పీఎస్ కు ఏడిసిపి(క్రైమ్స్), ద్వారకా పీఎస్‌కు ఏడిసిపి (అడ్మిన్), న్యూపోర్ట్ పీఎస్‌కు ఎసిపి (ట్రాఫిక్-1), పద్మనాభం పీఎస్‌కు ఎసిపి (నార్త్), గోపాలపట్నం పీఎస్‌కు ఎసిపి (వెస్ట్), కంచరపాలెం పీఎస్‌కు ఎసిపి(క్రైమ్స్), ఎంవిపి పీఎస్‌కు ఎసిపి(ద్వారక), త్రీ టౌన్ పీఎస్‌కు ఎసిపి (సిసిఎస్), ఎయిర్‌పోర్ట్ పీఎస్‌కు ఎసిపి (సిటీఎస్), వన్ టౌన్ పీఎస్‌కు ఎసిపి (ట్రాఫిక్-2), టూటౌన్ పీఎస్‌కు ఎసిపి (టాస్క్ ఫోర్స్), ఫోర్త్ టౌన్ పీఎస్‌కు ఎసిపి (ఈస్ట్), ఎమ్మార్ పేట పీఎస్‌కు ఎసిపి (దిశ), స్టీల్ ప్లాంట్ పీఎస్‌కు ఎసిపి (సౌత్), మల్కాపురం పీఎస్‌కు ఎసిపి (హార్బర్)లు అందుబాటులో ఉండి ఫిర్యాదులను స్వీకరిస్తారు.

# సత్య కళాశాలలో ఉద్యోగ నైపుణ్యాలపై మూడు రోజుల పాటు వర్క్ షాప్

మాధవధార, మార్చి 5, ప్రభాతవార్త




స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగ నైపుణ్యాలపై మూడు రోజుల పాటు వర్క్‌షాప్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌ను మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూం, నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ వర్క్ షాప్‌లో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినులకు నాంది ఫౌండేషన్ ట్రైనర్స్ కె.గౌతమ్ శంకర్, పి.వేణుగోపాల్ మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి రోజుయిన ఈ రోజు బాడీ లాంగ్వేజ్, ప్రొఫెషనల్ గ్రూమింగ్, గోల్ సెట్టింగ్‌లపై శిక్షణ ఇచ్చారు. శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి ఈ పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలను అందిపుచ్చుకో కొలేమని, కనుక నైపుణ్యాలను పెంపొందించుకొని కొనేందుకు ఇటువంటి క్లాసులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎవి సాయి దేవమణి, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.ఉదయ్‌కిరణ్, ఆంగ్ల అధ్యాపకులు కె.పుష్పలత విద్యార్థినులు పాల్గొన్నారు.



విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ సనపల చంద్రమౌళి -మాధవధార, ప్రభాతవార్త

# అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్‌కు ప్రవేశ పరీక్ష

పీఎం పాలెం, మార్చి 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వారి ఆధ్వర్యంలో నడవబడుచున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరమునకు గాను విశాఖపట్నం జిల్లా పరిధిలో గల 3 గురుకులాల్లో, అనకాపల్లి జిల్లా పరిధిలో గల 8 గురుకులాల్లో 5వ తరగతిలో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోనం ఈ నెల 10న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఈ రెండు జిల్లాల గురుకులాల సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు. ఈ రెండు జిల్లాల్లో 5వ తరగతికి 880 సీట్ల కొరకు 3808 విద్యార్థులు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంకు 880 సీట్ల కొరకు 2221 విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఐదో తరగతిలో ప్రవేశం కోనం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ప్రశ్నాపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఐదో తరగతిలో చేరాలనుకొనే వారికి 50 మార్కులకుగాను నాలుగో తరగతి సిలబస్ నుంచి తెలుగు, ఆంగ్లం, గణితం, ఈవిఎస్ నుంచి ప్రశ్నలిస్తారు. ఇంటర్మీడియట్‌లో చేరాలనుకొనే వారికి 10వ తరగతి స్థాయిలో ఉన్న సబ్జెక్ట్స్, లాజికల్ అండ్ రీజనింగ్ నుంచి 100 మార్కులకు ప్రశ్నిపత్రం ఉంటుంది. 5వ తరగతి విద్యార్థులు హెచ్‌టిటిపి://ఏపిజిపిసెట్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ సైట్ ద్వారా, ఇంటర్ విద్యార్థులు హెచ్‌టిటిపి://ఏపిజిపిసెట్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్/ ఇంటర్ సంబంధిత వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోని వారికి కేటాయించిన పరీక్షా కేంద్రానికి మాత్రమే హాజరు కావాలని సూచించారు. హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్ చేయడంలో ఇబ్బందులు ఎదురైన విద్యార్థులు వారు ఆన్లైన్ అప్లికేషనులో పొందుపరచిన పరీక్షా కేంద్రానికి ముందుగా వెళ్లి నామినల్ రోల్స్‌లో వారి, పేర్లను సరిచూసుకోని పరీక్షకు సరియైన సమయానికి హాజరుకావలెను. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా యంత్రాంగం వారి సహకారంతో పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, పోలీస్ భద్రతా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు, బ్లూ లేదా బ్లాకు బాల్ పాయింట్ పెన్ తీనుకురావాలన్నారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 0891-2799641, నంబర్‌ను సంప్రదించాలని ఎస్.రూపవతి, జిల్లా సమన్వయాధికారి, ఆం.ప్ర. సాం.సంక్షేమ గురుకుల కళాశాలలు, విశాఖపట్టణం తెలిపారు.

# బాల్య వివాహాలపై అవగహన

మాధవధార, మార్చి 5, ప్రభాతవార్త



జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ అంగన్వాడీ, సచివాలయం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ముఖా పాఠశాలలో విద్యార్థినిలకు మంగళవారం బాల్య వివాహలపై అవగహన కల్పించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు చట్టాలపై అవగహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కౌమార దశలో బాలికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సచివాలయం ఎంఎస్ కే.వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్ మౌలాబీబీ, ఏఎన్ఎం శ్రవంతి, ఆశా వర్కర్ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి : పనులు పరిశీలిస్తున్న ధర్మశ్రీ

చోడవరం,మార్చి 5, ప్రభాతవార్త



శివారు ప్రాంతాల్లో సైతం రహదారి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావికమతం మండలంలో ఏడు కోట్ల రూపాయల నాబార్డ్ నిధులుతో నిర్మిస్తున్న రహదారి పనులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి పనులు మరింత వేగవంతం చేయాలని గుత్తిదారుకు సూచించారు. మండలంలోని చినపాచీల నుంచి వయా కొట్టిన పల్లి, పాత కోట్నాపల్లి, అర్జాపురం మీదుగా బియన్ రోడ్డుకు ఈ రహదారి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే చోడవరం నియోజకవర్గంలో కోట్ల రూపాయలు వ్యయంతో అనేక చోట్ల రహదారులు నిర్మించి రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం జరిగిందని చెప్పారు. ఏడు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ రహదారి పనులు చురుకుగా సాగుతున్నాయని వీలైనంత త్వరలో పనులు పూర్తయి విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రోడ్డు పరిశీలించిన వారిలో ఎమ్మెల్యేతో పాటు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్క మహాలక్ష్మి నాయుడు, ఎంపీపీ రాజు, కంచిపాటి జగ్గారావు, ఎంపిటిసి శ్రీనివాస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రావికమతం మండలంలో వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు

## టిడిపి జనసేన నుంచి మరో 40 కుటుంబాల చేరిక -ధర్మశ్రీ నాయకత్వాన్ని కోరుతున్న నియోజకవర్గ ప్రజలు

చోడవరం, మార్చి 5, ప్రభాతవార్త



ఎన్నికలు సమీపిస్తున్న వేళ చోడవరం నియోజకవర్గంలో టిడిపి జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి వలసలు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ నాయకత్వంపై వారంతా విశ్వాసం ప్రకటిస్తూ వైసీపీలో తాజాగా రావికమతం మండలంలో మరో నలభై కుటుంబాలు సోమవారం ధర్మశ్రీ సమక్షంలో వైసీపీలో చేరారు. కొట్నపల్లి గ్రామం నుంచి టీడీపి జనసేన పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరినవారిలో అచ్చమ్మ, అప్పారావు, కొనతల అర్జున, అప్పలకొండ, పార్వతమ్మ, తదితర 40 మంది కుటుంబ సభ్యుల టీడీపి జనసేన పార్టీ నుంచి చేరడంతో వారిని వైఎస్సార్‌సీపీ పార్టీ లోకి ఆహ్వానించి శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి అభినందించారు. రానున్న ఎన్నికల్లో మీరంతా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. తద్వారా మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందగలదని చెప్పారు. సందర్భంగా వారంతా ధర్మశ్రీ నాయకత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు. గర్భంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలి

## బూత్ స్థాయి నుంచి కృషి ప్రారంభించాలి -మేము సిద్ధం సమావేశంలో ఎమ్మెల్యే పిలుపు

చోడవరం, మార్చి 4, ప్రభాతవార్త



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి కార్యకర్తలందరూ సిద్ధం కావాలని బూత్ స్థాయి నుంచి కృషి ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. సోమవారం బుచ్చయ్య పేటలో ఏర్పాటుచేసిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న అయన కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో చోడవరం నియోజవర్గ పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు కూడా పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ మరో 40 రోజుల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో వారికి సంబంధించిన ఓటర్ల జాబితాను పరిశీలించి ఇంకా ఏమైనా చేర్పులు మార్పులు ఉంటే సంబంధిత బిఎల్ఓకు తెలపాలన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ దొంగ ఓట్లు ఏమైనా ఉంటే తొలగించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. మన బంధువులు మిత్రులు, స్నేహితులు వివిధ పనులు రిత్యా ఉద్యోగరీత్యా మన ప్రాంతానికి దూరంగా ఉన్నవారు ఎవరో గుర్తించి వారందరినీ కూడా ఎన్నికలు నాటికి మన గ్రామానికి వచ్చి వైఎస్ఆర్సిపికి సంపూర్ణ మద్దతు తెలియజేసే విధంగా వారిని సిద్ధం చేయాలని కోరారు. ప్రజల స్థితిగతులు మార్చాలి అన్న తలంపుతో, వారి జీవన ప్రమాణాలు పెంచాలి అన్న తపనతో మన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అసలైన నాయ కులు ఎవ్వరైనా ప్రజల కోసం పనిచేస్తారు. వారి సంక్షేమం కోసం పరితపిస్తారు. లక్ష్యం వైపు నడిపిస్తారు. ఇవన్నీ సీఎం జగన్‌కు పుష్కలంగా ఉన్నాయి. మొదట్లో సీఎం జగన్ చేసిన పాలనాపర సంస్కరణలు వ్యతి రేకించారు. నేడు వాటి ప్రతిఫలలు కనిపిస్తున్నప్పుడు హర్షిస్తున్నారన్నారు. గతంలో ఎక్కడికైనా, ఏ పని మీద వెళ్లినా లంచాలు ఉండేవి. ఇప్పుడు అలాంటివి పూర్తిగా కనుమరుగయ్యాయని, కులం, మతం, ప్రాంతం అన్నవి చూడకుండా అర్హులయిన వారికి అన్ని పథకాలూ అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం చేపట్టినట్లయితే మరింత అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుతాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తీసుకువచ్చిన మార్పులు గురించి సంస్కరణలు గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీ అబద్ధపు హామీలను నమ్మవద్దన్నారు. ఇలాంటి విషయాలన్నీ కూడా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో మీ బూతుల్లో ప్రతి ఓటర్ని కలిసి పూర్తిస్థాయిలో వివరించవలసిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా సరే మేము సిద్ధం మా బూతు సిద్ధం అనే రీతిలో క్యాడర్ అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్యనేతలు హాజరయ్యారు.

# జాతీయస్థాయి పోటీల్లో మెరిసిన చోడవరం క్రీడాకారులు

చోడవరం, మార్చి 5, ప్రభాతవార్త




ఈనెల రెండు మూడు నాలుగు తారీకుల్లో బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లాలో జరిగినటువంటి జాతీయ స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీలలో స్థానిక చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు పాల్గొని పతకాల సాధించారు. పతకాలు సాధించిన వారిలో జి.యుగంధర్ 60 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, కే.మణికంఠ 75 కేజీల విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించారు. విజేతలను ఆంధ్రప్రదేశ్ బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కిలాని గణేష్, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ చోడవరం ప్రజలు అభినందించారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి : జేసి భావన

## మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన జేసి భావన

పాడేరు, మార్చి5,ప్రభాతవార్త



ప్రతి ఓటరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్ పిలుపునిచ్చారు. చింతపల్లి మండలంలోని 16 పోలింగ్ కేంద్రాలను జేసి పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల ఫరిధిలో గల ప్రజలతో మాటాడి ప్రతి ఓటరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆయా పోలింగ్ కేందాలకు ఎన్నికల నిబంధనల మేరకు కనీస సౌకర్యాలు ఉన్నదీ లేనిదీ పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా మావోఇస్టు ప్రభావిత ప్రాంతాలైన బలపం, రాళ్ళ గెడ్డ, అన్నవరం, తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి భావన మాట్లాడుతూ ఓటర్లను ఓటు హక్కు గూర్చి చైతన్య పరచాలని, ప్రతి గ్రామంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలైన విద్యుత్, తాగునీరు, వికలాంగులకు అనువుగా ర్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చింతపల్లి ఎన్నికల ఉప తహశీల్దార్, రాజ్ కుమార్, సెక్టోరల్ అధికారులు, రూట్, జోనల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

## గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలి -దారకొండ ఆరోగ్య కేంద్రంలో నెలకు 30 నుంచి 50 సుఖప్రసవాలు జరగడం అభినందనీయం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమీల్ భాష

గూడెంకొత్తవీధి, మార్చి 5 ప్రభాతవార్త



గర్భిణీలు విధిగా ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, ప్రసవ సమయానికి వారం రోజులు ముందుగానే ఆసుపత్రిలో చేరాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమీల్ భాష అన్నారు. మంగళవారం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఓపి, ప్రసవాల రిజిస్టర్‌ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు తరచూ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. 9 నెలల కాలంలో ఒకసారైనా అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలని సూచించారు. ప్రసవ సమయానికి వారం రోజులకు ముందుగా వైద్య ఆరోగ్య కేంద్రాలలో చేరాలన్నారు. గృహాల్లో ప్రసవం పొందడం మంచిది కాదన్నారు. దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గరిష్టంగా నెలకు 30 నుంచి 50 ప్రసవాలు జరుగుతుండడంపై వైద్యాధికారి డీకే హిమబిందుని అభినందించారు. అలాగే జిల్లాలో ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 100శాతం చుక్కల మందు పంపిణీ చేశామన్నారు. ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గృహాల వద్దకు వచ్చి చుక్కల మందు పంపిణీ చేయడం జరుగుతుందని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### దారకొండలో స్కానింగ్ కేంద్రం....

దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేసేందుకు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమీల్ భాషా తెలిపారు. సీలేరు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీలను అల్ట్రా సౌండ్ స్కానింగ్ కోసం చింతపల్లి తీసుకుని వెళ్లాల్సి వస్తుందని, దీంతో గర్భిణులకు ప్రయాణ భారం పెరిగిపోయిందని గుర్తించిన పిఓ దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ త్వరలో మంజూరు చేయనున్నారన్నారు. రానున్న రోజుల్లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ దారకొండ పిహెచ్‌లోనే జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేంపాడు హైస్కూల్లో యోగా శిక్షణ

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం నుంచి యోగా శిక్షణా తరగతులను ప్రారంభించారు. హెచ్ఎం నర్సింగరావు, పీఈటీ రాంకుమార్, వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయకుమార్ ఆధ్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యోగా శిక్షకుడు దవరసింగి రాంబాబు పిల్లలకు పలు ఆసనాలు, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు.

# ప్రతీరోజూ పర్యవేక్షణ చేస్తా : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్నతరుణంలో మండలంలో అన్ని పాఠశాలల్లో పదవతరగతి ఫలితాల్లో విజయఢంకా మ్రోగించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం గం 5.30లకు వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్న అదనపుతరగతులను నరేష్ పర్యవేక్షించారు. హెచ్.ఎం.నరశింగరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ఆహ్లాదకరమైన వాతావరణంలో చదివిస్తుండడం చూసి వారిని అభినందించారు. నేరుగా ఎం.ఈ.వో. నరేష్ విద్యార్థులతో మాట్లాడి చదువుతున్న అంశాలపై నలుగురు విద్యార్థులను పలు ప్రశ్నలు వేయగా వెంటనే సమాధానాలను తెలిపారు. 500 మార్కులను దాటి ఎంతమంది తెచ్చుకుంటారని అడుగగా మొత్తం విద్యార్థులు చేతులెత్తడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అందరూ అదే ఆత్మ విశ్వాసంతో చదివి మంచి మార్కులను సాధించాలన్నారు. పరీక్షలు పూర్తయ్యేవరకు ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని, సాత్విక ఆహారమే తీసుకోవాలని అన్నారు. పరీక్షలు పూర్తయ్యేదాకా టీవీలకు దూరంగా ఉండాలన్నారు. తాను ప్రతీరోజూ ఒక పాఠశాల చొప్పున అదనపుతరగతులను పరిశీలిస్తానన్నారు. అవసరమైతే తానూ రాత్రి వేళ ఒక పాఠశాలను సందర్శించి దగ్గర ఉండి చదివించే కార్యక్రమం చేయాలని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు నాయక్ తదితరులు ఉన్నారు.

# అదీప్ రాజును సత్కరించిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్‌ను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నక్కపల్లిలో మంగళవారం సత్కరించారు కాకినాడ జిల్లా పర్యటనకు వెళ్తున్న ఆయన కొద్ది సమయం స్థానిక పార్టీ కార్యాలయం దగ్గర ఆగడంతో పార్టీ కార్యక్రమాలపై పలు విషయాలు మాట్లాడిన అనంతరం అదీప్ రాజును సత్కరించారు. ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, ఉప సర్పంచ్ వీసంరాజు, వార్డు సభ్యులు కొలనాటి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, కర్రీ నానాజీ తదితరులు ఉన్నారు.



# డివిఎస్ఎన్ రాజును సత్కరించిన డా.బంగారయ్య

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజును ప్రజా వైద్యులు పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా నాయకులు డా.బంగారయ్య మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

# రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఎమ్మెల్యే కంబాల జోగులను సత్కరించిన సీరం

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదం గురై కోలుకున్న అనంతరం మండల పార్టీ వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు గొల్ల బాబు రావు, నియోజకవర్గం సమన్వయ కర్త, శాసన సభ్యులు కంబాల జోగులను సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఎమ్మెల్యే గొల్ల బాబురావు పార్టీ కోసం కష్టపడి ఇప్పటినుంచి ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మండల నాయకులు లోడగల చంద్రరావు, జనపరెడ్డి శేషారత్నం, సూరకాసుల గోవిందు, గొర్ల బాబురావు, నాగప్పలరాజు, యలమంచిలి తాతబాబు, మెరుగు కొర్లయ్య, దేవర సత్తిబాబు, గండేపల్లి ప్రకాష్ తదితరులు ఉన్నారు.



## పదోతరగతి ఫలితాల్లో మండలంలో ప్రధమస్థానం సాదించాలి : ప్రధానోపాధ్యాయులు రాజు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



పదోతరగతి ఫలితాల్లో మండలంలో ప్రధమస్థానం సాదించాలని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజు అన్నారు. మంగళవారం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ విద్యాకమిటీ ఛైర్మన్ఆవురుపల్లి చక్రవేణి అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా యంఇఓ.2 సూరయ్యరెడ్డి మాట్లాడుతూ పరీక్షలు వ్రాసే సమయంలో ఒత్తిడి గురికావద్దని అన్నారు. సులభతరంగా ఉన్న ప్రశ్నలకు జవాబులను ముందు వ్రాయడం వలన సమయం సద్వినియోగం అవుతుందన్నారు. జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ మాట్లాడుతూ పదోతరగతి ఫలితాలు జెడ్డంగి ఉన్నత పాఠశాల ప్రధమస్థానాన్ని సాదించిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులకు పదోతరగతి మార్కులు ఒక ప్రామాణికమని శైలజ సూచించారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులు పదోతరగతి విద్యార్థులకు పరీక్షలను వ్రాసేందుకు ఏర్పాటు చేసిన పెన్నులు, అట్టలను యంఇఓ..2, హెచ్ఎం, విద్యాకమిటీ ఛైర్మన్‌లు పంపిణీ చేసారు. విద్యాకమిటీ ఛైర్మన్ చక్రవేణి మాట్లాడుతూ మీఫలితాలు బావితరాలకు ఒకస్ఫూర్తిగా ఉండేలా పట్టుదలతో చదవాలన్నారు. ఆత్మీయవిందు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో హెచ్ఎం రాజు, విద్యాకమిటీ ఛైర్మన్ ఆవురుపల్లి చక్రవేణి, యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి, ఆశ్రమ స్కూల్ హెచ్ఎం వారాతి శైలజ, సిఆర్పీ చవల సతీష్, జెడ్డంగి హైస్కూల్ ఉపాద్యాయులు జె.చిన్నారావు, సిహెచ్.దేవుడమ్మ, సత్యనారాయణ, సింహాద్రిరావు, పద్మావతి, వసంత, బుల్లబ్బాయి, ఎమీయా, ప్రశాంత్, భగవాన్‌మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూడండి

**సిఐ సన్యాసినాయుడు పోలీస్‌స్టేషన్‌లో మండలస్థాయి అధికారులు ఉత్సవ ఏర్పాట్లపై సమావేశం**

**శాంతిభద్రతల సమస్య రాకుండా ఉత్సవాలు జరుపుకోవాలి : మండల తహాశీల్ధారు సత్యనారాయణ**



రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త

ఈనెల 8 తేదీ నుండి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలనిఅల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు జెడ్డంగి శివాలయ ఉత్సవ కమిటీకి సూచించారు. మంగళవారం జెడ్డంగి శివాలయ ప్రాంగణం, రహదారి, స్నాన ఘట్టాలను సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు పరిశీలించారు. ఉత్సవాల్లో ఎంతమం ది భక్తులు పూజలకు వస్తారనే వివరాలను కమిటీని అడిగి తెలుసుకు న్నారు. మొదటిరోజు ఊరేగింపు ప్రారంబం నుండి ముగింపు వరకూ ఏర్పాట్లు అడగటం జరిగింది .వాహనా లు నిలుపు స్థలం వద్ద ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని, పోలీసు లకు కమిటీ వారు సహకారం కావాలని అన్నారు. స్నానఘట్టాలు వద్ద మహిళలకు తాత్కాలికంగా బాత్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని సిఐ అన్నారు. ఉత్సవాల్లో గొడవలు, అల్లర్లుకు అవకాశం లేకుండా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు, అన్నదానం, వైద్యశిబిరాలను వివరాలను కమిటీ పెద్ధలు సిఐకు వివరించారు. గ్రామస్థులు అందరూ ఒక పండుగలాకలిసికట్టుగా ఉత్సవాలను చేసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, కమిటీ పెద్ధలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, శింగిరెడ్డి రవి, గణజాల తాతారావు, దొంగర శ్రీనివాస్, వాశంశెట్టి గంగాధర్, శింగిరెడ్డి సురేష్, అడపా వరప్రసాద్ (పండు), కురుముళ్ళ వెంకటరమణ, గణజాల కాసుబాబు, అడపారాజా, అడపా సాయి, కంతపురెడ్డి వీరబాబు, హెడ్‌కానిస్టేబుల్ మధన్, కానిస్టేబుల్‌ప్రసాద్‌రెడ్డి, హోంగార్డు అప్పారావు పాల్గొన్నారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో మండలస్థాయి అధికారులు ఉత్సవ ఏర్పాట్లపై సమావేశంమంగళవారం సాయంత్రం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో మండల తహాశీల్ధారు, యంపిడిఓ, వైద్యశాఖ, పంచాయతీ అధికారులు కలిసి జెడ్డంగి మహాశివరాత్రి ఉత్సవకమిటీతో ఎస్ఐ టి.రఘునాధరావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహాశీల్ధారు సత్యనారాయణ మాట్లాడుతూ శాంతిభద్రతల సమస్య లేకుండా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. .త్రాగునీరు, పారిశుద్యంపై యంపిడిఓ మాట్లాడుతూ చెత్త లేకుండా తగుజాగ్రత్తలను పాటించాలన్నారు. ఊరేగింపు, ఉత్సవాలు, అన్నదాన ఏర్పాట్లను మండలస్థాయి అధికారులు కమిటీని అడిగి తెలుసుకున్నారు. వైద్యశిబికాలను నిర్వహణపై డా.యామినిప్రియ వెల్లడించారు.అ గ్నిమాపక శాఖ వివరాలను మండలస్థాయి అధికారులు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు సత్యనారాయణ, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, వైద్యాదికారిణి డా. యామినిప్రియ, ఎస్ఐ టి.రఘునాధరావు, కమిటీ సభ్యులు కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, దొంగర శ్రీనివాస్, వాశంశెట్టి గంగాధర్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, అంకం రవికుమార్, హెల్త్‌అసిస్టెంట్ కంచెం శ్యామూల్ పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలకు నలుగురు గైర్హాజర్ : పోలీసులు తనిఖీలు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఎ.పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో మంగళవారం జరిగిన ఇంటర్ రెండో సంవత్సర ఇంగ్లీషు పరీక్షకు నలుగురు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ సలోమి తెలిపారు. జనరల్ 274 మందికి 270 మంది హాజరయ్యారని అన్నారు. ఒకేషనల్ ఏడుగురు హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షాకేంద్రాన్ని రాజవొమ్మంగి అడిషినల్ ఎస్ఐ జానకిరామ్ తనిఖీలు చేసారన్నారు.11.20ని. నుండి 12 గంటల వరకు పరీక్షకేంద్ర ప్రాంగణంలో పోలీసులు ఉన్నట్లు సలోమి తెలిపారు.

## 12న చికిలింతలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో ఈనెల 12 తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందనివెల్లడించింది పిహెచ్సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారు ఈ వైద్యశిబిరానికి వచ్చి వైద్యసేవలను పొందాలని డా.నాగార్జున అన్నారు. హెచ్బి, బిపి, సుగర్, మలేరియా, డెంగ్యూ, ఇసిజి అన్ని రకాల వైద్యపరీక్షలనుఉచితంగా చేయడం జరుగుతుందని డా.యామిని ప్రియ తెలిపారు.

## 380 మందికి సికెల్‌సెల్ ఎనీమియా రక్తపరీక్షలు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత సబ్‌సెంటర్ పరిధిలో గల ఏడు గ్రామల్లో 380 మందికి సికెల్ సెల్ ఎనీమియానిర్ధారణకు రక్తపరీక్షలను చేసినట్టు యం.యల్.హెచ్.పి. మురళి తెలిపారు. మంగళవారం 20 మందికి ఈపరీక్షలను చేసారు. 0సం.నుండి 40సం.లోపు వారికి జరిపే ఈపరీక్షల్లో పాజిటివ్ అని నిర్థారణ అయ్యితే వారికి ప్రత్యేక టీమ్ వచ్చి మరలా పరీక్షలను చేయడం జరుగుతుందని మురళి తెలిపారు. 800 కిట్లు పరీక్షలకు సిద్దంగా ఉన్నట్లు ఎఎన్ఎమ్ సింహాద్రి అన్నారు. ఈసబ్‌సెంటర్ పరిధిలో 2,700 జనాభా ఉన్నారని మురళి వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కొండ్ల రాజబాబు, ఎఎన్ఎమ్ సింహాద్రి, ఆశవర్కర్లు జనుమూరి సత్యవేణి, కాంతం పాల్గొన్నారు. రాజవొమ్మంగి పంచాయతీ బోరుసుపల్లి జిపియస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కలింకోట సత్యనారాయణ అధ్యక్షతన 18 మంది విద్యార్థులు సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలను నిర్వహించారు. యం.యల్.హెచ్.పి. రామారావు రక్తపరీక్షలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం. సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ నానిబాబు, సాగిన లక్ష్మయ్య, ఆశవర్కర్లు పి.రామయమ్మ, అంగన్‌వాడీవర్కరు పప్పుల లక్ష్మి పాల్గొన్నారు.

## మూడు రోజులు పాటు మహాశివరాత్రి ఉత్సవాలు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు కొండ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ గంగావారాహి మూకేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి రోజులు నుండి మూడు రోజులు పాటు ప్రతీ రోజు శివాభిషేక్త పూజ, సామూహిక కుంకుమార్చన, సామూహిక శివ అష్టోత్తర పూజలు, మూడు రోజులు అన్నదానం, భజనలు, కోలాటంను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. 8తేదీ రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో అభిషేకాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ వెల్లడించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కోసూరి బాలిరెడ్డి, సడేల వెంకటేశ్వర్లు, చలుమద్ది వీరబాబు, పోతూరి నాగరాజు, పీరు భద్రరావు, వాద్యమెంబర్లు పోతూరి వేదేశ్వరి, మూకరి రాంబాబు పాల్గొన్నారు. ఆలయం వద్ద అన్నదానం చేసే వారు కమిటీ వారిని సంప్రదించాలన్నారు.

## దాకరాయి ఫ్యామిలీ డాక్టరులో 32 మంది రోగులకు వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం పంచాయతీ దాకరాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 32 మంది రోగులకు రాజవొమ్మంగి పిహెచ్సి డా.యం. నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు.ఎండలు రోజురోజుకూ పెరుగు తున్న రీత్యా అత్యవసరమైతేనే బయటకు ఎండ నుండి జాగ్రత్తలు పాటిస్తూ వెళ్ళాలని డా.నాగార్జున అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, హెచ్‌వి లోసుల లక్ష్మమ్మ, యం.యల్.హెచ్.పి దేవి, ఎఎన్ఎమ్ జి.సత్యవతి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పి.సత్యవతి, పి.నూకరత్నం, ,అంగన్‌వాడీవర్కరు టి.సుబ్బలక్ష్మిపాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై కూడా దృష్టి సారించాలి : సిఆర్పీ కె.ఆదినారాయణరెడ్డి

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో బాటు ఆరోగ్య భద్రతలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలని రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ కాంప్లెక్స్ సిఆర్పీ కొప్పిలి ఆదినారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం వాతంగి పంచాయతీ కొమరాపురం యంపిపిపాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. మద్యాహ్న బోజన తయారీని చూసారు. విద్యార్థులుతో మాట్లాడుతూ ఆహారాన్ని తీసుకోవడానికి ముందు చేతులను పరిశుభ్రంగాకడుక్కోవాలన్నారు. కాలకృత్యాలు తరువాత కూడా వ్యక్తిగత శుభ్రతను నిర్వహించడం వలన చర్మవ్యాధులు, అనారోగ్య సమస్యలు దరిచేరవని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు బుటారి చంటిబాబు, రెడ్డి అమ్మాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలాల్లో అడవిరాజులుబాబు పండుగల సందడి

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని ప్రాంతాల్లో ఉన్న పొలాల్లో మంగళవారం అడవిరాజులుబాబు పండుగ సందడిగా సాగింది. మహాశివరాత్రి ముందు జరిగే ఈఅడవిరాజులు పండుగలను ప్రతీ మంగళవారం, ఆదివారం చేస్తారు. అడవిలో నిత్యం జీవించే మాకు మీతోడ్పాటునుకావాలని అడవి రాజులను పూజలు చేసి మొక్కులను తీర్చుకుంటారు. పొలాల్లో ఒక చెట్టు వద్ద వెదురు బాణాలు, పసుపు, కుంకుమ, అత్తెసరు (పప్పు, అన్నం), కల్లు పెట్టి కొబ్బరికాయలను కొట్టి పూజలను చేసారు. ఆచెట్టు వద్ధకు మహిళలు ఎవ్వరూ వెళ్ళరు. అనంతరం అక్కడ పొలంలో ఆగ్రామస్థులు అందరూ బోజనాలను చేస్తారు. మంగళవారం ఆఖరు రోజు అంటూ ప్రతీ చోట పండుగలు జరిగాయి.

## ఏజెన్సీలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక సదుపాయాలపై ఆరా విద్యార్థులకు పాఠ్యాంశాన్ని బోధించిన కలెక్టర్**

చింతూరు డిశంబర్ 05ప్రభాతవార్త



చింతూరు మండలంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ యం. విజయసునిత మంగళవారం పరిశీలించారు.అందులో భాగంగా పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయా లను పరిశీలించి పాఠశాలలోని విద్యార్ధిని ,విద్యార్థులు పాఠ్యాంశాల పఠనం ఏ స్ధాయిలో ఉందో ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్దులతో మాట్లాడి అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు.తులసిపాక ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా మరిన జిల్లా కలెక్టర్ మన విశ్వం ,దానిలో గ్రహాలు వాటి ప్రాముఖ్యతలను క్లుప్తంగా విద్యార్దులకు వివరించారు.బియల్ఓ,సెక్టర్ ఆఫీసర్ విధుల గురించి అధికారులను అడిగితెల్సుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో పోలింగ్ బూతుల ఏర్పాటు,అక్కడి మౌళిక వసతులు తదితర అంశాలను పరిశీలించటానికి ఆమె మంగళవారం ఉదయం చింతూరు మండలం లోని తులసిపాక ఆశ్రమ పాఠశాలను మొదట పరిశీలించారు.చింతూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బూతులను పరిశీలించి రెవెన్యూ,పోలీసు అధికారులను పలు విషయాలను అడిగితెల్సుకొని పలు సూచనలు చేశారు.చట్టి యూపియస్ పాఠశాల,ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉన్న చిడుమూరు యూపియస్ పాఠశాలలో పోలింగ్ బూతులను పరిశీలించారు.ఈ పర్యటనలో ఆమె వెంట చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,చింతూరు యంపిడివో రవికుమార్,తాశీల్దార్ యండి నజీముల్లాషా ,చింతూరు యస్.ఐ.శ్రీనివాస్,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## చింతూరు లారీ యూనియన్‌కు టిడిపి-బిజేపి-సిపిఎం మద్దతు

**స్ధానిక లారీ యజమానులకు పని కల్పించాలని డిమాండ్**

చింతూరు డిశంబర్ 05ప్రభాతవార్త



తమ పొట్టలు కొట్టవద్దంటూ చింతూరు లారీ యూనియన్ ఆధ్వర్యంలో చింతూరు అటవి కలపడిపో వద్ద చేపట్టిన ఆందోళన రెండవ రోజుకు చేరింది.స్ధానికంగా ఉన్న లారీలకు కిరాయిలు ఇవ్వకుండా బయట లారీలకు కిరాయిలు కల్పించటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని,తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని,ప్రవేటు ఏజెంట్ల దందాను అరికట్టాలని డిమాండు చేశారు.లారీ యూనియన్ చేపట్టిన ఆందోళనకు చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,సాల్మన్‌రాజు,యం.వెంకటేశ్వరరావు,చినముత్తయ్య,తమ్మయ్య,సిఐటియు నాయకులు పల్లపు వెంకట్,బిజేపి నాయకులు చిట్టిబాబు మద్దతుగా నిలిచారు.అండగా నిలిచిన భద్రాచలం లారీ యూనియన్:చింతూరు లారీ యూనియన్‌కు పనిలేకుండా బయట లారీలకు చింతూరు డిపోలోని ఏజెంట్లు అధికారులు అవకాశాన్ని కల్పించడాన్ని భద్రాచలం లారీ యూనియన్ ఖండించి స్ధానిక యూనియన్ నాయకులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపింది.

## యువత 'అల్లూరి'ని స్పూర్తిగా తీసుకోవాలి!

**పదోతరగతి విద్యార్ధులకు క్షత్రియ సంఘం 'స్టేషనరీ' పంపిణీ**

కొయ్యూరు, మార్చి5, ప్రభాతవార్త



నేటియువత మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జీవితచరిత్రను తెలుసుకుని, అల్లూరిని స్పూర్తిగా తీసు కుని, సమాజోద్ధరణకు తమవంతు కృషి చేయాలని క్షత్రియసంఘం ఉపాధ్యక్షులు సత్యనారాయణరాజు, ట్రెజరరీ నాగేంద్ర రాజు, కార్యదర్శి చక్రపాణిరాజు అన్నారు. మండలకేంద్రంలోని గురుకుల పాఠశాల, కస్తూరిబా, జిటిడబ్ల్యు ఎస్కూలు బాయ్స్1, జిటిడబ్ల్యుఎస్కూలు బాయ్స్2, రాజేంద్రపాలెం బాలికోన్నతపాఠశాల, ప్రభుత్వోన్నతపాఠశాలలకు చెందిన 300మంది పదోతరగతి విద్యార్ధులకు మంగళవారం పరీక్షఅట్టలు, పెన్నులు తదితర స్టేషనరీ సామాగ్రి అందజేసారు. ఈ సంధర్భంగా బాయ్స్2 పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ-అల్లూరిని స్మరించుకుంటూ, ఆయన జీవితచరిత్రను తెలుసుకుంటూ, యువత ఉత్తేజాన్ని పొంది, స్పూర్తిగా తీసుకోవాలన్న సదుద్దేశ్యంతో క్షత్రియసంఘం పేరుతో పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మంపలో అల్లూరి స్మారకమందిరాన్ని సుందరీకరిస్తున్నటు, నడింపాలెంలో గాంగంటందొర, గాంమల్లుదొర వారసులైన 11కుటుంబాలకు పక్కాఇళ్లు నిర్మిస్తున్నట్టు వివరించారు. అల్లూరిసీతారామరాజు ఏఒక్కరి సొంతం కాదని, అందరిసొత్తు అని అభివర్ణించారు. కార్యక్రమంలో క్షత్రియసంఘం సభ్యులు బి.శివరామరాజు, వర్మ, బాయ్స్2 హెచ్ఎం దట్టెంబాలమురళీకృష్ణ. ఉపాధ్యాయులు చంద్రుకృష్ణ, దోసపాటిసత్యవతి. శామ్యూల్‌పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ రైతు జాబితా ప్రదర్శన

**మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి వెల్లడి**

కొయ్యూరు, మార్చి5, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడ, బూదరాళ్ల రైతుభరోసా కేంద్రాల్లో 2023-24 రబీసీజన్‌కు సంభంధించి ఈ-క్రాప్‌లో నమోదుకాబడిన రైతులజాబితాలను మంగళ వారం మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి, వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రదర్శించారు. ఈ విషయమై ఎఒ ఉమాదేవి మాట్లాడుతూ-సంభంధిత రైతులు ఆర్‌బికెలో ప్రదర్శించిన ఈ-క్రాప్ రైతుజాబితా వివరాలను పరిశీలించి తమతమ పేర్లను, ఇతరత్రా వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఇందులో ఏమైనా సవరణలు ఉన్నట్టయితే మర్రివాడ, బూదరాళ్ల రైతుభరోసాకేంద్రాల వ్యవసాయ సహాయకులు ఎండన్న, సతీష్‌లను సంప్రదించాలని ఎఒ ఉమాదేవి వెల్లడించారు.

## నిధులిచ్చి, నిర్మించిన మీరే ప్రారంభించండి..!

**'గిరిజన భవన్ 'ప్రారంభోత్సవానికై ఎంపి మాధవికి ఆహ్వానం**

కొయ్యూరు, మార్చి5, ప్రభాతవార్త



'గిరిజనభవన నిర్మాణానికి నిధులిచ్చిన మీ చేతులమీదుగానే ప్రారంభించండి' అంటూ అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవికి మండల గిరిజనోద్యోగులసంఘంనేతలు ఆహ్వానపత్రిక అందించారు. మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో రూ. 26.25లక్షల పార్లమెంటు నిధులతో గిరిజనభవన్ నిర్మించిన విషయం తెలిసిందే. ఈ భవనాన్ని ఈనెల6న వేడుకలా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడానికి గిరిజనోద్యోగులసంఘనేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రారంభోత్సవానికి మండలంలోని అన్నిరాజకీయపార్టీలనేతలు, ప్రజాసంఘాల నేతలు, అధికారులు ఆహ్వానితులేనంటూ ఇప్పటికే ఉద్యోగసంఘసభ్యులు నర్సిక్రిష్ణ, సురబోయినసత్యారావు, నర్సి పాపారావు, శామ్యూల్‌పడాల్, ఫణీంద్రుడు తదితరులు ప్రకటించగా, మంగళవారం ఉద్యోగసంఘంనేతలు ఒ.సత్యనారాయణ, టి.మల్లేషు, దేవుడు, ఎస్.శ్రావణ్‌కుమార్ తదితరులు వైసిపినేత గొడ్డేటిమహేష్ సమక్షంలో అరకుఎంపి గొడ్డేటిమాధవిని ప్రత్యేకంగా, స్వయంగా కలిసి ఆహ్వానపత్రిక అందించారు.ఇదిలా ఉండగా బుధవారం గిరిజనభవన్ ప్రారంభకార్యక్రమానికి, ప్రత్యేకసమావేశ నిర్వహణకు ఉద్యోగసంఘనేతలతోపాటు వివిధ గిరిజనసంఘాలనేతలు సరుమూర్తిసూరిబాబు, నర్సి కిరణ్, జల్లిరాజుబాబు, కాకరబాలరాజు, దిబ్బారాజుబాబు తదితరులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 'పోషణవాటిక'లకై అంగన్వాడి కేంద్రాలకు నిధులు

**రూ.10వేలు చొప్పన 16సెంటర్లకు మంజూరు : సిడిపిఒ విజయకుమారి**

కొయ్యూరు, మార్చి5, ప్రభాతవార్త



అంగన్వాడికేంద్రాల్లోనే పోషణవాటికలపేరుతో విజిటబుల్‌గార్డెన్‌ల నిర్వహణకుగాను ఒక్కో అంగన్వాడికేంద్రానికి రూ.10వేలు చొప్పున, ప్రాజెక్టుపరిధిలోని 16కేంద్రాలకు నిధులు మంజూరైనట్టు సిడిపిఒ విజయకుమారి తెలిపారు. మంగళవారం ప్రాజెక్టుపరిధిలోని గుమ్మడివానిపాలెం, ధర్మవరం అంగన్వాడ కేంద్రాలను సందర్శించి పోషణవాటిక గార్డెన్‌లను పరిశీలించి, తగుసూచనలు, సలహాలు అందించారు.ఈ సంధర్భంగా సిడిపిఓ విజయకుమారి మాట్లాడుతూ-ఇప్పటికే 16కేంద్రాల కార్యకర్తల అకౌంట్లలో సొమ్ము జమకాబడినట్టు వివరించారు. అంగన్వాడికేంద్రాల పరిధిలోని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలను ప్రకృతి,సహజసిద్ధమైన పౌష్టికాహారం అందించేందుకుగాను ఈ విజిటబుల్‌గార్డెన్‌లు ఎంతో దోహదం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడికార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం హెలిపాడ్ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి





కశింకోట, మార్చి 5, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట లో గల ఎంపీడీఓ ఆఫీస్ వద్ద సీఎం హెలిపాడ్ పనులు రోడ్లు భవనాల శాఖ అధికారులు వేగవంతంగా చేస్తున్నారు.మంగళవారం అనకాపల్లి ఆర్డీవో ఏజీ చిన్నికృష్ణ స్థలాన్ని పరిశీలించారు.కలెక్టర్ రవి పటాన్ శెట్టి సీఎం సభ పనులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈయన వెంట కశింకోట తాసిల్దార్ ఎల్ మధుసూదన్ రావు,రోడ్లు భవనాల శాఖ ఏఈ పైల ప్రసాద్,కశింకోట ఎస్సై కే.రమేష్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## అప్పటి ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరిపై చేసిన ఫిర్యాదుపై సాక్ష్యం ఇవ్వండి

**పాడేరు, చింతపల్లి, అరకు టిడిపి నాయకులకు విజయవాడ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ**

పాడేరు,మార్చి5,ప్రభాతవార్త:



WITNESS SUMMON
(Section 61 Criminal Procedure Code)
C.C. No.33/2023 Cr. No.79/2015 STATION: Chintapalli P.S.
In the Special Court for Trial of Criminal Cases relating to Elected M.Ps. & M.L.As., Vijayawada.
To
L.W.11 - Borra Nagaraju, S/o. Late Lakshmayya, ST Valmiki, T.D.P. Paderu Assembly Constituency In-charge and T.D.P. Thrisabhya Committee Member, Kindangi Village, Paderu Mandal.
Where as your attendance is necessary to give Answer/Evidence the charge against Giddi Eswari, under Sections 505 (1)(b), 506 - II and 124 (A) of I.P.C.
You are hereby required to appear in person before to this Court at 10.30 A.M.
Dated: 15.03.2024.
Given under my hand and seal of the Court, this the 12th day of February, 2024.
CAO, Special Court for Trial of Criminal Cases relating to Elected M.Ps. & M.L.As., Vijayawada.

అప్పటి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అప్పటి వైసిపి పాడేరు ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి అనుచిత వాఖ్యలు చేసారంటూ పాడేరు, చింతపల్లి, అరకులోయ పోలీస్ స్టేషన్‌ల్లో అప్పటి అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పటి ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిపై ఫిర్యాధులు చేసారు.దీంతో ఆయా స్టేషన్ పరిధిల్లో గిడ్డి ఈశ్వరిపై ఐపిసి సెక్షన్ 505,506సెక్షన్లు మరియు 124(ఎ) కింద పోలీసులు కేసులు నమోదు చేసారు.దీంతో అప్పట్లో గిడ్డిఈశ్వరిని అరెస్టు చేయడానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందారు.ఈ కేసుకు సంబందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.2015 సంవత్సరంలో చింతపల్లి కేంద్రంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా అప్పటి ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఆధ్వర్యంలో వైసిపి భారీ భహిరంగ సభనిర్వహించారు.ఈ సభకు అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ బహిరంగ సభలో గిడ్డిఈశ్వరి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసారు.దీంతో అధికార పార్టీ తెలుగుదేశం నాయకులు అప్పటి ఎమ్మెల్యేగిడ్డిఈశ్వరి అనుచిత వ్యాఖ్యలుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాడేరు,చింతపల్లి,అరకు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేసారు.దీంతో అప్పట్లో గిడ్డిఈశ్వరిపై కేసులు నమోదు చేసారు.ఎంపి,ఎమ్మెల్యేలకు సంబందించిన క్రిమినల్ కేసులు విచారణ కోసం విజయవాడలో ప్రత్యేక న్యాయ స్థానం ఏర్పాటు చేసారు. గిడ్డి ఈశ్వరి సంబందించిన ఈ కేసు కూడా అక్కడి న్యాయస్థానంలో ఉంది.అయితే కేసు ట్రైయిల్‌కు రావడంతో గిడ్డి ఈశ్వరిపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదుపై సాక్ష్యం చెప్పడానికి విజయవాడ ప్రత్యేక కోర్టుకు రావాలని ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి సికె గాయత్రిదేవి సమన్లు పంపించారు.మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,అప్పటి త్రీమేన్ కమిటీ సభ్యులు బొర్రా నాగరాజుకు,అలాగే బొడ్డేటి వరలక్ష్మి,బూరా మహేష్‌లకు కోర్టు కు సంబందించిన సిబ్బందితో వారివారి నివాసాలకు వెళ్లి కోర్టు సమన్లను అందజేసారు.వీరితో పాటు చింతపల్లి,పాడేరు,అరకు స్టేషన్‌లలో గిడ్డిఈశ్వరిపై ఫిర్యాధులు చేసిన టిడిపి నాయకులు సుమారు ముప్పై మందికి కోర్టుకు సాక్ష్యం చెప్పడానికి హాజరుకావాలని తేదీలతో పాటు కోర్టు సమన్లను అందజేసారు.ఈ కేసుకు సంబందించిన ట్రైయిల్ కోర్టు ఈనెల 11వ తేదీన,13వ తేదీన,15వ తేదీన,19వ తేదీన,21వ తేదీన,25వ తేదీన ప్రత్యేక న్యాయ స్థానం చేపట్టనుంది.ఇదిలా ఉండగా చింతపల్లి బాక్సైట్ వ్యతిరేక బహిరంగ సభలో అప్పటి ప్రతిపక్ష నేత,ప్రస్తుత రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో గిడ్డిఈశ్వరి అప్పటి సిఎం చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసారు.సిఎంజగన్,మాజీ సిఎం చంద్రబాబులు బాగానే ఉన్నా మాట తంటాతో గిడ్డి ఈశ్వరి కోర్టుకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## రేషన్ కార్డు దారులకు ఈనెల నుండి రాగిపిండి సరఫరా

**అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ భావన**

పాడేరు,మార్చి5,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లాలోని రేషన్‌కార్డు దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్న బియ్యం,పంచదార,కందిపప్పు,గోదుమపిండిలకు అదనంగా ఈనెల నుండి ఒక కేజీ రూ/- 11 రూపాయలకు బియ్యంకు బదులు పోషకాహారం కలిగిన రాగి పిండి పొందవలసిందిగా జిల్లా జాయింట్‌కలెక్టర్ భావన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఒక కేజీ రాగి పిండికి పోనూ మిగిలిన బియ్యం ఉచితంగా కార్డుదారులు వారి కేటాయింపును బట్టీ పొందవచ్చని జెసి స్పష్టం చేసారు.కావునా జిల్లాలోని కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బియ్యంతో పాటు రాగిపిండి, కందిపప్పు, చక్కెర, గోదుమ పిండి ఈనెల మార్చి నుంచి పొందవచ్చని జాయింట్ కలెక్టర్ బావన తెలియజేసారు.

## భావనాఋషి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి స్వామిని రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పలివెల వీధిలో ఉన్న స్వామివారిని నియోజకవర్గ సమన్వయకర్త రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు సోమవారం రాత్రి దర్శించుకున్నారు. పలివెల వీధిలో ఉన్న ఆలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడుగుల బంగా (రాజు సొసైటీ అధ్యక్షుడు గిడుతూరి నాగబాబు, మార్కెండేయ కమిటీ సభ్యులు మాడెం రాజు, యువ నాయకుడు మేడేటి శంకర్లతో పాటు సంఘ పెద్దలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భావనాఋషిస్వామిని దర్శించుకున్న కంబాల జోగులతో పాటు సత్కరించి వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. పలివెల శ్రీనివాస్, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, తదితరులు దర్శించుకొనగా, పూజారి మాడెం రాజు, మామిడి వరహాలు, బాబు మహేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శూలాల మహోత్సవ సంబరంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు వైసిపి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, జిల్లా విద్యార్థి విభాగం వైస్ప్రెసిడెంట్ కొప్పిశెట్టి బాబు, బుజ్జి (ట్రైలర్), కమిటీ సభ్యులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా భావన ఋషి -భద్రావతి కళ్యాణం

### కోలాటాలతో కళకళలాడిన పురవీధులు -పత్తితో ఊరేగింపు -శూలాలు ధరించిన భక్తులు -భారీగా అన్నసమారాధన- మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు

నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



పద్మశాలీల కులదైవం భావనాఋషి శూలాల సంబరం వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా పట్టణంలోని పలివెల వీధిలో ప్రభ ఊరేగింపు నిర్వహించారు. పత్తి తెచ్చి పూజించారు. ఈ సంబరంలో ఆకర్షణగా నిలిచే భక్తులు నాలుకకు శూలాలు వేసి శరభ శరభ అంటూ మాడవీధుల్లో చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి విశేషంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. ఈ సంబరం సందర్భంగా పలు చిత్ర వేషాలు, మహిళల కోలాటాలు విశేషంగా భక్తులు ఆకట్టుకున్నాయి. స్వామివారిని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు దర్శి చుకున్నారు. భక్తమార్కెండేయ భావనా ఋషి సేవాసంఘం పలు చర్యలు చేపట్టింది. వారుచేసిన ఏర్పాట్లపై భక్తులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉండగా, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు చేరుకొని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణ మంతా శరభ శరభ అంటూ మారుమ్రోగింది. పలివెలవీధి, అప్పారావు వీధి, అద్దాల వీధి, విద్యుత్ కాంతులతో భక్తులను ఆకట్టుకొనగా, ఆలయకమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించారు. పెద్దఎత్తున సాగిన ఈ శూలాల సంబరం జయప్రదం చేసిన భక్తులకు పద్మశాలికుల సంఘం పెద్దలు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## గాజువాక బీజేపీ కార్యాలయంలో ఉచిత వంట గ్యాస్ పొయ్యిలు అందజేత

గాజువాక, మార్చి 5,ప్రభాతవార్త



గాజువాక పంతులు గారి మేడ బీజేపీ కార్యాలయంలో మంగళవారం పలువురు మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం ద్వారా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కో-కన్వీనర్ సొంబాబులు చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో వంట గ్యాస్ కనెక్షన్లు లేని వారికి ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. సూర్యఘర్ పథకంలో ఉచితంగా 300 యూనిట్ల వరకు సోలార్ కరెంటు పలకలు తీసుకునే వారికి ముప్పై వేల నుండి డబ్బై ఎనిమిది వేల రూపాయల వరకు సబ్సిడీ వుందని అన్నారు. పలు కేంద్ర పథకాలు కావలసిన వారు తమ కార్యాలయంలో ఉచితంగా నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వడ్లపూడి వార్డు అధ్యక్షులు సురేష్,మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు,కిలాని మునలయ్య, అప్పలరావు, శశిధరన్ పిళ్లై, రవికుమార్, నాగేశ్వరరావు, తేజస్వి, గీతాసింగ్, పేర్ల అప్పారావు, గొందెశి గురప్ప పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జీవోలను వెంటనే విడుదల చేయాలి: ఏఐటీయూసీ

యలమంచిలి, మార్చి 5, ప్రభాతవార్త



మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనం పెంపు డ్రైవర్లు స్కిల్డ్ వర్కర్స్ వేతనాలను అమలు చేయాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు మంగళ వారం ఉదయం కార్మికులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం పారిశుధ్య కార్మికులకు 21 వేలు, డ్రైవర్లకు 24,500, స్కిల్డ్ వర్కర్స్ను పర్మినెంట్గా తీసుకుని వారి వేతనాలను అమలు చేయాలని ఏసుదాసు అన్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు సిహెచ్ వెంకటరమణ డి.మహేష్ జే వెంకటరమణ ఎం.నాగరాజు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లాంక్స్ పెన్నులు అందజేత



యలమంచిలి, మార్చి 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలం కె.పురుషోత్తపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి అవసరమయ్యే ప్లాంక్, పెన్నులు మెటీరియల్ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ఫీజు కూడా అందజేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్ కార్యదర్శి ఎం.జయప్రకాష్ తెలిపారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలు మా విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తాయని ప్రధానోపాధ్యాయులు కె.శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణ ఎస్.నానిబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనకాపల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అప్పలరాజు

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీగా ఎస్.అప్పలరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీలో భాగంగా విశాఖపట్నం ఇంటెలిజెన్స్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై ఇక్కడకు వచ్చారు. అనకాపల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అప్పలరాజును ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు.

## సౌకర్యాలు కల్పించకుండా టిడ్కో ఇళ్లను ఎలా పంపిణీ చేస్తారు..?

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు

నర్సీపట్నం, మార్చి 5, ప్రభాతవార్త



సౌకర్యాలు కల్పించకుండా టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఎలా పంపిణీ చేస్తారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, టి.ఈశ్వరరావు ప్రశ్నించారు. మంగళవారం బలిఘట్టం సమీపం లోని ఇళ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ఇళ్లకు కరెంట్, నీటి సదుపాయం లేదని, అలాంటప్పుడు లబ్ధిదారులకు పంపిణీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నేటికి వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తికాలేదన్నారు. వీధి రోడ్లకు కరెంట్ సదుపాయం లేదన్నారు. ఇంతటి అసౌకర్యాల మధ్య ఇళ్ళను అప్పగించటమంటే లబ్ధిదారులను మోసగించడమేనన్నారు. ఇది ఎన్నికల నేపథ్యంలో ఆడుతున్న నాటకమని విమర్శించారు.

## 40 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

### కలెక్టర్ సుమిత్ కూమార్‌కి ధన్యవాదాలు -బ్రిడ్జి తొందరగా నిర్మించాలని నూతన కలెక్టర్‌కు విజ్ఞప్తి -దారేల సర్పంచ్ పాంగి పాండు రంగస్వామీ



ముంచంగిపుట్టు, మార్చి 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండలం దారెల గ్రామ పంచాయితీ పరిధిలో గల పెటమలిపుట్ గ్రామంలో రూ.40 లక్షలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణనికి దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు అల్లూరి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సుమీత్ కుమార్ బ్రిడ్జిని మంజూరు చేయడంతో పంచాయితీ ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారని తెలిపారు. అయితే ఈ బ్రిడ్జి మంజురు దివంగత ఏమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హయాంలో జరిగిందని కానీ ఆయన మరణానంతరం శాంక్షన్ కేన్సిల్ అయ్యిందని అయితే మళ్ళీ కలెక్టర్ సుమిత్ కుమార్ మంజూరు చేశారని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తీ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దారేల సిగ్మెంట్ ఏంపిటిసి మల్లికార్జున రావు, వైస్ సర్పంచ్ సోనియా సావిత్రి, వంతల రెమో, బాలరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూలో భూమాయ

### ఆర్ఓఆర్ కేసులలో చేతివాటం -అధికార దుర్వినియోగం చేస్తున్న ఆర్డీవోపై చర్యలేవి? : మీనమేషాలు లెక్కిస్తున్న జిల్లా కలెక్టర్

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్డీవో చిన్నికృష్ణ ఆర్ఓఆర్ కేసుల విషయంలో అధికార దుర్వినియోగం చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తనకు లేని అధికారాలతో కేసులను ఏ విధంగా పరిష్కరిస్తున్నారని ఏకంగా స్పందనలో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. ఆర్డీవో కార్యాలయంలో ఆర్ఓఆర్ కేసులు పరిష్కరిస్తుంటారు. ఇరువర్గాలను పిలిచి రెవెన్యూ రికార్డుల ఆధారంగా సంబంధిత ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తుంటారు. అయితే ప్రభుత్వం ఆర్ఓఆర్ కేసులను జిల్లా రెవెన్యూ అధికారికి బదలాయిస్తూ గత ఏడాది మే 16న జీవోను జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాలకు సీసీఎల్ఏ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న ఫిర్యాదు దారులు డీఆర్ఓ పరిధిలో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోగా తెలియనివారు మాత్రం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసుకుంటున్నారు. ఫిర్యాదుదారులకు అసలు విషయం చెప్పకుండా ఫిర్యాదు నమోదు చేసి ఇరు పార్టీలకు నోటీసులు జారీ చేసి ఆర్డీవో కార్యాలయంకు పిలిపించుకుని ఏకపక్షంగా వ్యవహరిస్తూ లబ్దిపొందున్నారనే ప్రధాన అభియోగం. గత 9నెలలుగా ఈ బాగోతం జరుగుతున్న జిల్లా అధికార యంత్రాంగానికి తెలియకపోవడం విశేషం. నిజంగా జిల్లా అధికార యంత్రాంగానికి తెలియదా? లేక రాజకీయ వత్తిడులకు తలొగ్గారా? అన్నది తెలియాల్సి ఉంది. స్పందనలో బీజేపీ నాయకులు ఫిర్యాదుకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందించి గత 9 నెలలుగా అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆర్ఓఆర్ కేసుల విషయంలో తీర్పులు చెల్లవని, దీనిపై శాఖాపరమైన చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు.

## అరుణాచలం ఆర్య వైశ్య నిత్యాన్నసత్రం గౌరవ అధ్యక్షునిగా డా.రేపాక



అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అరుణాచలంలో ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం గౌరవ అధ్యక్షులుగా డా.రేపాక రామ సత్యనారాయణ ఎన్నికయ్యారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరుణాచలంలోని శ్రీ అరుణాచలేశ్వరస్వామి ఆర్య వైశ్య వాసవీ నిత్యాన్న సత్రం ట్రస్ట్‌కి అనకాపల్లి వాసి డాక్టర్ రేపాక రామ సత్యనారాయణ గౌరవ అధ్యక్షులుగా మార్చి మూడవ తేదీ ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించే ఆర్యవైశ్యులకు తెలుగు రాష్టాలతోపా టు, కాశీ, షిరిడి, హరిద్వార్, రామేశ్వరం, శ్రీరంగంలలో ఆర్యవైశ్యులకు వసతి, భోజనాలు కల్పించేందుకు అన్న సత్రాలు దాతలు స్థాపించారని, ఆ క్రమంలోనే ఆరు సంవత్సరములు క్రితం అరుణాచలంలో కూడా నిత్యాన్నదాన సత్రం అద్దెభవనంలో ప్రారంభించామన్నారు.సుమారు నలభై రూమ్‌లతో రోజూ 200 మందికి అన్న ప్రసాదాలు అందిస్తున్నామన్నారు. గత మూడేండ్ల క్రితం సత్రం స్వంత భవనానికి స్థలం కొని దాతల సహకారంతో నాలుగు అంతస్తులలో సుమారు 40గదులతో నూతన భవనంకూడా పూర్తికావ స్తుందని, అది రాబోయే ఆగష్టు, సెప్టెంబర్‌లలో గృహ ప్రవేశం జరుగుతుందన్నారు. అలాంటి పాలకవర్గంలో రెండేండ్లు ఇ.సి మెంబర్‌గా నాలుగేండ్లు వైస్ ప్రెసిడెంట్‌గా వుండి సంస్థ అభివృద్ధిలో తనవంతు కృషిచేశానన్నారు. అంతేకాక ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేండ్లుగా తిరుచానూరులో అన్నసత్రం నడుస్తోందని, అలాగే ఈ మార్చి 27న ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీలో కూడా మరో సత్రం ప్రారంభమౌతుందన్నారు. రాబోయే కాలంలో తమిళ దేశంలోని మధురై, రామేశ్వరం, శ్రీ రంగాలలో కూడా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సత్రాలు ప్రారంభించడానికి ఈ పాలకవర్గం ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఇలాంటి సంస్థకు నన్ను గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్రస్ట్ సభ్యలందరికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ పురోగతికి నా వంతు సహకారం అందిస్తామన్నారు. వీరు ఇప్పటికే అన్నవరంలోని ఆర్యవైశ్య నిత్యాన్న దాన సత్రానికి గత పుష్కర కాలంగా మెంబరు, సహాయ కోశాధికారి, ట్రెజరర్‌లుగా సేవలందించి ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా, విశ్రాంత కళాశాలల లెక్చరర్ల సంఘం అనకాపల్లికి అధ్య క్షులు గాను, రాష్ట్ర సంఘానికి జోనల్ కార్యదర్శి గాను సేవ లందిస్తూండడం విశేషం.

## పుస్తక లోకం విజ్ఞాన విహారం

### సినీ కథ, పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



దారితప్పిన యువతను పుస్తకాలతో మార్పు తీసుకురావచ్చని ప్రముఖ తెలుగు సినిమా కథ, పాటల రచయిత, సాహితీ వేత్త సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసా, పాస్‌పోర్టు లేకుండా గ్రంథాలయాలు, పుస్తకాలతో విశ్వ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గతంలోకి, భవిష్యత్‌లోకి తీసుకెళ్లేది పుస్తకమేనన్నారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవ, ఆత్మీయ సంబంధాలు పెంపుదలకు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. సమాజంలో మార్పులపై ప్రజలను సామాజిక గీతాలతో చైతన్యపర్చాల్సిన బాధ్యత రచయితలకు, సాహిత్యానికి ఉందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు శ్రీ గౌరీ గ్రంథాలయం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. దరికి చేరిన ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో 40 శాతంకు పైగా ఆరేళ్లలోపు పిల్లలు అశ్లీల దృశ్యాలు చూస్తున్నారని అందుకు వైజ్ఞానిక సాధనాలే కారణమన్నారు. మొబైల్, అంతర్జాలం వినియోగంపట్ల తల్లిదండ్రులు పిల్లలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సుద్దాల అశోక్ తేజ విజ్ఞప్తి చేశారు. కొన్ని సందర్భాల్లో మొబైల్ విజ్ఞాన దీపం అని, అయితే ప్రస్తుతం శాపంగా మారిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ బి.ముత్యాలనాయుడు, గ్రంథా లయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ఉపాధ్యక్షులు కర్రి గంగాధర్, కె.జగ్గారావు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గ అప్పారావు పాల్గొన్నారు.

## భావనాఋషి స్వామిని దర్శించుకున్న కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి స్వామిని కళ్యాణోత్సవంలో భాగంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పలివెల వీధిలో ఉన్న స్వామివారిని సోమవారం రాత్రి దర్శించుకున్నారు. పలివెల వీధిలో ఉన్న ఆలయం వద్దకు వచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వెంకటేష్‌కు గౌడుగుల బంగా(రాజు సొసైటీ అధ్యక్షుడు గిడుతూరి నాగబాబు, మార్కెండేయ కమిటీ సభ్యులు మాడెంరాజు, యువ నాయకుడు మేడేటి శంకర్ల గిడుతూరి బాబ్జితో పాటు సంఘ పెద్దలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భావనాఋషి స్వామిని దర్శించుకున్న వారిలో టిడిపి నాయకులు అల్లాడ తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావులు, ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. డా.పలివెల శ్రీనివాస్, తదితరులు దర్శించుకొనగా, పూజారి మాడెం రాజు, మామిడి వరహాలు, బాబు మహేష్ ఉన్నారు.

## జయహెూ బీసీ సభకు తరలిన బీసీ నాయకులు

నక్కపల్లి, మార్చి8, ప్రభాతవార్త



అమరావతి రాజధాని మంగళగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి బీసీ జైహెూ సభకు నక్కపల్లి మండలం నుంచి పెద్దఎత్తున ఆయా గ్రామాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న బీసీ సంఘం నాయకులు రాష్ట్ర మహిళా టిడిపి అధ్యక్షురాలు, పేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగలపూడి అనిత సారధ్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. తరలి వెళ్లి నాయకుల్లో మత్య కార జిల్లా అధ్యక్షులు గోసల చిన తాతారావు, వైభోయిన రమణ, అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్, కోరిమి సూర్య గణేష్, పల్లా రాంబాబు, నూకరాజు, మీసాల ఉమా మహేశ్వరావు, పక్కుర్తి నాగు, కోసూరు శ్రీను, ఈగల గూడెపు, అల్లు చంటి, కోసూరు శ్రీను (సెల్), కల్లుగీత కార్మిక సంఘం నాయకులు నూకరాజు ఉన్నారు.

## సాలికమల్లవరం గంగాదేవి పండుగ...

### నర్సింగపల్లిలో తలుపులమ్మ తల్లి పండుగ

గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం సాలికమల్లవరం, నర్సింగపల్లి గ్రామాల్లో శ్రీ శ్రీ గంగాలమ్మ తల్లి, తలుపులమ్మ తల్లి జాతర మహెూత్సవంకు ఎస్సై బి.కృష్ణారావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉదయం నర్సీపట్నం రూరల్ సీఐ హరి ఆధ్వర్యంలో ఇరు పార్టీలు టిడిపి, వైసిపి నాయ కులతో సమావేశం ఏర్పాటు చేసి పలు చూచనలు చేశారు. పండుగలో ముందు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండుగలో పలు భక్తులు అమ్మవారికి మొక్కులు అందజేశారు. సర్పంచ్ పెదిరెడ్ల నూకరత్నం, అప్పలనాయుడు, నర్సిపల్లి సత్యనారాయణ, ఈ సత్యనారాయణ, అనిమిరెడ్డి వెంకటరమణతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీసీల పేరుతో టిడిపి ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుంది

### బీసీలకు నిజంగా న్యాయం చేసింది వైసిపి ప్రభుత్వం -టిడిపికి గట్టి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత బీసీలదే -బీసీలకు ఏం చేశారని గర్జన : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, మార్చి 5, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో బీసీలను ఉపయోగించుకుని లబ్ధి పొందాలని తెలుగుదేశం పార్టీ చూస్తుందని అనే పద్యంలోనే బీసీల పేరుతో తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బీసీల అభ్యున్నతికి ఏం చేశారని వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారని ప్రశ్నించారు. బీసీ డిక్లేరేషన్ చెప్పి ఏం చేశారని ప్రశ్నించారు. బీసీలకు స్వయంగా నిర్ణయం తీసుకునే అధికారం కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. గట్టిగా మాట్లాడితే తోక కట్ చేస్తానంటూ బెదిరించిన చంద్రబాబు ఈరోజు బీసీలపై కపట ప్రేమ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. చివరకు ఎస్సీ సామాజిక వర్గాన్ని కూడా కించపరిచే విధంగా మాట్లాడిన చంద్రబాబు బీసీలు పార్టీని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగిందంటే అది ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి వారి సంఖ్యామానికి వారి శ్రేయస్సుకు ఎన్నో పథకాలు అమలు చేయడంతో పాటు వారికోసం వారికోసం నిర్ణయాలు తీసుకున్నందుకు బీసీ ఉప ముఖ్యమంత్రి కూడా నియమించిన ఘనత తమ పార్టీకి దక్కింది అన్నారు. అలాగే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేయని విధంగా బీసీలో 56 ఉప కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారికి అధికారం నుంచి నిధులు ఇచ్చి వారి సంఖ్యామానికి బాటలు వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ఈరోజు బీసీల గురించి మాట్లాడే హక్కు తమకే ఉందని చెప్పారు. అమాయకులైన బీసీలను ఓటు బ్యాంకు రాజకీయంతో మోసం చేద్దామని చంద్రబాబు చూస్తున్నారని అలాంటి కపట నాటకాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల పేరుతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చంద్రబాబు అన్నా, పన్నుతున్నారన్నారు. తమ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి చేపట్టిన కార్యక్రమాలు ఆధారాలతో సహా నిరూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు రాష్ట్రంలో గల 25 పార్లమెంటు స్థానాల్లో పది పార్లమెంట్ స్థానాలు బీసీలకే కేటాయించిన ఘనత కూడా తమ పార్టీకి దక్కిందన్నారు. వాటిలో నాలుగు రాజ్యసభ, ఆరు పార్లమెంటు స్థానాలని చెప్పారు ఇంత పెద్ద మొత్తంలో టిడిపి ఎప్పుడైనా చేసిందా అంటూ ప్రశ్నించారు. ఇంకా బీసీల కోసం తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అయితే అధికారం కోసం తెలుగుదేశం పార్టీ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందన్నారు. ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాలకు కూడా తమ ప్రభుత్వం న్యాయం చేసిందని అభివృద్ధికి బాటలు వేసిందని ఈ నేపథ్యంలో ప్రజలంతా గమనించాలని విజ్ఞప్తి చేశారు. బీసీల కోసం ఏం చేశారనీ బీసీ గర్జన నిర్వహిస్తున్నారు అంటూ ఎమ్మెల్యే దేశం వారిని ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఎన్ని గర్జనులు పెట్టుకున్న చివరకు తమ పార్టీ విజయం సాధిస్తాదని, మరలా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఇది తధ్యమన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, పార్టీ నాయకులు డి.వెంకట్రావు ఎం.శ్రీకాంత్, చందు రాంబాబు, పుల్లెట్ వెంకటరావు పాల్గొన్నారు.

## సిహెచ్ నాగవరంలో పోలీస్ అవగాహన కార్యక్రమం

గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త



ఎన్నికల సమీపిస్తుండడంతో అప్రమత్తంగా ఉండాలని కృష్ణాదేవిపేట ఎస్సై ఉపేంద్ర అన్నారు. సిహెచ్ నాగాపురం గ్రామంలో ఎస్సై ఉపేంద్ర ఇరువర్గాల పెద్దలతో నాయకులతో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సారత్వ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో ఉన్న ప్రజలందరూ కూడా సమన్వయంగా ఉండాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సారా, మత్తు పదార్థాలు, కోడిపందాలు పేకాట నిర్వహించరాదన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి విధ్వంసాలకు పాల్పడిన సహించేది లేదని కేసులు తప్పవని హెచ్చరించారు. యువత అప్రమత్తంగా ఉండి ఎటువంటి సంఘటనలు జరిగిన పోలీసులకు తెలియజేయాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు వర్గాల పార్టీ పెద్దలు నాయకులు యువత పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు వీడ్కోలు... పాఠశాలలో ఫేర్‌వెల్



గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలో ఉన్న అన్ని హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ విద్యార్థులంతా ఫేర్‌వెల్ నిర్వహించారు. జోగుంపేట, చోద్యం పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ఫేర్‌వెల్ ఆహ్లాదాన్ని కురిపించింది. తోటి విద్యార్థులతో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం కోసం విద్యార్థులు ముందస్తుగా నేర్చుకున్న పలు డ్యాన్సులను, హాస్యంను స్టేజీలపై పండించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు 10 పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి మెరుగైన మార్కులు పొందాలని ఆకాంక్షించారు. క్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సంతోషాన్ని పంచుకున్నారు. ప్రధాన ఉపాధ్యాయులు రత్నాజీ, సరోజిని తోపాటు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఆటలు పోటీలు

అరకులోయ, మార్చి 5, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరకులోయ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 8న జరగనున్న అంతరాజతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్గ్, సంప్రదాయ వంటలు వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ వీటిని పర్యవేక్షించారు. కాగా ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మెంబర్స్ వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, కె అంబిక ఆధ్వర్యంలో పై పోటీలను కళాశాల పీడి ఎస్ అప్పారావు, వి కామేష్ సహకారంతో నిర్వహించా రు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతి ప్రధాన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## దశాబ్దాల కళ నెరవేరిన వేళ

### సీలేరు పంచాయితీ లైకోన్ పూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు మంజూరు -కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించిన సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో



గూడెంకొత్తవీధి, మార్చి 5, ప్రభాతవార్త

దశాబ్దాలుగా ఏ ప్రభుత్వంలోను రహదారి కలగానే మిగిలిపోయిందని వైకాపా ప్రభుత్వ హయాంలో నేడు ప్రారంభించడం సంతోషంగా ఉందని సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో అన్నారు. మంగళవారం మారుమూల గ్రామమైన లైకొన్ పూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైకోన్ పూర్ గ్రామం ఏర్పడి 50 ఏళ్లు కావస్తున్నప్పటికీ నేటికీ ఆ గ్రామానికి రహదారి సౌకర్యాము లేదని వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారి మంజూరు కావడంతో గ్రామంలో ప్రజలకు కష్టాలు తీరని ఉన్నట్లు అది వారి కళ్ళలో కనిపిస్తున్నట్లు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ కార్యక్రమాన్ని త్వరలో మంజూరు చేసే కార్యచరణ చేస్తున్నామని త్వరలో త్రాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కారే శ్రీను, వైస్ సర్పంచ్ వల్లి ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుసుమరాణి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి: వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి మలసాల భరత్ కుమార్

అనకాపల్లి,మార్చి 5,ప్రభాతవార్త



అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో ఈ నెల 7న ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే వైఎస్సార్ చేయూత నాల్గవ విడత విడుదల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అన్నారు. అనకాపల్లి మండల సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన మండల పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నవరత్నాలలో భాగంగా నిరుపేద మహిళలకు వైఎస్సార్ చేయూత నాల్గవ విడత విడుదల కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి జగన్ అనకాపల్లి నుంచి విడుదల చేస్తారని, ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎంపిపి గొర్లి సూరిబాబు మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్ సారథ్యంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు అనకాపల్లి వైఎస్సార్సీపీ క్యాడర్ తప్పక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ట్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైస్ ఎంపిపి అయిత ఆనంద రాము, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Gloriosis years

# శివరాత్రికి జాతర ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం

శృంగవరపుకోట, మార్చి 5 ప్రభాతవార్త

రానున్న శివరాత్రి జాతర ఏర్పాట్లుపై ఎస్.కోట తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.కోట పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు జగనన్న జాతర మహోత్సవాలకు సంబందించి పుణ్యగిరి దేవస్థానం వద్ద స్వామి వారి దర్శనంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూ పద్దతి పాటించేందుకు బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నామని మంచినీటి సౌకర్యం, భక్తుల జాగరం కోసం ప్రత్యేక బసలు ఏర్పాటు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలో దర్మవరం శ్రీ సన్యాశేశ్వరస్వామి దేవస్థానం వద్ద కూడా స్వామి దర్శనంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఎస్.కోట ఆర్టీసీ డిపో నుంచి పుణ్యగిరి, సన్యాశేశ్వరస్వామి దేవస్థానాలకు వెళ్ళేందుకు డిపో అధికారులు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు 30 బస్సులను ఏరాపటు చేయనున్నారు. ఇక ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎస్.కోట పోలీసుశాఖ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. ఇక ఎస్.కోట పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు గు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలా పలు శాఖాధికారులు జాతరలో వారి నిర్వమించనునన విధులపై వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి ఎం.జావాలి, ఎస.ఐ గంగరాఉ, పుణ్యగిరి ఈవో ఉపేంద్ర, ఎంపిడివో, విద్యుత్‌శాఖ ఏఈ, ఎస్ఈబి, ఫైర్ సర్వీస్, పంచాయతీ రాజ్‌శాఖ, ఫారెస్టుశాఖ అధికారులు కొట్టాం పిహెచ్‌సి వైద్యదికారి హారిక తదితరులు పాల్గొన్నారు.

# 19 కోట్లతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన రాజన్నదొర, పుష్పశ్రీవాణి

కురుపాం, మార్చి 5 ప్రభాతవార్త



నియోజకవర్గంలో 19 కోట్ల రూపాయలతో నిర్మించిన వివిధ నూతన భవనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్నదొర, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ప్రారంభించారు. ముందుగా చినమేరింగిలో 2.50 కోట్ల రూపాయలతో నిర్మించిన పోలీస్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం కురుపాంలో 12 కోట్లతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించే పోలీసు వ్యవస్థకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మన్యం జిల్లాలో బత్తిలి, సాలూరు, కురుపాం, చినమేరంగిలలో నూతన భవనాల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ వ్యవస్థకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీ వాణి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ విశాల్ గున్ని, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మన్యం జిల్లా వైసిపి అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, పలువురు డిఎస్పీలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసిపిలోకి చేరిక

విజయనగరం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజా రంజక పాలన, పార్టీ సిద్దాంతాలకు ఆకర్షితులై అనేక మంది వైసిపిలో చేరుతున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా యాదవ సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మన్యాల కృష్ణతో పాటు 125 కుటుంబాలు వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సుజాత ఫంక్షన్ హాల్‌లో వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ జిల్లాలో మంచి నాయకుడుగా గుర్తింపు ఉన్న మన్యాల కృష్ణ తమ పార్టీలో చేరడంతో మరింత బలం చేకూరినట్లయిందన్నారు. యాదవ కులం మద్దతుతో తమ పార్టీ మరింత పుంజుకుంటుందన్నారు. పార్టీ సిద్దాంతాలు, విధానాలకు మెచ్చి పార్టీలోకి వచ్చిన వారికి వెన్నుదన్నుగా ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. యాదవ సామాజిక వర్గానికి ఎళ్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మన్యాల కృష్ణ వైసిపిలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై ఎంతో మంది వైసిపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, కార్పొరేటర్లు ఇసరపు రేవతి దేవితో పాటు గదుల సత్యలత పాల్గొన్నారు.

# బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

విజయనగరం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



విజయనగరంలోని 48వ డివిజన్‌లో గల గాజులరేగ, ముత్యాలమ్మపేట, బూడివీధి, రాజీవీధి, గొల్లవీధి, శాలివీధి, అగురువీధి, మంగళవీధి, దిగువవీధి తదితర ప్రాంతాల్లో నియోకజవర్గ టీడీపీ ఇన్‌చార్జి అదితి విజయలక్షి గజపతిరాజు మంగళవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ 6 హామీలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైకాపా ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పరిపాలన చేతగాని అసమర్థ ముఖ్యమంత్రి వల్ల ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపోతున్నారన్నారు. చివరకు సచివాలయాన్ని తాకట్టు పెట్టిన అసమర్థ ప్రభుత్వమన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తారన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకు బ్యాగులు పంపిణీ

దత్తిరాజేరు, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని శికారుగంజి అడవి ప్రాంతంలో నివసిస్తున్న ఎస్.టి కొత్తవలస గిరిజనులకు అమ్మా సేవా పౌండేషన్ సభ్యుడు ఎం.రాజకుమార్తె పుట్టిన రోజు సందర్భంగా స్కూల్ పిల్లలకు ఒక బ్యాగు భోజనం పంపిణీ చేశారు. అమ్మసేవా పౌండేషన్ ప్రెసిడెంట్ డి.రమేష్ మాట్లాడుతూ ఇంత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సమాజంలో ఈ గ్రామానికి విఉద్యత్ మంచినీటి పాఠశాలలు సదుపాయం లేకపోవడం చాలా బాదాకరమని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. కనీసం తాగునీరు, విద్యుత్ ఈ రెండు సమస్యలపై అమ్మసేవా పౌండేషన్ సరైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకు కుటుంబ సభ్యులు, అమ్మా సేవా పౌండేషన్ జట్టు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాదీనం

మెంటాడ, మార్చి 5 ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను మంగళవారం ఆంద్ర పోలీసులు పట్టుకున్నారు. ఎస్.ఐ దేవి అందించిన వివరాలు ప్రకారం పేదమేడపల్లి గ్రామంలో వ్యక్తి అక్రమ మద్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాటు వేసి పట్టుకున్నామన్నారు. ఒక్కడి నుంచి 20 మద్యం సీసాలు స్వాదీనం చేసుకున్నామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అసుపత్రి అభివృద్దిలో ప్రత్యేక శ్రద్ద అవసరం



బొబ్బిలి:మార్చి5ప్రభాతవార్త:

ఆసుపత్రి అభివృద్దివిషయంలో ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆసుపత్రి ప్రతిబందికులు డాక్టర్ గేదెల శశిభూషనరావును కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్దికి మీఅందరికృషితో మంచిపేరు తెలచ్చుకోవాలని అన్నారు. మీకు వచ్చే సమస్యలు తెలియజేయండి ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతానని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గుల్లరామనరేష్ పాల్గొన్నారు.

# నవజీవన్ ఉచిత మెగా ఐ క్యాంప్ సూపర్ సక్సెస్




సాలూరు, మార్చి 5 ప్రభాతవార్త

సాలూరు పట్టణ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఐఆర్‌డిఎస్ అధ్యక్షురాలు చిక్కాల పార్వతి ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఈ ఐ క్యాంప్‌లో 103 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా కంటి ఆపరేషన్ నిమిత్తం 34 మంది సెలక్ట్ అయ్యారు. అందులో భాగంగా పుష్పగిరి ఆసుపత్రిలో ఉచితంగా వీరికి కంటి ఆపరేషన్ చేయిస్తారు. ఈ సందర్భంగా మేనేజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్టు పౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.శ్రీదర్ ఆచార్య ఆర్థిక సహాయంతో ఉచిత మెగా ఐ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. గత ఎన్నోఏళ్ళుగా ఈ ఉచిత చికిత్స నేత్ర శిబిరం ద్వారా వృద్దులైన పేవారెందరో కంటి చూపును పొందినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పుష్పగిరి ఆసుపత్రి మేనేజర్ పి.సురేష్, కోఆర్డినేటర్ సి.హెచ్.సురేష్, నవజీవన్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి నుంచి జనసేనలోకి చేరికలు

భోగాపురం, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని గూడెపు వలస గ్రామానికి చెందిన సుమారు 70 మంది కుటుంబాలు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనుక విసిగి పోయి జనసేన నాయకులు లోకం ప్రసాద్, మండల శాఖ అద్యక్షుడు వందనాల రమణ ఆధ్యంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గూడెపు వలస కాలనీవాసులు మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా భూములు ఇచ్చిన తమకు ఇప్పటివరకు ఎటువంటి ఉపాధి అవకాశాలు గానీ, కాలనీలో మౌళిక సదుపాయాలు గాని కల్పించలేదని, ఆ అన్యాయాలను సహించలేక జనసేన పార్టీలోకి చేరామన్నారు. ఆనాడు భూ నిర్వాసితలకు న్యాయం చేయాలని కోరుతూ పోరాటాలు చేసిన లోకం మాధవి, ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలిచేది వైసీపీయే ; ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర



కురుపాం, మార్చి 5 ప్రభాతవార్త

మళ్ళీ వచ్చేది వైఎస్సార్ ప్రభుత్వమేనని ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. కురుపాం వచ్చిన సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. వాటిని చూసి నచ్చితేనే ఓటు వేయండని అడిగే సత్తా తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్నికలు ముందు ఎన్నో కల్లబొల్లి మాటలతో వస్తున్నారని అయితే ప్రజలకు వాళ్లు ఏం చేశారో చెప్పి ఓటు అడిగే సత్తా లేదని ఆయన దుయ్యబట్టారు. తాము గడపగడపకు వెళ్ళి అభివృద్ధి పథకాలను వారికి అందే విధంగా వారి కుటుంబానికి ఎలా చేరాయో అడిగి తెలుసుకున్నామని ఈ విధమైన పద్దతి దేశంలో ఏ రాష్ట్రంలో లేదని ఆయన అన్నారు. తాము ప్రతిపక్షాలకి విమర్శించి ప్రజల వద్దకు వెళ్లడం లేదని తాము చేసిన అభివృద్ధి వారికి వివరిస్తున్నామన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, వైఎస్సార్ పార్టీ మన్యం జిలా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బాపూజీ నాయుడు పాల్గొన్నారు.

# నూర్పిడి యంత్రంలో పడి మహిళ మృతి

బలిజిపేట, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలో నారాయణపురం గ్రామంలో పంట పొలంలో మొక్కజొన్న నూర్పిడి యంత్ర సహాయంతో నూరుస్తున్న సందర్భంలో కోట్ల చిన్నమ్మలు (43) ప్రమాదవశాత్తూ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే నారాయణరావు పొలంలో మొక్కజొన్న పని చేయడానికి సుమారు పది మంది కూలీలతో నూరుస్తుండగా మద్యాహ్నం మూడుతున్న గంటల సమయంలో మొక్కజొన్న కంకెలను యంత్రాలను వేచి ఉండగా లోపల తిరుగుతున్న చక్రాలకు వెంట్రుకలు తగలడంతో యంత్రం లోపికి భగాన్ని కొంతవరకు వెళ్ళి ఆమె మృతి చెందింది. మృతురాలికి కుమారు రాజు, కుమార్తె అనూష ఉన్నారు. ఈ మేరకు బలిజిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.260 కోట్లు వెచ్చించిన ఏకైక ప్రభుత్వం వైసిపి : ఎమ్మెల్యే

బలిజిపేట, మార్చి 5 ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన 57 నెలలు పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్రంలో నవరత్నాలు పేదలందరికీ అందాయని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. అక్క చెల్లమ్మల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సంక్షేమం కోసం రూ.260 కోట్ల రూపాయలు వెచ్చిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనన్నారు. మహిళలకు సొంత ఇంటి కలను నేరవేరుస్తూ వాళ్లకే ఇంటి స్థలంతో పాటు ఇళ్లను మంజూరు చేయడే కాకుండా వారికి ఇచ్చిన ఇంటి స్థలంపై శాశ్వత హక్కు కల్పిస్తూ ప్రభుత్వమే దస్తావేజులు సైతం మీకు అందజేయడం జరుగుతుందన్నారు. మళ్ళీ రానున్న సాధరణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ గెలిపించుకోవాలన్నారు. మాజీ జడ్పీటీసీ పాలూరి నారాయణరావు, స్థానిక సర్పంచ్ బందారు రాగలత, తహాశీల్దార్ జి.వి జనార్థన, డి.టి రత్నకుమారి, రెవెన్యూ అధికారులు, మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షలపై అవగాహన సదస్సు

విజయనగరం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త




జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్న తపనతో నిరంతరం శ్రమించడం ద్వారానే విజయసోపానాలు చేరుకోవచ్చని ప్రముఖ రచయిత, మనస్తత్వ వేత్త యండమూరి వీరేంద్రనాద్ అన్నారు. మంగళవారం ఆనందగజపతి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ విద్యా కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో యండమూరి వీరేంద్రనాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పదో తరగతి పరీక్షలకు ఏ విధంగా సన్నద్దం కావాలో సోదాహరణంగా వివరించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి పోటీ పరీక్షలను తట్టుకుని విజేతగా నిలిచేందుకు తనదైన శైలిలో అవగాహన కల్పించారు. అనంతరం కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ జీవిత విజయాలకు సోపాలన్నారు. జీవితంలో పదో తరగతి అత్యంత ప్రధానమైనదన్నారు. ఉన్నతమైన విద్యనభ్యసించేందుకు పదో తరగతి తరగతి మార్కులేనన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, తోగురోతు సంద్యారాణి, బాలి పద్మావతి, తాళ్ళపూడి సంతోషికుమారి పాల్గొన్నారు.

# నిరసన బాటలో పిఎసిఎస్ ఉద్యోగులు

గరుగుబిల్లి, మార్చి 5 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఉద్యోగులు ఆందోళన బాటు పట్టారు. ఈ మేరకు మంగళవారం పిఎ సిఎస్ కార్యాలయాల్లో విధులు నిర్వహించ కుండా సహా య నిరాకరణకు దిగారు. గరుగుబిల్లిలో పిఎసి ఎస్‌లో విదులు నిర్వమించాలని పార్వతీపురం డిసిసిబి అసిస్టెం ట్ మేనేజర్ మోగి రెడ్డి శ్రీనివాసరావు సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారు. దీనికి వారు ససేమిరా అంటూ విధులు నిర్వహించేది లేదని వినతి పత్రం అందించారు. అనంతరం జల్లా పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి సత్యారావు మాట్లాడుతూ పనులు నిర్వహించాలని డిసిసిబి అదికారులు ఒత్తిడి తేకూడదన్నారు. రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు ఈ నెల 10 వరకు దశలవారీగా ఆందోళనలను చేపడతామన్నారు. డిమాండ్లు పరిష్కాం మయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 11 నుంచి సమ్మెలోకి వెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# బాబుష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారంటీ

మక్కువ, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలో సీబిల్లి పెద్దవలస గిరిజన గ్రామంలో బాబుష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సీబిల్లి పెద్దవలస పంచాయతీల నుంచి వంద కుటుంబాలు గ్ల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు సమక్షంలో గుమ్మడి సంద్యారాణి, మాజీ సర్పంచ్ ఈళ్ల కిరణ్ తదితరులకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యువత మాట్లాడుతూ ప్రస్తుత గిరిజన శాఖ మంత్రి రాజన్నదొర అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవడం లేదని, గిరిజన బిడ్డని అని చెప్పి రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానని చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండా మా గిరిజనులను మోసం చేస్తున్నారని తెలిపారు. కరెంటు, బిల్లులు, గ్యాస్ రేట్లు, నిత్యావసర వస్తువలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని రోజు కూలీ చేసుకునే మాకు ఎలా బతకాలో తెలియడం లేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంద్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీకి గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 21 పంచాయతీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త రిషి, గ్రామ నాయకులు, వేమల చిన్నారావు, లక్ష్మణరావు, చింతల తవిటినాయుడు డాక్టర్ పి.మల్లేశ్వరరావు, బుడిపెట్ట గౌరీశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి సిబ్బంది నిరసన



గరుగుబిల్లి, మార్చి 5 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సంత అధ్యక్షులు ఎ .శంరరావు, డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర జెఏసి నాయకుల పిలుపు మేరకు నిరసన చేపడుతామన్నారు. గత 17 ఏళ్లుగా కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారు. అనంతరం ఎంపిడివో పి.సూర్యనారాయణకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు కె.నిర్మల, ఎం.హారికృష్ణ, ఉమా, సోమేశ్వరరావు, భూలక్ష్మి, అజయ్, కంప్యూటర్ ఆపరేటర్లు, భద్ర సునీత తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఆకట్టుకున్న ప్రవచనాలు

మక్కువ, మార్చి 5 ప్రభాతవార్త



మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసియున్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరా ంరధ అరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం 7వ మంగళవారం కూడా భక్తులు అత్యధికంగా విచ్చేశారు. భక్తులు ముందుగా గోముకి నదిలో స్నాన మాచరించి అమ్మవారికి పసుపు కుంకుమ తదితరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఉచిత దర్శనం, శ్రీఘ్రదర్శనం, క్యూలైన్లలో తగు ఏర్పాట్లు చేశారు. పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా నైమిశారణ్య పీఠాధిపతులు హిందూ దార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారిచే శ్రీ దేవి బాగవతం ప్రవచనాలు చెప్పడం జరిగింది. భక్తులకు సదరు ప్రవచనాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇలాంటి ప్రవచనాలు ఏర్పాటు చేయడం వల్ల భక్తులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా బ్రహ్మశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి పూర్ణ కలశంతో స్వాగతం పలకుతూ పోలమాంబ అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# మంచినీటి పథకం సర్వే పనులను పరిశీలించిన జమ్మాన



పార్వతీపురం, మార్చి 5 ప్రభాతవార్త

పార్వతీపురం దాహార్తి తీర్చడానికి జరుగుతున్న మంచినీటి పథకం ఒక సర్వే పనులను టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ పరిశీలించారు. మంగళవారం ఆయన మున్సిపాలిటీలో మంచినీటి కొరత తీర్చడానికి జరుగుతున్న సర్వే పనులను, అడ్డాపుశీలలో టిడ్కో గృహాలకు మంచినీటి సరఫరా అందించే పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడ్కో సంస్థ సహాకారంతో 12 కోట్లతో బారి మంచినీటి సరఫరా పథకం దావరా అందుబాటులోకి 50 లక్షల లీటర్లు నీళ్లు అందించే కార్యక్రమంలో సర్వే పనులు జరుగుతున్నాయని త్వరలోనే ఇది కార్యరూపం దాల్చి పార్వతీపురానికి మంచినీటి కొరత తీరుతుందన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మాణం పూర్తయన వాటికి ఎప్పటికప్పుడు ఇంటర్నల్ వర్క్ ఫ్లోరింగ్ పుట్టి కిచెన్ ప్లంబింగ్ ఎలక్ట్రికల్ వర్క్‌లతో పలు రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జ్యోతి, మున్సిపల్ ఇంజనీర్స్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరులు విద్యుత్‌శాఖ ఇంజనీర్‌లు దతరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా కృషి చేయాలి



గుర్ల, మార్చి 5 ప్రభాతవార్త

బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఐసిడిఎస్ పిఒ ఆరుద్ర ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలన, బాల్య వివాహాలు నిరోధక కమిటీ ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహన లేని కారణంగా కొంతమంది తల్లిదండ్రులు ఇంకా ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారని, దీనివల్ల ఆడ పిల్లలు మానసికంగా అనారోగ్యాలు బారిన పడుతున్నారన్నారు. జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. వాటిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార ్యక్రమంలో వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, తహాశీల్దార్ రమాదేవి, ఏపీవో నారాయణరావు, సూపర్‌వైజర్ శకుంతల తదతరులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 7:05 AM Page 1





## ఎన్టీఆర్, హృతిక్ 'వార్ 2'

యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్‌ల కలయికలో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ మూవీ 'వార్ 2'. ఇండియన్ సినిమా వద్ద మోస్ట్ అవైటెడ్‌గా ఉన్న మల్టీస్టారర్ మూవీగా పేరొందింది.. ఈచిత్రంపై ఓ సాలిడ్ అప్‌డేట్ ఒకటి హృతిక్‌కు సంబంధించి వైరల్ అవుతోంది. దీని ప్రకారం మార్చి 7 నుంచి వార్2 లో హృతిక్‌పై సన్నివేశాల చిత్రీకరణను జపాన్‌లో స్టార్ట్ చేయను న్నారని తెలిసింది.. జపాన్ లోని షావోలిన్ టెంపుల్ వద్ద హృతిక్ ఎంట్రీ సీన్స్ చిత్రీకరించనున్నారు.. కాగా ఎన్టీఆర్ విషయానికొస్తే,, ఆయన ఈచిత్రం కోసం ఏప్రిల్‌లో జాయిన్ అవుతారని తెలుస్తోంది.. ఈ విషయాలు సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌లో వైరల్ అవుతు న్నాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణం వహిస్తుండగా, వచ్చే ఏడాది ఆగస్టులోఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసింది.



## నేనూ ఎదురుచూస్తున్నా...

స్టార్‌యాక్టర్ మహేష్‌బాబు తాజాగా గుంటూరు కారం మూవీతో ప్రేక్షకులను మెప్పించారు.. తన తదుపరి చిత్రాన్ని దిగ్గజ దర్శకుడు రాజమౌళితో ఎస్ఎస్ఎంబి 29వ మూవీ చేయబోతున్నారు. తాజాగా ప్రముఖ జాతీయ దినపత్రికతో ఆయన ముచ్చటించారు.. ఇటీవల తాను నటించిన గుంటూరు కారం మూవీ కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నాకూడా మొత్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుని విజయవంతం కావటం ఆనందంగా ఉందన్నారు. అలాగే నా కెరీర్‌లో మురారి, పోకిరి , శ్రీమంతుడు సినిమాలు కెరీర్‌న గణనీయంగా మార్చేశాయన్నారు.. ఈ మూడు ప్రాజెక్టుల్లో ప్రతి ఒక్కటి ముఖనయంగా కథాకథనం, విభిన్న కోణాలను అన్వేషించటానికి, ప్రేక్షకులతో ఎంతో కనెక్ట్ అవ్వటానికి ఉపయోగపడ్డాయని వ్యాఖ్యానించారు. త్వరలో చేయనున్నరాజమౌళిగారి సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలో ప్రారంభంకానున్న ఈ సినిమా కోసం ఎంతోఎగ్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని మహేష్ పేర్కొన్నారు.



## మిడిల్ క్లాస్ రాముడు

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను హోల్‌సమ్ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరి స్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబో తున్నారు. తాజాగా విడుదలైన ఫ్యామిలీ స్టార్ టీజర్‌లో గోపీసుందర్ కంపోజ్ చేసిన దేఖోరో దెఖో.. సాంగ్‌తో హీరో క్యారెక్టరైజేషన్‌ను వర్ణిస్తూ సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంది.. సర్ నేమ్‌కు సరెండర్ అయి, ఫ్యామిలీ అంటే వీక్‌నెస్ ఉన్న కలియుగ రాముడిగా హీరోగా విజయ్ దేవరకొండను ఈ టీజర్‌లో చూపించారు.. దేవుడి పూజలతో సహా ఇంటిపనులన్నీ చెసుకుంటూ, తన కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకుంటాడు హీరో.. వాళ్ల జోలికి ఎవరైనా వస్తే మడత పెట్టికొడ తాడు.. అతను వేస్తే బడ్జెట్ షాక్, ప్లాన్ గీస్తే ప్రాజెక్టు షేక్ అవుతుంది. టీజర్ చివరలో హీరోయిన్ మృణాల్ 'నను కాలేజ్‌కు వెళ్లాలి.. కొంచెం దించేస్తారా? అని అడిగితే.. లీటర్ పెట్రల్‌కొట్టిస్తే దించేస్తా... అంటాడు హీరో.. ఇలా హీరోక్యారెక్టర్‌లో ఉన్న హోమ్లీ, మ్యాన్లీ లవ్‌లీనెస్‌తో టీజర్ ఆకట్టుకుంది..ఫ్యామిలీ, క్లాస్, మాస్ లవ్, యాక్షన్ ఎలిమెంట్స్‌తోకట్ చేసిన టీజర్ కంప్లీట్ మూవీని షార్ట్‌గా చూసిన ఫీలిగ్ కల్గించింది.. ఈ సమ్మర్‌కు కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతున్నట్టు టీజర్ క్లారిటీ ఇచ్చింది.



న్యూ ఫొటో లుక్: అనన్యా పాండే

**విశ్వక్‌సేన్ తాజా చిత్రం గామి.. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పైకారీనతక్ శబరీష్ నిర్మించారు.. చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈసినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది... ఈచిత్రం మార్చి 8న విడుదలకానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు విద్యాధర్ కాగిత మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## 'గామి' మూవీ ఎంగేజింగ్‌గా ఉంటుంది

నిజంగా జరిగిన ఓ సంఘటన నాకు చాలా ఎక్సయిట్ చేసింది. ఆ ఐడియానే రాసిపెట్టుకున్నాను.. దీంతోపాటు హిమాలయాల పర్వాతాలు, మంచు అక్కడి ప్రయాణం అంటే నాకు చాలా ఇష్టం.. అలాగే విఠలాచార్య లాంటి సాహస కథలు ఇష్టం. ఇవన్నీ కలసి ఒక ఆలోచనగా మారాయి.. మనకి దొరికిన బడ్జెట్‌లో తీసేద్దామనే ఆలోచనతో స్టార్ట్‌చేశాం. క్రౌడ్ ఫండ్ కోసం ఒక పిచ్ వీడియో చేశాం.. దాని ద్వారా వచ్చిన డబ్బులతో సినిమాను స్టార్ట్‌చేశాం. ఒక గ్లింప్స్ చూసి యూవీ



క్రియేషన్స్‌వారు రావటం జరిగింది. విశ్వక్‌ను అనుకున్నాం.. మాకు ఒకటి కావాలి అందుకోసం ఎంతవరకైనా చేసుకుంటూ వెళ్లాం.అవతార్‌ను కూడ పదేళ్లు తీస్తారు.. దాన్నిడిలే అని చెప్పలేం కదా.. కొత్తగా చేస్తున్నాని భావించాం.. కాబట్టి సమయంపట్టిందనే భావన రాలేదు. గామి మూవీ అంతా ఎంగేజింగ్‌గా ఉండనుంది.. తర్వాత ఏం జరగబోతుందనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లోఉంటుంది.. డ్రామా చాలా అద్భుతంగా ఉంటుంది. గామి అంటే సీకర్. గమ్యాన్నిచేర్చేవాడు.. ఇందులో ప్రధాన పాత్రకు ఒక గమ్యం ఉంటుంది.. దాన్ని ఎలా చేశాడనేదిచాలా ఆసక్తికరంగా ఉంటుంది.

## 'మనం సైతం' కాదంబరి కిరణ్‌కు రోటరీ అవార్డు

'మనం సైతం'అంటూ పదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నటుడు కాదంబరి కిరణ్‌కు అరుదైన గౌరవం లభించింది.. ఆయన రోటరీ క్లబ్ ఒకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ ఎఫ్ఎన్‌సిసిలో జరిగిన రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవారునడ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం చేతులమీదుగా ఈ అవార్డును కాదంబరికి అందించి సత్కరించారు.. కాందబరి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని



ప్రశంసించారు.. కార్యక్రంలో రోటరీ క్లబ్ హైదాబాద్ ఈస్ట్ జోన్ నిర్వాహకుడు సీవీ సుబ్బారావు, సుదేష్‌రెడ్డి, టిఎస్ఎం చౌదరి తదితరులు మాట్లాడుతూ, సేవా రంగం నుంచి కాదంబరి కిరణ్, సినిమా రంగం నుంచి జయసుధ, సంగీతం నుంచి విజల్ రమణారెడ్డి వైద్యరంగం నుంచి డాక్టర్ సాయి పద్మ అవార్డులు అందుకున్నవారిలోఉన్నట్టు తెలిపారు. అనంతరం కాదంబరి మాట్లాడుతూ, ఒకరికొకరం సాయం చేసుకోకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు.. కరోనఆ సమయంలో 50వేల మంది నిస్సహాయకులకు సాయం చేసినట్టు తెలిపారు. అనాథ, వృద్ధాప్య అశ్రమం, ప్రారంభించి వారికి సేవ చేసుకోవటమే నా జీవిత లక్ష్యమన్నారు.

**పాన్ ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్'. నిహిర్‌కపూర్ హీరోగా నటిస్తున్నారు..ఈచిత్రానికి చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 9న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో చదలవాడ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు..**

## 'రికార్డు బ్రేక్' మంచి సినిమాగా నిలిచిపోతుంది



**రెండేళ్లపాటుగా నిర్మించటం అదేవిధంగా ఈసినిమాపైన ఇంత ఖర్చు పెట్టటానికి కారణం?**

గతంలో హీరోలు, హీరోయిన్ల రెమ్యూనరేషన్‌లుతక్కువగా ఉండేవి. డైరెక్టర్లు,, నిర్మాతలు కూడ ఇంతమంది లేరు.. కానీ ప్రస్తుత పరిస్థితులు మారిపో యాయి.. బిచ్చగాడు లాంటి సినిమా నిర్మించిన తర్వాత కంటెంట్ ఉంటే ప్రేక్షకులు ఏ సినిమానైనా సక్సెస్ చేస్తారు అన్పించింది.. అందుకే ప్రజలు, మనసుకి హత్తుకునే విధంగా నిజానికి దగ్గరగా నమ్మకతో చాలా ఖర్చుపట్టి ఈసినిమాను నిర్మించాం.

**'రికార్డు బ్రేక్' అనే టైటిల్ ఈసినిమాకు జస్టిఫికేషన్ ఎలా అనుకున్నారు?**

ట్రైలర్ రిలీజ్ అయినపుడు వచ్చిన స్పందన .. అలాగే శనివారం మీడియాకు వేసినషోలో వచ్చిన స్పందన చూసి అందరూ ఈ సినిమాకు ఇది కరెక్ట్‌టైటిల్ అనిచెప్పటంతోమాకు శాటిస్ఫాక్షన్ అన్పించింది... ఈసినిమాకు ఇదే యాప్ట్ టైటిల్ అని అందరూ అన్నారు.. సినిమా రిలీజ్ అయ్యాక ప్రేక్షకుల కూడ ఇదే ఫీలవుతారు.

> ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసేవాడిని.. సినీ కళామతల్లి వల్ల ఇండస్ట్రీలోకి నిలదొక్కుకున్నాను.

> నేను బ్రతికుండగా పెద్ద హీరోలతో పెద్ద బడ్జెట్ సినిమాలు చేయను. నేను ఇంత ఆరోగ్యంగా ఉండటానికి కారణం పెద్ద బడ్జెట్ పెద్ద హీరోల సినిమాలు చేయకపోవటమే.

**ఈసినిమాకు హీరోలు వీళ్లు అని ముందే అనుకున్నారా?**

ప్రజెంట్ ఉన్న హీరోల్లో అంతా బాడీ ఉన్న వాళ్లు వెయిట్ పుటప్ చేయగలిగినవాళ్లు ఎవరూలేరు.. అప్పటి కాలానికి ఒక రామారావుగారు, కృష్ణంరాజుగారు ఉంటే కరెక్టుగా సరిపోతుంది. ఇపుడు వీల్లు కరెక్ట్‌గా సెట్ అయ్యారు.

**కొత్త హీరోల పైన ఇంత బడ్జెట్ పెట్టటం అనేది కరెక్ట్ అన్పించిందా?**

సినిమా రిలీజ్ అయ్యాక ప్రజలకు గుండెల్లో రికార్డు బ్రేక్ మంచిసినిమాగా నిలిచిపోవాలి.. అందుకోసమే ఎక్కడా రాజీపడకుండా తీసిన సినిమా ఇది.

**ఈసినిమాను 8 భాషల్లో రిలీజ్‌చేయటానికి మీ పాషన్ ఏంటి?**

ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసేవాడిని.. సినీ కళామతల్లి వల్ల ఇండస్ట్రీలోకి నిలదొక్కుకున్నాను.. నాకు మంచిమిత్రులు దొరికారు.. వాళ్లు నాకు సపోర్ట్ చేయటం నేను వాళ్లకు సపోర్ట్ చేయటం ఇలా ఇంద్రస్ట్రీలో ఎదిగి ఈ పొజిషన్‌లో ఉన్నాను.. నాకు నిద్రలో కూడ సినిమాలంటే ఇష్టం.

**అప్పట్లో 'హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రామయ్య' తీశారు. ఇపుడేమో రికార్డు బ్రేక్ .. ప్రజెంట్ జనరేషన్‌కు సినిమా ఎలా నచ్చుతుందని అనుకుంటున్నారు?**

అప్పట్లో ఆసినిమా మంచి సినిమా.. విజయవాడ, వైజాగ్ లాంటి ప్రాంతాల్లో బాగా ఆడింది.. అపుడున్న కాంపిటీషన్‌కి పెద్ద సినిమాలతో కొంతవరకు పోటీపడలేకపోయింది.. కానీ ఇపుడు ఈ రికార్డుబ్రేక్ కచ్చితంగా మంచిసినిమాగా నిలుస్తుంది.

**ప్రస్తుతం నిర్మాత, దర్శకుడు రిలేషన్ ఎలా ఉందనుకుంటున్నారు?**

గతంలో డైరెక్టర్, ప్రొడ్యూసర్ భార్యభర్తలుగా ఉండేవారు.. ఇపుడు డైరెక్టర్, హీరో ఒకటయ్యి ప్రొడ్యూసర్‌కి అంత విలువ ఇవ్వట్లేదు. సినిమాల సక్సెస్‌రేట్ తగ్గటానికి ఇదే మెయిన్ ప్రాబ్లమ్.

**ఈ సినిమాతో డైరెక్టర్‌గా కంటిన్యూ అవుతారా?**

ఈసినిమా ద్వారా నేను డైరెక్షన్ నేర్చుకున్నా.. ఇది సక్సెస్ తర్వాత మంచి టెక్నికల్ వాల్యూస్‌తో వార్నర్ బ్రదర్స్ తీసే సినిమా కంటే గొప్ప సినిమా తీసి చూపిస్తా.. ప్రేక్షకులందరూ సినిమా చూసి పాస్ మార్కులు ఇస్తే డైరెక్షన్‌లో ఇంకా మంచిసినిమాలు తీస్తా.

**మాచో హీరో గోపీచంద్ తాజాయాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా..ఎ.హర్ష దర్శకత్వం వహించారు.. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోమన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో మంగళవారం హీరో గోపీచంద్ మీడియాతో మాట్లాడారు.**

## 'భీమా' కమర్షియల్ ప్యాక్డ్‌మూవీ..



**'భీమా'జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

సినిమా సహనిర్మాత శ్రీధర్‌గారు, కోవిడ్ సమయంలో దర్శకుడు హర్షని పరిచయంచేశారు. అపుడు ఒక కథ చెప్పారు.. కథ బాగుంది కానీ, ఇలాంటి సమయంలో వద్దనిపించింది.. పోలీసుకి సంబంధించి ఏదైనా డిఫరెంట్ కథ ఉంటేచెప్పమన్నాను.. ఎనిమిది నెలల తర్వాత భీమా కథ చెప్పారు. క్యారెక్టరైజేషన్ చాలా నచ్చింది.. అలాకథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్ కూడ నచ్చింది.. అలా భీమా ప్రారంభమైంది.

**'భీమా'ని బ్రహ్మరాక్షసుడు అంటున్నారు.. పాత్ర ఎలా ఉండబోతుంది?**

రాక్షసుడిని చంపాలంటే బ్రహ్మరాక్షసుడు రావాలని అలా పెట్టారు. భీమా కమర్షియల్ ప్యాక్డ్ మూవీ.. పాత్రలో చాలా ఇంటెన్సిటీ ఉంటుంది.. ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి... సినిమా చూసి బయటికి వచ్చాక భీమా ప్రేక్షకుడి మనసులో నిలబడిపోతాడనే నమ్మకం ఉంది.. ఈ కథలోసెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ను దర్శకుడు చాలా అద్భుతంగా ట్రెండ్ చేశాడు... ప్రతియాక్షన్ సీక్వెన్స్‌లో అద్భుతమైన ఎమోషన్ ఉంటుంది..ఎమోషన్ ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**ఇప్పటికే మీరు పోలీసు పాత్రలు చేశారు కదా.. వాటికీ భీమాకి ఎలాంటి వైవిధ్యం ఉంటుంది?**

గోలీమాంలో డిఫరెంట్ కాప్. ఆంధ్రుడు లవ్‌స్టోరీ మీద నడుస్తుంది.. కానీ దాని నేపథ్యం పోలీసు కథే.. శౌర్యం కూడ భిన్నమైన కథ. ఈ మూడు చిత్రాలకు పూర్తి వైవిధ్యమైన పాత్ర భీమా.. ఇలాంటి పోలీసు కథలోసెమీ ఫాంటసీ, ఎలిమెంట్ చాలా కొత్తగా ఉంటుంది.. అదే నాకు చాలా ఆసక్తిని కల్గించింది.. ప్రేక్షకులకు కూడ నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**చాలా మంది అఖండతో పోలుస్తున్నారు కదా.. కథ విన్నపుడు మీకు అలా అన్పించిందా?**

లేదు. అఘోరాలు, కలర్ పాలెట్, మ్యూజిక్ వలన అలా అన్పించవచ్చు... ఏమో కానీ భీమా పూర్తిగా డిఫరెంట్ స్టోరీ. అయితే నిజంగా అఖండ పోలిస్తే మంచిదేగా (నవ్వుతూ), భీమా పరశురామ క్షేత్రంలో జరిగే కథ.. అందుకే అలాంటి నేపథ్యం తీసుకున్నాం.

**ఈ కథ విన్నపుడు మీరు ఎలాంటి ఇన్‌పుట్స్ఇచ్చారు?**

కథ విన్న తర్వాత నాకు అన్పించింది చెప్పాను.. అయితే హర్ష చాలా అనుభవం ఉన్నదర్శకుడు. చాలా అద్భుతంగా తీశాడు.. చాలా ఆసక్తికరమైన స్క్రీన్‌ప్లే చేశాడు.. చాలా గ్రిప్పింగ్‌గా ఉంటుంది.. మలుపులు, సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా ఉంటాయి..

**హీరోయిన్ల పాత్రలు ఎలా ఉంటాయి?**

ప్రియాభవానీ శంకర్, మాళివిక శర్మ ఈ రెండు పాత్రలు సినిమాలోచాలా కీలకంగా ఉంటాయి.. కథకు కావాల్సి పాత్రలు, పాత్రలకు ఒక పర్పస్ ఉంటుంది.

**మీరు ప్రభాస్‌కలసి సినిమా చేసే ప్లానింగ్ ఉందా?**

మేం కలిసి సినిమా చేయాలని అనుకుంటున్నాం. ఎపుడు టైం వస్తుందో తెలీదు. చేస్తాం

**కొత్త సినిమాల గురించి?**

శ్రీను వైట్ల గారితో చేస్తున్న సినిమా ముప్పైశాతం పూర్తయింది.. తర్వాత ప్రసాద్‌గారితో ఒక సినిమా ఉంటుంది. రాధతో ఒక కథ వర్క్ జరుగుతోంది.. అది యూవీ క్రియేషన్స్‌లో ఉంటుంది.

## ప్రేక్షకులకు కొత్త అనుభూతి...

వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచం చేస్తూ ముత్యాల రామదాసు , నున్నా కుమారి సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజుగారి అమ్మాయి. నాయుడుగారి అబ్బాయి. నూతన తారలు రవితేజ నున్నా హీరోగా, నేహా జురెల్ హీరోయిన్‌గా నటించారు. రామిశెట్టి వెంకట సుబ్బారావు కలవకొలను సతీష్ సహనిరానమతలు. మార్చి 9న ఈచిత్రం విడుదలకానుంది. నేపథ్యంలో హీరో రవి తేజ, దర్శకుడు సత్యరాజ్ మీడియాతో మాట్లాడారు. ముందుగా దర్శకుడు మాట్లాడుతూ, సినిమాలపై ఆసక్తి ఎక్కువ అని, ఏడాది క్రితం ఈసినిమా కథను జబర్దస్త్ బాబీ మేమంతా కలిసినపుడు ఈ స్టోరీ లైన్ చెప్పానని , అందరూ బాగుందన్నారని అన్నారు. వారం రోజుల్లో డెవలప్ చేసి చెప్పిన తర్వాత వాళ్లకు ఇంకా నచ్చిందని ఇది సినిమాగా చేస్తే బాగుంటుందని అనుకుని ఆ తర్వాత హీరోని కలవటం జరిగిందని తెలిపారు. సినిమాలోని రెండు పాత్రలను ఆధారం చేసుకుని టైటిల్ పెట్టామన్నారు.రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ అన్నారు. కులాల ప్రస్తావన ఉండదని, కథ ఎంత కొత్తగా ఉంటుందనేది స్క్రీన్‌పై చూస్తేనే అర్థమవుతుందన్నారు. హీరో తేజ నున్న మాట్లాడుతూ, రొమాంటిక్ సన్నివేశాల్లో కొంచెం భయపడ్డానని అన్నారు. మేకర్స్ ఈసినిమాకు రెండుకళ్లుగా నిలిచారని వారి వల్లే ఈచిత్రం ఇంతలా ముందుకు వెళ్లిందన్నారు. చిన్న సినిమా కాస్త పెద్ద సినిమాగా మారిపోయిందన్నారు. దర్శకుడు నా నుంచి ఆయనకు కావాల్సిన నటనను బాగా రాబట్టుకున్నారని అన్నారు. హీరోగా నూటికి నూరుశాతం సంతృప్తిచెందానని తెలిపారు.



## ఘనంగా 'మాయ' ప్రీరిలీజ్ ఈవెంట్

విన్ క్లౌడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీలక్ష్మి పిక్చర్స్ పతాకంపై జీరోప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మాయ' .రాజేష్ గొరిజవోలు నిర్మాణ సారధ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన మాయ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. మిస్టీరియస్ థ్రిల్లర్ ఎమోషనల్




డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందని తాజాగా విడుదలైన ట్రైలర్ తెలియజేసింది.. దర్శకుడు రమేష్ నాని మొదటిసారి ఇంటికొచ్చి, ఈస్టోరీ చెప్పినపుడు , స్క్రీన్‌ప్లే విన్న వెంటనే సినిమా మంచి విజయం సాధిసనఉతందని నమ్మినట్టుహీరో కిరణ్ అవల తెలిపారు.. ప్రివ్యూ చూసినపుడు నా నమ్మకం నిజమైందని తెలిసిందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యం రాజేష్, అనుదీప్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, నిర్మాత రాజేష్ గిరిజవోలు, దర్శకుడురమేష్ పాల్గొన్నారు.

## సరికొత్తగా రాబోతున్న నవదీప్ 2.0 లవ్, మౌళి



నవదీప్ కొంత విరామం తర్వాత హీరోగా, సరికొత్తగా నవదీప్ 2.0గా కన్పించబోతున్న చిత్రం లవ్,మౌళి . విభిన్నమైన వైవిధ్యమైన ఈచిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు సిస్పేస్ బాధ్యతలు తీసుకుంది.. ఈచిత్రం నుంచి అప్‌డేట్ ఆకట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి షీ ఈజ్‌రియల్ ..అనే లిరికల్ వీడియోను విడుదల చేశారు.. గోవింద్ వసత్ స్వరాలు అందించారు.. అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించారు.. శరత్ సంతోష్, జిబా టామీ ఆలపించారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన నవదీప్‌లుక్‌తోపాటు, సాంగ్, టీజర్‌కు మంచిస్పందన వచ్చిందన్నారు. డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో ఉంటుందన్నారు.నా లవ్‌లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈచిత్రమని ఆయన వెల్లడించారు.



## ముద్దపు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

సంతబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ముద్దపు కృష్ణారావు రమణమూర్తిల మాతృమూర్తి రాములమ్మ మృతి చెందడంతో, ఆ కుటుంబాన్ని మండలంలోని పలువురు నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఏసిఎస్ ఛైర్మన్ కెల్లి జగన్నాయకులు (గోవిందరావు) కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కోత మధుసూదనరావు, జనసేన పార్టీ నాయకులు కణితి కిరణ్, బోరుభద్ర పంచాయతీ సర్పంచ్ బసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ సింహాచలం, మార్కెట్కమిటీ ఛైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి, జెసిఎస్ ఛైర్మన్ మోడీ భాస్కర్రెడ్డి, భానుపాడు, ఎగిలి కొత్తూరు పంచాయతీల సర్పంచ్లు బుడ్డ మోహనరెడ్డి, ఉప్పాడ లోకనాథం, వైకాపా నాయకులు అబ్బారెడ్డి, కూరాకుల అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఈ రోడ్ల సొగసు చూడతరమా..!

### పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు

సంతబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి గోతులమయమై పాదచారులకు సైతం దడ పుట్టిస్తోంది. సంతబొమ్మాళి పోలీస్స్టేషన్ నుంచి కోటబొమ్మాళి వెళ్లే వరకు అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తోంది. అలాగే పాలేశ్వరస్వామి ఆలయం నుంచి సంతబొమ్మాళి వరకు పెద్ద గుంతలు పడ్డాయి. వాహన చోదకులు ఈ గోతులు తప్పించబోయి తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కాగా మూలపేట పోర్టుకు మెటీరియల్ తరలిస్తున్న భారీ వాహనాలు వల్ల ఈ రోడ్లు మరింత దారుణంగా మారాయి. భారీ వాహనాలు పదుల సంఖ్యలో తిరగడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయోనని జనాలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలు, వసతి గృహాల వద్ద కూడలి వద్ద గతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు, ఆటో డ్రైవర్లు కోరినప్పటికీ ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. కాగా ఇటీవల నామమాత్రంగా కొన్ని చోట్ల గోతులు కప్పి అధికారులు చేతులు దులుపేసుకున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం పోర్టు వాహనాలు, బస్సులు, ఆటోలు, లారీల రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్ద గోతులు ఏర్పడినా తమకేమీ పట్టనట్టు రహదారులు భవనాలు శాఖ అధికారులు మొద్దునిద్ర వహిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్బి అధికారులు, టెక్కలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు చొరవ చూపి గోతులమయమైన ఈ రహదారిని మరమ్మతులు చేయించాలని, అవసరం ఉన్న చోట పూర్తిస్థాయి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సంతబొమ్మాళి గ్రామస్తులు, ఆటోడ్రైవర్లు కోరుతున్నారు.



## రామస్వామికి ఉత్తమ లైన్మ్యాన్ అవార్డు ప్రధానం

ఆముదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలో రూరల్ సెక్షన్ పరిధిలో అక్కులపేట పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న లైన్మ్యాన్ మీసాల రామస్వామికి ఉత్తమ లైన్మ్యాన్ అవార్డు దక్కింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నేతృత్వంలో టాటా పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన లైన్మ్యాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డును సోమవారం అందుకున్నారు. విద్యుత్ సరఫరాలో వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడంలో ప్రతిభ కనబర్చిన లైన్మ్యాన్లకు ఈ అవార్డులను దేశవ్యాప్తంగా ప్రదానం చేయడంతో జిల్లా నుంచి మండలానికి చెందిన రామస్వామికి దక్కడంపై పలువురు నుంచి అందుకున్నారు. ఉద్యోగంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ,సమయపాలనతో సంబంధం లేకుండా నిరంతరం వినియోగదారులకు సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేయడం లైన్మ్యాన్కు దక్కుతుంది. విద్యుత్ పునరుద్ధరణ కోసం చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగింది. రామస్వామికి ఉత్తమ లైన్మ్యాన్ అవార్డు రావడంపై ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి, ఈఈ బయ్యన్నాయుడు,డీఈ భాస్కరరావు, రూరల్ ఏఈ రవికుమార్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## కొబ్బరి సాగులో యాజమాన్య పద్ధతులపై రైతుశిక్షణా కార్యక్రమం

కంచిలి, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని మకరాంపురం పంచాయతీ పరిధిలో ఆత్మ శ్రీకాకుళం సౌజన్యంతో జిల్లా వనరుల కేంద్రం శ్రీకాకుళం వారు కొబ్బరి సాగులో యాజమాన్య పద్ధతుల మీద రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త హరికుమార్ మాట్లాడుతూ కొబ్బరి సాగు, కొబ్బరిలో రకాలు, కొబ్బరిలో ఎరువుల యాజమాన్యం, కొబ్బరిని ఆశించు పురుగు మరియు తెగుళ్ల నివారణ మొదలగు వాటి మీద రైతులకు అవగాహన కల్పించారు. సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్ మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా శాస్త్రవేత్తలు చెప్పిన పద్ధతులు పాటించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ సమాచార కేంద్రం సహాయ సంచాలకులు వెంకటరమణ వరి మరియు కొబ్బరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ధనుంజయ, మండల ఉద్యాన అధికారి మాదవీలత, ఉద్యాన విస్తరణ అధికారి బాలరాజు, ఉద్యాన సహాయకురాలు శాంతమ్మ, సర్పంచ్, ఎంపీటీసీ మరియు రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కంచిలి, మార్చి 5 ప్రభాతవార్త



మండలం జలంత్రకోట గ్రామ సచివాలయం పరిధిలో గల చిలకలమెట్ట గ్రామ ప్రధానవీధిలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్, ఎంపీపీ నిధులు సుమారు 4.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణంకు వైస్ ఎంపీపీ ప్రకాష్ చంద్ర పండా ఆధ్వర్యంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడో, సూరజీత్ గౌడో, అప్పోజీ, దుర్యోధన, గజ్జల మాధవరావు, వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ తాగునీటిపథకంకు భూమిపూజ, శంకుస్థాపన

కంచిలి, మార్చి 5 ప్రభాతవార్త



కంచిలి మండలం జాడుపూడి గ్రామ సచివాలయం రాధాకృష్ణ దేవాలయ ప్రాంగణంలో గ్రామ ప్రజల తాగునీ కొరతను గమనించి 15వ ఆర్థిక సంఘం, పంచాయతీ నిధులు 2.5 లక్షల వ్యయంతో గ్రామీణ తాగునీటి పథకం కొరకు బోర్ మరియు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు స్థానిక సర్పంచ్ ద్రాక్షాయణి జయరాం, ఎంపీటీసీ జామి జయ అధ్యక్షతన ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, గ్రామ పెద్దరెడ్డి పిలక సోమేశ్వరరావు, జామి నూకయ్య, గ్రామపెద్దలు, వార్డు మెంబర్లు, యువకులు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కవాతు నిర్వహించిన కేంద్ర బలగాలు

ఆముదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త



రానున్న పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు స్థానిక పోలీసుల సహాయంతో కవాత్ నిర్వహించారు. మంగళవారం ఆముదాలవలస పోలీస్ సర్కిల్ అధికారి సుధాకర్ యాదవ్, ఎస్సై కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలో పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్ జంక్షన్ వన్వే ట్రాఫిక్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ వరకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎన్నికల సందర్భంగా రానున్న కాలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కేంద్ర బలగాలు రక్షణ ఏర్పాట్లు చూస్తాయని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.

## భారతీయ జనతాపార్టీ మహిళల పక్షపాతి




పాతపట్నం, మార్చి 5 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరంద్రమోడీ నేతృత్వంలో రూపొందించబడిన 33% మహిళా రిజర్వేషన్‌లను లోక్ సభలోను, రాష్ట్రాల శాసనసభల్లోను అమలు పరిచే బిల్లు నారీ శక్తి వందన్ అధినియం కార్యక్రమం స్థానిక మహేంద్ర జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ సలాన శరత్‌కుమార్ హాజరై గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును నూతన పార్లమెంటు భవనంలో మొదటి బిల్లుగా 2023 సెప్టెంబర్ 19న ప్రవేశపెట్టి పది రోజుల్లోనే ఆమోదించి రాష్ట్రపతిచే 2023 సెప్టెంబర్ 29 ఎన్నికల నుంచి అమలు చేసి 15 సంవత్సరాలు పాటు కొనసాగుతుందని అందుకే భారతీయ జనతాపార్టీ మహిళల పక్షపాతి అని స్త్రీ సాధికారత కోసం అహర్నిశలు మన ప్రధానమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్‌రెడ్డి, తదితర నాయకులు, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆముదాలవలస మున్సిపల్ కమిషనర్‌గా రవి



ఆముదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపల్ కమిషనర్‌గా గుర్రం రవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన ఎం.రవి సుధాకర్ బదిలీ కావడంతో ఆముదాలవలస కమిషనర్‌గా అనంతపురం జిల్లా తాడిపత్రి కమిషనర్‌గా పని చేస్తున్న జి.రవి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈయన మంగళవారం కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. కార్యాలయ అధికారులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## శశిభాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పిరియా విజయ



కంచిలి, మార్చి 5 ప్రభాతవార్త

కంచిలి మండలం బొగాబెణి పంచాయతీకి చెందిన విలేఖరి శశిభాస్కర్ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్ పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, సర్పంచ్ గొనప సింహాచలం, వైస్ సర్పంచ్ జలసూత్ర కామేష్, గుమ్మడి చంద్రయ్య, అర్జున్, బి.సూర్యనారాయణ, తాతాజీ, శివాజీ తదితరులు ఉన్నారు.

## ద్రవ జీవామృతం తయారీ విధానంపై రైతులకు అవగాహన



కొత్తూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులో అల్లు మాధవికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఏటిఎం మోడల్‌లో ద్రవ జీవామృతం తయారీ విధానంపై యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు రైతులకు అవగాహన కల్పించినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్రవ జీవామృతం వలన కలిగే ఉపయోగాలను రైతులకు వివరించినట్లు తెలిపారు. కూరగాయ మొక్కలకు ద్రవజీవార్థం ద్వారా నీటి ఆదాయాన్ని తగ్గించుకోవచ్చన్న సంగతిని రైతులకు వివరించారు. ఆరుతడి పంటలుగా పండిస్తున్న కూరగాయలు ఈ ద్రవ జీవామృతం వలన కొంత తేమ భూమిలో ఉంచగలుగుతుందన్నారు. అలాగే అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేస్తూ పూర్తిగా రసాయనాలు, పురుగుమందులు వాడకుండా ఈ ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఈ ద్రవ జీవామృతాన్ని భూమిలో ఉన్న వానపాములు సూక్ష్మజీవులు ఉపయోగించుకుని మొక్కలకు కావల్సిన పోషకాలను ఉత్పత్తి చేసి మొక్క ఎదుగుదలకు సహాయ పడుతుందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పి రవమణమ్మ మాధవి, స్వాతిలతో సహా పలువురు మహిళా రైతులు, రైతులు హాజరయ్యారు.

## జగనన్న కాలనీలో మొరాయించిన బోరు మోటార్

పాతపట్నం, మార్చి 5 ప్రభాతవార్త



పాతపట్నంలోని జగనన్న కాలనీలో నీటి సమస్య వేధిస్తోంది. స్థానిక మినీ స్టేడియం వద్ద ఇళ్లు నిర్మాణం నిమిత్తం పై ప్రాంతానికి నీరు వెళ్లడానికి ఒక బోరు, క్రింది ప్రాంతానికి నీరు వెళ్లడానికి ఒక బోరు ఇలా రెండు బోర్లు వేశారు. దిగువ ప్రాంతంలో ఉన్న బోరు మొరాయించి రెండు నెలలు కావస్తున్నా పలుమార్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు విన్నవించినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారులకు వివరణ కోరగా బోరు రీప్లేస్‌మెంట్‌కు వెళ్లిందని త్వరలో వస్తాయని సమాధానం ఇస్తున్నారు. దీంతో ఆ ప్రదేశంలో ఉన్న లబ్ధిదారులు గృహనిర్మాణం చేసుకోవడానికి వీలు లేక మధ్యలో నిర్మాణాలు ఆపివేశారు. నీటి సౌకర్యం లేకుండా నిర్మాణాలు ఎలా చేస్తామని లబ్ధిదారులు అధికారులపై మండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కొత్త మోటారు వేయడమో లేకపోతే ప్రక్క బోరు నుంచి కనెక్షన్ ఇవ్వడమో చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జయహో బీసీ సభకు హాజరైన 'బోయిన'



కోటబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త

మంగళగిరిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన జయహో బీసీ సబకు మండలం కోటబొమ్మాళి గ్రామానికి చెందిన టీడీపీ కళింగ వైశ్య బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, అలాగే కొత్తపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర బిసి రజక సాధికార రాష్ట్ర కమిటీ సభ్యుడు నౌపడ రామారావులు హాజరయ్యారు.

## స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్



ఆముదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త

ఆముదాలవలసలోని స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాంను మున్సిపల్ కమిషనర్ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన ఆముదాలవలస మున్సిపల్ కమిషనర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో తాడిపత్రి మున్సిపల్ కమిషనర్‌గా పని చేశారు.

## కడుములో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




కొత్తూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సభ మంగళవారం పాఠశాల హెచ్ఎం గొర్లె తిరుపతిరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం తిరుమలరావు మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ గల పౌరులుగా ఎదిగి గొప్ప భవితవ్యాన్ని పొందాలంటూ ఆకాంక్షిస్తూ ఆయన మంచి సందేశంతో సహా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశలోనే దేశభక్తితో మెలగాలని వక్తలంతా ప్రసంగించారు. విద్యార్థులంతా ఈ వేదికపై ఆటా, పాటా మాటలతో ఘనంగా నృత్య ప్రదర్శన, జానపద రూపాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందడం విశేషమన్నారు. ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలకు సర్పంచ్ గుజ్జ రామారావు, ఎంపీటీసీ వలురోతు గోవిందరావు, మాజీ సర్పంచ్ వలురోతు ధర్మారావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ బూరాడ రమేష్, వైస్ ఛైర్మన్ భూపతి లక్ష్మి, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఫ్యూచర్ స్కిల్ డెవలప్‌మెంట్ నిపుణులు టొంపల మౌనిక హాజరై విద్యార్థుల ట్యాబ్‌లను వినియోగించుటలో, టెక్నాలజీకి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు మెళకువలను గురించి తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మునాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్‌కుమార్, గేదెల వెంకట భాస్కరరావు, గుంటు చంద్రం, వై.నరేంద్రకుమార్, రవికుమార్ మహాపాత్రో, సుష్మితాపాడి, సింగంశెత్తి మురళీకృష్ణ పాల్గొన్నారు.



శ్రీముఖలింగేశ్వరస్వామి చక్రతీర్థ స్నానాలు గూర్చి భద్రతా చర్యలపై అధికారులతో మాట్లాడుతున్న డీఐజీ, ఎస్పీ రాధిక, సిఐ బి.ప్రసాదరావు, ఎస్సై మధుసూదనరావు. జలుమూరు-ప్రభాతవార్త:

# శ్రీకాకుళం వార్త



## శివరాత్రి పర్వదినం రోజు హోమం మధ్యలో జపం

రేగిడి, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని మనకలవలస, కొర్లవలస గ్రామ సమీపంలో వెలసిన స్వయంభూ ఎండల మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్త దేవాలయ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీశివస్వామిజీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ శివరాత్రి పర్వదినం రోజు ఉదయం ఏడు గంటలకు దేవాలయ ప్రాంగణంలో లోకకళ్యాణం కోసం ఆవు పిడకలు, నెయ్యితో పంచహోమ కుండీగా ఏర్పాటు చేసిన మహా అగ్నిజ్వాలలో మధ్యలో కూర్చుని 1008 సార్లు మహామృత్యుంజ మంత్ర జపాన్ని చేయనున్నట్లు శివస్వామిజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన వివరాలు తెలుపుతూ ఈ అగ్నిజ్వాల మధ్యలో కూర్చుని మృత్యుంజయ హోమం సుమారు రెండు గంటల పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం దక్షిణ భారతదేశంలో చేస్తారని అటువంటి కార్యక్రమం మన ప్రాంతంలో జరపడం ఆ పరమేశ్వరుని కృప అని అన్నారు. గాలిలో ఉండే విష వాయువులు తగ్గించే గుణం స్వదేశీ ఆవు, ఆవునెయ్యిలో ఉంటుందని, ఇది లోకకళ్యాణం కోసం చేయడానికి తలపెట్టడం జరిగిందని శివస్వామిజీ తెలిపారు. పూర్తి వివరాల కోసం 9177005911 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

## బ్యాంక్ ఆఫ్ బరోడా

శ్రీకాకుళం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా

### సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

1 I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీమతి అందులూరి అరుణ కుమారి & అందులూరి సత్యనారాయణ, జగనన్న నగర్, బ్లాక్ నెం.సి-1, ఫ్లాట్ నెం.ఎఫ్-8, మొదటి అంతస్తు, సర్వే నెం.170-1, బలగ రూరల్, శ్రీకాకుళం టౌన్ మున్సిపాలిటీ, ఆంధ్రప్రదేశ్.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ బరోడా హోమ్ లోన్ అకౌంట్ నెం.31430600001625
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.10-02-2024 నాటికి రూ.3,52,176.27/- + వర్తించని వడ్డీ రూ.18,435.03 పై + కాంపౌండ్ వడ్డీ రూ.25,375/- + వ్యయాలు, ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 13-02-2024. ఎన్‌పిఏ తేది: 26-07-2021.
V) ఆస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ రూరల్, సర్వే నెం.170-1 వద్ద 441.57 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని బలగ రూరల్, బ్లాక్ నెం.సి-1 లోని PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ క్రింది అంతస్తు నందు 430 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా)తో గల నివాస ఫ్లాట్ నెం.జి-8. బ్లాక్ సి-1 హద్దులు : తూర్పు : సి-1 మరియు సి-2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : రోడ్డు, పడమర : సి1 మరియు బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : సి1 మరియు సి5కు మధ్య గల ఖాళీ ప్రదేశం. నివాస ఫ్లాట్ నెం.ఎఫ్-8 హద్దులు: తూర్పు : సి-1 మరియు సి-2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం: రోడ్డు, పడమర : వరండా & జి-1, ఉత్తరం : జి-7.

2 I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీమతి ముందూరు వెంకటరామ హేమ శైలజ, బ్లాక్ నెం.సి-1, ఫ్లాట్ నెం.ఎఫ్-3, మొదటి అంతస్తు, జగనన్న నగర్, బలగ, శ్రీకాకుళం టౌన్ మున్సిపాలిటీ, ఆంధ్రప్రదేశ్.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ బరోడా హోమ్ లోన్ అకౌంట్ నెం.31430600001615
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.10-02-2024 నాటికి రూ.3,50,609.82/- + వర్తించని వడ్డీ రూ.69,885.43 పై + కాంపౌండ్ వడ్డీ రూ.24,460/- + వ్యయాలు, ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 13-02-2024. ఎన్‌పిఏ తేది: 26-07-2021.
V) ఆస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ రూరల్, సర్వే నెం.170-1 వద్ద 441.57 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని బలగ రూరల్, బ్లాక్ నెం.సి-1 లోని PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ క్రింది అంతస్తు నందు 430 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా)తో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్-3. బ్లాక్ సి-1 హద్దులు : తూర్పు : సి-1 మరియు సి-2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : రోడ్డు, పడమర : సి1 మరియు బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : సి1 మరియు సి5కు మధ్య గల ఖాళీ ప్రదేశం. నివాస ఫ్లాట్ నెం.జి-8 హద్దులు: తూర్పు : వరండా & ఎఫ్ 6, దక్షిణం : మెట్లు మరియు ఎఫ్ 2, పడమర : సి1 & బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : ఎఫ్ 4.

3 I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీమతి సూరు నిర్మల, భర్త : చంద్రశేఖర్ రావు, జగనన్న నగర్, బ్లాక్ నెం.సి-1, ఫ్లాట్ నెం.టి-4, 3వ అంతస్తు, సర్వే నెం.170-1, బలగ రూరల్, శ్రీకాకుళం టౌన్ మున్సిపాలిటీ, ఆంధ్రప్రదేశ్.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ బరోడా హోమ్ లోన్ అకౌంట్ నెం.31430600001621
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.10-02-2024 నాటికి రూ.3,48,936.82/- + వర్తించని వడ్డీ రూ.68,238.73 పై + కాంపౌండ్ వడ్డీ రూ.24,302/- + వ్యయాలు, ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 13-02-2024. ఎన్‌పిఏ తేది: 26-07-2021.
V) ఆస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ రూరల్, సర్వే నెం.170-1 వద్ద 441.57 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని బలగ రూరల్, బ్లాక్ నెం.సి-1 లోని PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మూడవ అంతస్తు నందు 430 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా)తో గల నివాస ఫ్లాట్ నెం.టి-4. బ్లాక్ సి-1 హద్దులు : తూర్పు : సి-1 మరియు సి-2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : రోడ్డు, పడమర : సి1 మరియు బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : సి1 మరియు సి5కు మధ్య గల ఖాళీ ప్రదేశం. నివాస ఫ్లాట్ నెం.టి-4 హద్దులు: తూర్పు : వరండా & టి-5, దక్షిణం : టి-3, పడమర : సి1 & బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : సి 1 & సి 5కు మధ్య గల ఖాళీ ప్రదేశం.

4 I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీమతి పొట్నూరు గన్నెమ్మ, జగనన్న నగర్, బ్లాక్ నెం.సి-1, ఫ్లాట్ నెం.జి-8, క్రింది అంతస్తు, సర్వే నెం.170-1, బలగ రూరల్, శ్రీకాకుళం టౌన్ మున్సిపాలిటీ, ఆంధ్రప్రదేశ్.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ బరోడా హోమ్ లోన్ అకౌంట్ నెం.31430600005497
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.10-02-2024 నాటికి రూ.3,92,670.40/- + వర్తించని వడ్డీ రూ.21,722.95 పై + కాంపౌండ్ వడ్డీ రూ.6,068/- + వ్యయాలు, ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 13-02-2024. ఎన్‌పిఏ తేది: 26-07-2021.
V) ఆస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ రూరల్, సర్వే నెం.170-1 వద్ద 441.57 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని బలగ రూరల్, బ్లాక్ నెం.సి-1 లోని PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ క్రింది అంతస్తు నందు 430 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా)తో గల నివాస ఫ్లాట్ నెం.జి-8. బ్లాక్ సి-1 హద్దులు : తూర్పు : సి-1 మరియు సి-2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : రోడ్డు, పడమర : సి1 మరియు బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : సి1 మరియు సి5కు మధ్య గల ఖాళీ ప్రదేశం. నివాస ఫ్లాట్ నెం.జి-8 హద్దులు: తూర్పు : సి1 & సి2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : రోడ్డు, పడమర : వరండా & జి-1, ఉత్తరం : జి-7.

5 I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి తియ్యాల సుహాసిని, భర్త : తియ్యాల జగదీశ్వరరావు, వైఎస్ఆర్ జగనన్న నగర్, బ్లాక్ నెం.సి-1, ఫ్లాట్ నెం.ఎస్-6, 2వ అంతస్తు, సర్వే నెం.170-1, బలగ రూరల్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్. 2. తియ్యాల జగదీశ్వరరావు, వైఎస్ఆర్ జగనన్న నగర్, బ్లాక్ నెం.సి-1, ఫ్లాట్ నెం.ఎస్-6, 2వ అంతస్తు, సర్వే నెం.170-1, బలగ రూరల్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ బరోడా హోమ్ లోన్ అకౌంట్ నెం.31430600005499
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.06-11-2023 నాటికి రూ.3,90,317/- + వర్తించని వడ్డీ రూ.17,039.40 పై + కాంపౌండ్ వడ్డీ రూ. 3,654/- + వ్యయాలు, ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 09-11-2023. ఎన్‌పిఏ తేది: 27-01-2023.
V) ఆస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ రూరల్, సర్వే నెం.170-1 వద్ద 441.57 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని బలగ రూరల్, బ్లాక్ నెం.సి-1 లోని PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ రెండవ అంతస్తు నందు 430 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా)తో గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-6. బ్లాక్ సి-1 హద్దులు : తూర్పు : సి-1 మరియు సి-2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : రోడ్డు, పడమర : సి1 మరియు బి1కు మధ్య గల ఖాళీ ప్రదేశం, ఉత్తరం : సి1 మరియు సి5కు మధ్య గల ఖాళీ ప్రదేశం. నివాస ఫ్లాట్ నెం.ఎస్-6 హద్దులు: తూర్పు : సి1 & సి2కు మధ్య గల ఖాళీ ప్రదేశం, దక్షిణం : లిఫ్ట్ ప్రదేశం & ఎస్-7, పడమర : వరండా & ఎస్-3, ఉత్తరం : ఎస్-5.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/హామీదార్లు బ్యాంక్ ఆఫ్ బరోడా, శ్రీకాకుళం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ సదరు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/ హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 05-03-2024
ప్రదేశం : శ్రీకాకుళం

అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

6-3pg10exHG.qxdo/p:6-3pg10exHG.qxd 1/1/02 6:25 AM Page 1



## రేపటి ధర్మశాల టెస్టు:
# టీమ్ఇండియా, ఇంగ్లండ్‌కు ప్రత్యేకం




**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భారత్-ఇంగ్లాండ్ ధర్మశాల టెస్టు ఇరు జట్లకు ముఖ్యంగా ప్లేయర్లు అశ్విన్, జానీ బెయిర్‌స్టోకు ప్రత్యేకం కానుంది. ఈ ఇద్దరికీ ఈ టెస్టు తమ తమ కెరీర్‌లో 100వ మ్యాచ్ కానుంది. భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది. భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్‌లు ఉన్నారు. ఈ క్రమంలో అశ్విన్ మాట్లాడుతూ 100వ టెస్టు నాకే కాదు, మా ఫ్యామిలీకి ఎంతో స్పెషల్ అన్నారు. తన తల్లిదండ్రులు, భార్య, పిల్లలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఎదురు చూస్తున్నారని చెప్పారు. తన జర్నీలో కుటుంబీకుల కష్టం ఎంతో ఉంటుందని, క్రికెట్‌లో తాను ఏం చేశానో తన తండ్రి ఇప్పటికీ 40 మందికి జవాబివ్వగలరని ఎమోషనల్ అయ్యాడు. కాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహితశర్మ ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు వేదిక ధర్మశాలకు హాలీవుడ్ హీరో లెవెల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌కు హాజరైన రోహిత్, మంగళవారం హెలికాప్టర్‌లో ధర్మశాలకు చేరుకున్నాడు. రోహిత్ ఎంట్రీతో స్థానికులు థ్రిల్లింగ్‌గా ఫీలయ్యారు. అక్కడ నుండి కెప్టెన్ వెళుతుండగా రోహిత్ సర్ ఆల్ ద బెస్ట్ అంటూ ఫ్యాన్స్ విషెస్ చెప్పారు. అయితే టీమ్ మేట్స్‌తో కలిసి రోహిత్ కూడా ఆదివారమే ధర్మశాలకు వెళ్లాల్సి ఉంది. కానీ అంబానీ కుమారుడి ప్రీ వెడ్డింగ్ వేడుకకు వెళ్లడం వలన్ల రోహిత్ మంగళవారం జట్టుతో కలిశాడు. ఇక భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది.



## రసవత్తర పోరులో
# రంజీ ఫైనల్ చేరేదెవరు?

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** విదర్భ-మధ్యప్రదేశ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ తొలి సెమీస్ పోరు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ విజయానికి 4 వికెట్ల దూరంలో ఉండగా, మధ్యప్రదేశ్ 93 పరుగులు చేయాల్సి ఉంది. మరో రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో ఏ జట్టును గెలుపు వరించేనన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 321 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్ 228 పరుగులకు 6 కీలక వికెట్లు కోల్పోయింది. నాగపూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 170 పరుగులకు ఆలౌట్ అవగా మధ్యప్రదేశ్ 252 పరుగులు చేసింది. 82 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ 402 పరుగుల భారీ స్కోర్ సాధించింది. యశ్ రాథోడ్ (141), ఆకాశ్ వాడ్కర్ (77), అమన్ మోఖాడె (59)లు రాణించారు. ఫలితంగా విదర్భ, మధ్యప్రదేశ్ ఎదుట 321 పరుగుల లక్ష్యాన్ని నిలిచింది. భారీ ఛేదనలో భాగంగా బ్యాటింగ్ ఆరంభించిన మధ్యప్రదేశ్‌కు ఆరో ఓవర్లలోనే తొలి షాక్ తాకింది. హిమాన్షు మంత్రి (8) త్వరగానే ఔటయ్యాడు. కానీ రెండో వికెట్‌కు యశ్ దూబే (94), హర్ష్ గాలి (67)లు రెండో వికెట్‌కు 106 పరుగులు జోడించారు. ఈ జోడీని యశ్ ఠాకూర్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా 20 పరుగులు కూడా చేయ లేదు. సాగర్ సోలాంకి (12), శుభ్‌మన్ ఎస్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19)లు విఫలమయ్యారు. నాలుగో రోజు ఆట మరో మూడు ఓవర్లలో ముగుస్తుందనగా 94 పరుగులు చేసి సెంచరీ దిశగా సాగుతున్న యశ్ దూబేను సర్వతె ఔట్ చేయడంతో మధ్యప్రదేశ్ ఆరో వికెట్ కోల్పోయింది. ఇక ఆ జట్టులో మిగిలింది టెయిల్‌ఎండర్లే. ఈ నాలుగు వికెట్లను ఎంత త్వరగా తీయగలిగితే విదర్భకు అంత మంచిది. రంజీ రెండో సెమీలో తమిళనాడును ఓడించిన ముంబై ఇప్పటికే ఫైనల్ చేరిన విషయం విదితమే.

## సిక్సర్ క్యాచ్‌పట్టిన
# పాక్ బాల్ బాయ్!



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో బాల్‌బాయ్ సెన్సేషనల్ క్యాచ్ పట్టాడు. బౌండరీ రోప్ ఆవతల డైవ్‌చేస్తూ ప్రొఫెషనల్ క్రికెటర్ రీతిలో అద్భుతంగా బంతిని ఒడిసిపట్టాడు. ఆ క్యాచ్‌ను చూసి ఫిదా అయిన స్టార్‌క్రికెటర్ కొలిన్‌మన్రో బాల్‌బాయ్‌ను హగ్‌చేసుకుని మెచ్చుకున్నాడు. ఇస్లామాబాద్ యునైటెడ్ వర్సెస్ పెషావర్ జల్మీ మ్యాచ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. పెషావర్ జల్మి ఇన్నింగ్స్‌లో రుమ్మన్ రయీస్ 19వ ఓవర్ బౌలింగ్‌చేసాడు. స్లోగా వచ్చిన ఐదో బంతిని ఆరిఫ్ యాకూబ్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ మీదుగా సిక్సర్‌గా మలిచాడు. అదేప్లేస్‌లో మన్రో ఫీల్డింగ్‌చేసాడు. బంతిని ఆపడానికిప్రయత్నించాడు. కానీ అందనంత ఎత్తులో వెళ్లింది. మరోవైపు మన్రోకు సమాంతరంగా బాల్‌బాయ్‌కూడా క్యాచ్‌కు ట్రైచేసాడు. డైవ్‌చేస్తూ క్యాచ్‌పట్టాడు. ఎంతో ఆనందంతో మునిగిపోయిన ఆ కుర్రాడితోకలిసి మన్రోకూడా సంబరాలుచేసాడు. దీనికి సంబంధించిన విడియోఎ ఇపుడు నెట్టింట్లో వైరల్ అయింది. బాల్‌బాయ్ ట్యలెంట్‌ను ప్రోత్సహించినమన్రోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




## మసాలా టీపై మనసుపారేసుకున్న ఎలీసాపెర్రీ!

**బెంగళూరు:** భారతీయ వంటకాల రుచికి ఫిదా కాని విదేశీయులు ఎవ్వరూ ఉండరు. ఇక్కడి బిర్యానీ, చాయ్ ఏదైనాసరే లొట్టలేసుకుని మరీ లాగించేస్తారు. ఇక క్రికెటర్లు అయితే ఇండియన్‌ఫుడ్‌ను మరీ ఇష్టంగా తింటారు. భారతీయ టీ రుచికి ఫిదా అయిన వారి జాబితాలో ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీకూడా చేరింద.ఇ చిన్న స్వామి స్టేడియంలో గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడిన పెర్రీకి ఇష్టమైన భారతీయ తేనీరు మసాలా చాయ్ అంటే పడిచచ్చిపోతోంది. ఈ స్టార్ ఆల్‌రౌండర్‌మసాలా టీపై మనసుపడింది. ఈ అంశాన్ని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన వెల్లడించింది. యూపీ వారియర్స్‌పై 23 పరుగుల విజయం తర్వాత మంధాన పెర్రీతో ముచ్చటించింది. ఆ సందర్భంగా పెర్రీమసాలా చాయ్‌తాగడనికి మంచి టైమ్ ఏదీ అంటూ మంధానను అడిగింది. నువ్వు 12 కప్పుల మసాలా చాయ్ తాగుతావేమో. భారతీయులు ఉదయం 9.30, సాయంత్రం 4 గంటలకు ఒకసారి మసాలాటీ తాగుతారు. రోజుకు రెండుకప్పులు సరిపోతుంది. కానీ నువ్వేమో 12 కప్పులు స్వాహాచేస్తున్నావ్.చలికిపై అన్ని కప్పులు మసాలా చాయ్ తాగబాకు ప్లీజ్ అంటూ మంధాన చెప్పింది. దాంతో పెర్రీసైతం ఒకే అన్నట్లు నవ్వేసింది.ఆమె కొట్టిన సిక్సర్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు ఇచ్చే కారు అద్దాన్ని పగులగొట్టింది.




## రెండోరౌండ్‌కు దూసుకువెళ్లిన
# భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు!

**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషులజోడీ సాత్విక్ చిరాగ్‌లతోపాటు మహిళల ద్వయం ట్రీసా జాలీ గాయత్రి గోపీచంద్‌ల జోడీ రెండో రౌండ్‌కు దూసుకువెళ్లింది. ప్యారిస్ వేదికగా జరుగుతున్న ఈ సూపర్750 ఛాంపియన్‌షిప్‌లో తొలిరౌండ్‌లో పురుఝుల సోడీ మలేసియా ప్లేయర్లను ఓడించింది.

మహిళా జోడీ భారత్‌కే చెందిన క్రాస్టో, పొన్నప్పలనే ఓడించింది. పురుషుల డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ జోడీ చిరాగ్ సాత్విక్‌లు తొలిరౌండ్‌లో 21-13, 24-22 తేడాతోమలేసియాకు చెందిన మ్యాన్‌వీ చోంగ్ కైవున్ టీలను ఓడించింది. గత ఎనిమిది మ్యాచ్‌లలో మలేసియా ఆటగాళ్లతో చిరాగ్ సాత్విక్‌లకు ఇది ఐదో గెలుపు. ఇక ట్రీసా గాయత్రి ద్వయం 16-21, 21-19, 21-17 తేడాతో తనీషా క్రాస్టో పొన్నప్పలను ఓడించింది. తొలిరౌండ్‌లో ఓడిన ట్రీసాగాయత్రిలు తర్వాత రెండు రౌండ్లలో పుంజుకుని విజయం సాధించింది. సింగిల్స్ ఈవెంట్స్‌లో భారత్ తరపున లక్ష్యసేన్, ప్రియాన్షుఉ రజావత్‌లు తొలిరౌండ్ ఆడనున్నారు.

## అండర్-13లో చెలరేగుతున్న
# రొనాల్డో జూనియర్!

**లిస్బన్:** స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో తన ఆటతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంటే ఆతడి కుమారుడు క్రిస్టియానో జూనియర్‌కూడా సాకర్ ఆటలో ఆరితేరాడు. క్రిస్టియానో జూనియర్ ఆల్‌నస్రీ క్లబ్ తరపున తొలి టైటిల్ గెలిచాడు. ఆల్‌నస్రీజట్టు అండర్13 క్లబ్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. దాంతో రొనాల్డో పుత్రోత్సాహంతో పొంగిపోతున్నాడు. అభిమానులు కూడా తండ్రీ కొడుకులు ఒకే క్లబ్‌తరపున ఇరగదీస్తున్నారు అంటూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రి లాగానే క్రిస్టియానో జూనియర్ కూడా ఏడో నంబర్ జెర్సీతో ఆడాడు. అండర్13 జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ మధ్యే ఒహద్‌జ ట్టుతో జరిగిన మ్యాచ్‌లోక్రిస్టియానో అదరగొట్టాడు. దాంతో అల్‌నస్రీక్లబ్ 4-1తో గెలుపొంది అండర్ 13 టైటిల్ విజేతగా వచ్చింది. ప్రపంచంలోని మేటి సాకర్ ఆటగాడయిన రొనాల్డోకు ఈమధ్య భారీ షాక్ తగిలింది.మైదానంలో అసభ్యంగా ప్రవర్తించినందుకుగాను ఆతడిపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాకుండా రెండు లక్షల జరిమానా కూడా చెల్లించనున్నాడు. సౌదీ అరేబియా లీగ్‌లోభాగంగా ఫిబ్రవరి 25న ఆల్‌నస్రీ ఆల్‌షాబాద్‌జ ట్లు తలపడ్డాయి. మ్యాచ్‌సమయంలో కొందరు మెస్సీ మెస్సీ అంటూ నినాదాలుచేసారు. కోపంతో ఊగిపోయిన రొనాల్డో వారివైపు తన పురుషాంగంచూపిస్తూ మీరు ఏమీ పీకలేరనే అర్థం వచ్చేటట్లు ఫోజులిచ్చాడు. దీనితో ఆల్‌షాదాబ్‌క్లబ్ ఆతడిపై సౌదీ లీగ్‌క్రమశిక్షణ, ఎథిక్స్‌కమిటీకి ఫిర్యాదుచేసింది. రొనాల్డోపై ఒకమ్యాచ్ నిషేధంతోపాటు పదివే లసౌదీ రియాల్స్‌ను జరిమానాగా విధించింది. అలాగే అల్‌షాబాద్‌జట్టుకు 20 వేల సౌదీ రియాల్స్ చెల్లించాల్సిందిగా రొనాల్డోను ఆదేశించింది.

# చైనా రక్షణ బడ్జెట్ రూ.18.66 లక్షల కోట్లు

**బీజింగ్, మార్చి 5:** చైనా తమ రక్షణ బడ్జెట్‌ను వార్షిక ప్రాతిపదికన 7.2 శాతం నుంచి 232 బిలియన్ డాలర్లకు చేర్చింది. తైవాన్‌తో ఘర్షణ వాతావరణం, భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, దక్షిణ చైనా సముద్రంలో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రక్షణ శాఖకు కేటాయింపులు పెంచడం విశేషం. క్రితం యేడాది చైనా ఈ రంగానికి 225 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.18.66 లక్షల కోట్లు కేటాయించింది. భౌగోళిక విస్తరణ కాంక్షతో దురాక్రమణలకు పాల్పడుతున్న చైనా పలు పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. మరోవైపు ప్రస్తుతం స్వతంత్రంగా ఉన్న తైవాన్‌ను తమ భూభాగంలో కలిపేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకోసం సైనిక చర్యకైనా సిద్ధమంటూ పలుసార్లు స్పష్టమైన సంకేతాలిచ్చింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో మెజారిటీ వాటా తమదేనని వాదిస్తోంది. ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, బ్రూనై, తైవాన్ దీన్ని తోసిపుచ్చుతున్నాయి. దీనిపై ఇటీవల ఫిలిప్పీన్స్, చైనా మధ్య ఉద్రిక్తతలు కూడా చెలరేగాయి. ప్రపంచంలో రక్షణ రంగానికి అత్యధిక కేటాయింపులు చేస్తున్న దేశంగా అమెరికా కొనసాగుతోంది. ఈ యేడాది అగ్రరాజ్యం 840 బిలియన్ డాలర్లు కేటాయించింది. తర్వాత స్థానం చైనాదే. భారత్ ఇటీవల ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,21,541 కోట్లు కేటాయించింది. ఈ యేడాది చైనా ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని ఐదు శాతంగా నిర్దేశిస్తున్నట్లు ప్రీమియర్ లీ కియాంగ్ వెల్లడించారుఅందుకు ఊతమిచ్చేలా ప్రభుత్వ వ్యయాలు ఉంటాయని స్పష్టం చేశారు. మూలధన ఖర్చుల కోసం 2024 సహా వచ్చే కొన్నేళ్ల పాటు యేటా దీర్ఘకాల ప్రత్యేక ప్రభుత్వ బాండ్ల ద్వారా 139 బిలియన్ డాలర్లు సమీకరిస్తామని చెప్పారు.



దాదాపు మూడు వేల మంది 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' ప్రతినిధులు, 2వేల మంది అడ్వైజరీ బాడీ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేషనల్ కాంగ్రెస్ సమావేశాలు యేటా వారం పాటు జరుగుతాయి. దీంట్లో చైనా కమ్యూనిస్టు పార్టీ తమ విధానాలు, లక్ష్యాలను తెలియచేస్తుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మార్చి 5:** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఒడుదుడుకుల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అదే ధోరణిని కనబరచాయి. ప్రధాన సూచీలు నష్టాల్లో ముగియగా, ఐటి, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లు మార్కెట్లను కిందకు లాగాయి. ఇదే క్రమంలో ఆటో, రియాల్టీ స్టాక్స్ ర్యాలీని కొనసాగించాయి. చివరికి సెన్సెక్స్ 195 పాయింట్లు క్షీణించి 73,677 పాయింట్లకు చేరగా, నిఫ్టీ 49 పాయింట్లు నష్టపోయి 22,356 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి మాత్రం 125 పాయింట్ల పురోగతితో పాజిటివ్ క్లోజ్ నమోదు చేయగా, నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచి స్వల్పంగా 134 పాయింట్లను కోల్పోయింది. మార్కెట్లు ముగిసే సమయానికి కీలక సూచీలు మంగళవారం తమ నష్టాలను తగ్గించుకున్నాయి. ఎన్ఎస్ఇలో టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, బిపిసిఎల్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,



అదానీ ఎంటర్ ప్రైజెస్, అపోలో హాస్పిటల్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదేక్రమంలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, టిసిఎస్, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టిఐఎమ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఎల్‌టి, టాటా స్టీల్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఇకపై చాట్‌జిపిటిలో సమాధానాలూ వినొచ్చు!

**ముంబై, మార్చి 5:** ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జిపిటి ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్స్ట్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.వెబ్ వెర్షన్‌తో పాటు ఐఒఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జిపిటి-4, జిపిటి-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్స్ట్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్స్ట్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జిపిటి ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జిపిటి వాడుకను మరింత సులభంగా మార్చడంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది.



ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం విదితమే. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు కూడా క్రమంగా ఈ తరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.

# స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా ఐబిఎం..

**ముంబై, మార్చి 5:** కరోనా తర్వాత ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని సందిగ్ధంలో కొనసాగుతు న్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి స్టార్టప్స్ వరకు పలు సంస్థలు సిబ్బందికి ఉద్వాసన పలికి ఖర్చులు మిగుల్చుకోవాలని చూస్తున్నాయి. తాజాగా ఐబిఎం ఓ కొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది. ఐబిఎం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఐటి రంగంలో సంచలనంగా మారిం ది. భవిష్యత్తులో గొప్ప మార్పుకు ఇది నాందిగా భావిస్తున్నారు. ఉద్యోగుల తొలగింపులపై ఇష్టారీతిగా వ్యవహరించకుండా, స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా సిబ్బందిని ప్రోత్సహిస్తోంది. కంపెనీ ప్రకటించనున్న మరో రౌండ్ లేఆఫ్స్‌కు బాధితులను ఇదే పద్ధతిలో సెలక్ట్ చేస్తోంది. ఈ తొలగింపుల వల్ల యూరప్ ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. గతనెలలో నాలుగు త్రైమాసిక ఫలితాల సమయంలో కంపెనీ లేఆఫ్స్ ప్రకటించింది. ఇది కేవలం ఆర్థికపరమైన నిర్ణయంగానే కాకుండా వనరుల సమతుల్యతగా చూడాలని పేర్కొంది. ఐబిఎం సిఎఫ్ఒ జేమ్స్ కవనాగ్ మాట్లాడుతూ, 2024 చివరి నాటికి మూడు బిలియన్ డాలర్ల వార్షిక సేవింగ్స్ కంపెనీ లక్ష్యమని తెలిపారు. ఈ కోతల్లో 80శాతం ఎంటర్‌ప్రైస్ ఆపరేషన్స్ అండ్ సపోర్ట్ మరియు




క్యు2సి మిషన్‌లతో పాటు ఫైనాన్స్ అండ్ ఆపరేషన్స్ విభాగాల్లో ఉండనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 50శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింపు లక్ష్యంతో యూరప్ అంతటా పలు స్థాయిల్లో సిబ్బందిని ఐబిఎం నిర్ణయం ప్రభావితం చేయనుంది. తొలగింపుల విషయంలో మొదట స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారిని పరిగణనలోకి తీసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఎఐ సహా హైబ్రిడ్ క్లౌడ్ విభాగాల్లో సిబ్బందిని సమలేఖనం చేసే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ తెలిపింది.

## వాణిజ్యం

# మస్క్‌ను దాటేసిన బెజోస్

**వాషింగ్టన్, మార్చి 5:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో తొలి స్థానాన్ని కోల్పోయారు. దాన్ని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ దక్కించుకున్నారు. గత తొమ్మిది నెలలుగా సంపన్నుల జాబితాలో మస్క్ మొదటి స్థానంలో ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజా నివేదిక ప్రకారం జెఫ్ బెజోస్ సంపద విలువ 200 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక మస్క్ సంపద 198 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. మూడో స్థానం లో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్, నాలుగులో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, ఐదులో బిల్ గేట్స్ ఉన్నారు. గతేడాది మస్క్ 31 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోగా, అదే సమయంలో బెజోస్ సంపద విలువ 23 బిలి యన్ డాలర్లు పెరిగింది. మరోవైపు టెస్లా షేర్ల విలువ 2021తర్వాత 50శాతం మేర తగ్గింది. షాంఘైలోని ఫ్యాక్టరీ ఆశించిన స్థాయిలో ఎగుమతులు చేయలేకపోవడంతో సోమవారం మరోసారి కంపెనీ షేర్లు నష్టాలను చవిచూశాయి. గత నెలలో టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు మస్క్ అనర్హుడని డెలావేర్ కోర్టు ఆదేశాలిచ్చింది. ఇది ఆయన సంపద విలువ తగ్గ డానికి మరో కారణ మని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెజాన్‌లో 9శాతం వాటా బెజోస్ సొంతం. గత నెలలో ఆయన 8.5 బిలియన్ డాలర్ల విలువ కలిగిన 50 మిలియన్ షేర్లను అమ్మేశారు. కరోనా సమయం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో అప్పటి నుంచి అమెజాన్ క్రమంగా వృద్ధిని సాధిస్తోంది. ఈ జాబితాలో భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీ 115 బిలియన్



డాలర్ల సంపదతో 11వ స్థానంలో, 104 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ 12వ స్థానంలో ఉన్నారు.

# ప్లాటినం ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 5:** బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ఆరంభాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో ఒక్కో షేర్ 33శాతం కంటే ఎక్కువ ప్రీమియంరేటు రూ.228 వద్ద జాబితా అయ్యి మొదటి రోజే పెట్టుబడిదారులకు సూపర్ లాభాలను అందించింది. అలాగే ఎన్ఎస్ఇలో 31 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో రూ.225 వద్ద జాబితా చేయపడ్డాయి. ఇష్యూ సమయంలో కంపెనీ దరఖాస్తుదారులకు షేర్లను గరిష్ట ప్రైస్ బ్యాండ్ ధర రూ.171 వద్ద విక్రయించింది. మార్కెట్‌లో అద్భుతమైన లిస్టింగ్ తర్వాత ప్లాటినం ఇండస్ట్రీస్ షేర్లలో మరింత పెరుగుదల కనిపించింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో షేర్లు 3శాతం కంటే ఎక్కువ పెరిగి రూ.237కి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇలో కూడా 3శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో రూ.233 వద్ద కొనసాగుతున్నాయి. ఇన్వెస్టర్ల కోసం లాట్ పరిమాణాన్ని కంపెనీ 87షేర్లుగా నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక లాట్ కొనుగోలుకు వాస్తవానికి రిటైల్ పెట్టుబడిదారులు ఏకంగా రూ.14,877 పెట్టుబడిగా పెట్టారు. ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 98.99 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 50.92 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీ 141.79 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోటా 151 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్లాటినం ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం 235.32 కోట్ల రూపాయలు విజయవంతంగా మంగళవారం పూర్తైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.